
40.పై.
22-8-69



ఆంధ్ర సచిత్ర వార
పత్రిక


శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ వారి
భలే రంగడు
దర్శకత్వం
తాతినేని రామారావు
నిర్మాత
యన్.యన్.భట్
సంగీతం
కె.వి.మహదేవన్
రాజశ్రీ రిలీజ్

అని పృథక్ వర్గాలవల్ల ఈవారం వ్యాఖ్యానిల్లే లేఖ వెయ్యలేకపోతున్నాము. సం॥

క థ లు

గౌరవనీయులు శ్రీ ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకులకు హృదయ పూర్వకాభి వందనలు:

అయ్యా, మీరు ఆదరంతో 14—5—69 వ్రాసిన పత్రం అందినది. నేను ప్రస్తుతం పట్నం విడిచి గోడిలంకలో వుంటున్న మూలంగా నాకు ఉత్తరం చేరటం ఆలస్య మైంది. అందుకే మీకు సమాధానం వ్రాయటం ఆలస్యమైంది. మన్నించండి.

పాఠకులు వ్రాసినట్లు నా కథ 'కడలిగర్భంలో కన్నీరు' ఇది వరకు ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురణమైనదే.

ఒక పత్రికలో ప్రచురణమైనది మరో పత్రికలో మరల ప్రచురణమైన కొన్ని కథలను నేను చదివాను. దాని కారణంగానూ మరియు మీరు 1968 దీపావళి కథల పోటీలో 'ఇది వరకు పత్రికలలో ప్రచురణమైన రచనలు పోటీకి పనికిరావు' అనే నిబంధనను విధించలేదు. ముఖ్యంగా అందుకే ధైర్యం చేసాను. మానవ సమాజానికి అనువైన పారితోషికం లభిస్తుం దనే ఆశతో పోటీకి పంపినాను, బహుమతి పొందకపోయినా ప్రచురణకు స్వీకరించబడిందని సంతోషించాను. అపరాధమే అయితే క్షమార్హు డను. ఈ నా సమాధానాన్ని సోదర పాఠకులకు తెలియపరచగలరు. సదా మీ అనుగ్రహాన్ని పాత్రుడను.

దయతో 16—5—69 ఆంధ్ర సచిత్ర వార పత్రిక కూడా పంపగలరు. ఎదురు చూస్తుంటాను.

—కు. సత్య గిరామయ్య, (గోడిలంక.)

సీ రి య ల్

నా నవల "ఏది సత్యం? ఏదసత్యం?" ముగిం పు గురించి అనేకులు నన్ను ప్రశ్నించారు. లేఖలు కూడా వ్రాసారు. అన్నింటికీ సమాధానంగా ఇది వ్రాస్తున్నాను.

లోకంలో ధర్మశాస్త్రాల కొలతబద్దలతో మనకు కనిపించే సత్యానికి—మానవత స్వీకరించగలిగిన సత్యానికీ, అన్ని కాలాలలోనూ, కొంత వైరుధ్యం కనిపిస్తూనే ఉంటుంది. ఇది దృష్టిలో పెట్టుకునే ఈ నవలకు 'ఏది సత్యం? ఏదసత్యం?' అని పేరు పెట్టాను. ఈ ప్రశ్నకు సమాధానం వ్యక్తి గత న్యాయానికీ, సంప్రదాయానికీ సంబంధించినది. వ్యక్తికీ వ్యక్తికీ మారిపోయేది.

పాఠకుని ముందొక చిన్న ప్రశ్న :

ఆర్తితో దేనినయినా గాఢంగా కోరుకోవటమూ— ఆ కోరిక నెరవేరదని నిరాశపడి, తపన వదిలేసినా, ఆర్తి చావక పోవటమూ ఆ దశలో విచిత్రంగా ఆ కోరిక నెరవేరటమూ— ఈ రకమయిన అనుభవం జీవితంలో పాఠకునికేనాడయినా కలిగిందా ?

కలిగిత ఆర్తితో కూడిన ప్రార్థనకు శక్తి ఉంటుందని పాఠకుడు నమ్మవచ్చు. అప్పుడు కళ్యాణి జీవిస్తుంది. ఆ నమ్మకం పాఠకునిలో లేనపోతే, కళ్యాణి మరణించవలసిందే!

విశ్వాసానికి సంబంధించిన ఈ అంశాన్ని

ఉత్తరాలు

మాత్రమే పాఠకుల ఊహకు వదిలేసాను. ఇతివృత్త విస్తరణ సహజంగా ఆగిపోయిన చోట నవల ఆపే సాను. తెలుగు సినిమాలో చిట్టచివరి గ్రూప్ ఫోటోలాటి చివరి సన్నివేశాలు మాత్రమే వ్రాయ లేదు. పాఠకులు ఆ సన్నివేశాలను తమ తమ విశ్వా సాల కనుగుణంగా ఊహించుకోవాలని ఉద్దేశ పూర్వకంగానే అలా ముగించాను.

సి. ఆనందారామం.

వ్యా సా లు

మీరు 18—7—69 సంచికలో ప్రచు రించిన చంద్రయ్య (కర్నూలు) గారి 'తెలం గాణా మేధావులకు సూచన' ఎంతో సమంజసంగా యున్నది. కాని ఆయాపత్రికల ద్వారా కాని,పర స్పర సంభాషణల ద్వారా కాని సంప్రదించుటకు తెలంగాణావారు సన్నద్ధులయితే (శాంతియుత పరి ణామములను వెలకట్టుటకు) అసలు ఈ పోరాట ములనేవి ఉండవుకావు. రాష్ట్ర ఐకమత్యమునకు విలువనిచ్చినవారెవరైనను ఈ విషయమై సంప్ర దించుటకు ఎల్లప్పుడూ సన్నద్ధులై యుందురు. అదిగాక స్వార్థపరులు విషబీజములను నాటక మునుపు అయిన ఎంతయో ఆశాజనకంగా యుండేది. ప్రస్తుతము అది యొక్క ఫలితమని వ్రాయవచ్చు. అయినను పెద్దలు ఏమి చేయు టలో గమనించుచు వారి అడుగుజాడలలో నడచుట మన కర్తవ్యము.

విరధి (శాంతిసమితి, ఒంగోలు)

* * *

8—8—69 ఆంధ్రసచిత్ర వారపత్రికలో శ్రీమతి సీతమ్మగారు రాసిన లేఖ చదివినంతర్వాత మద్రాసులోని ఒక డాక్టరు గారింట్లో చూసిన ఒక చిన్న బోర్డు మీద ఆంగ్లంలో రాసిన వాక్యం గుర్తుకి వచ్చింది— "మనిషిని 'కుక్క' అని తిట్టి, కుక్కని అవమానపరచవద్దు" అని దాని భావం.

ఒక పాఠకుడు (మద్రాస్)


తెలంగాణా సమస్యమీద ఉత్తరాలు పంపేవారు కొందరు కాగితానికి రెండువయిపులా రాస్తున్నారు! ఇటువంటి ఉత్త రాలు ప్రచురణకి పరిశీలించ బడవు

ఉత్తరాలు రాసేవారు వీలయి నంత చిన్న ఉత్తరాలు రాయాలి అని మనవి. —సం.

వి॥ వారపత్రిక 11—7—69 లో 'రాజ కుమార్' (హైదరాబాద్) ఉత్తరము చదివినాను. వారు అన్నట్లుగా శ్రీ బాపిగారు ఆంధ్రుడు గావున్నను సంతోషించదగ్గదే. శ్రీకృష్ణదేవరాయలు ఏలుబడిలో, నేడే ముప్పావు ఆంధ్రులు ఒక్కటి గావడము సంభవించినది. ఇప్పుడా హైదరా బాదులోని ఆందోళన వల్ల తెలుగు జాతికి తీరని నష్టం కలిగినది. మిత్రుడైన 'రాజకుమార్'గారు నాటి రజాకార్ల దుండగీడుతనము మరచి పోయినట్లుగా వున్నది. ఆనాడు వారి దౌర్జన్యాలకు భయపడి తెలంగాణాలోని తెలుగు ప్రజలు సర్కారు, రాయలసీమ జిల్లాలకు రాలేదా? మరియు ఆంధ్ర రాష్ట్రమునకు తమిళనాడు ఇరుగుగా వున్నందున, పొరుగున వున్న రాష్ట్రములో ఎంత సంస్కృతిని భాషను గౌరవించుచున్నట్లు ప్రపంచములో మరి యొకడు గలడా? వారు ప్రపంచ తమిళ మహాసభలు జరిపించుకున్నారు. నేడు తమ సహోదరులై యుండియు గూడ తెలంగాణాలో వుండవద్దు. వెళ్ళి పొండి అని బెదిరించుచున్నారు. [illegible] ఆంధ్ర ప్రాంతములోని వారికి 2 లక్షలుగా వుండుటకు ఇష్టము లేదు. వారి హైదరాబాదు ప్రాంతంవారికి ప్రక్క రాష్ట్రములోని [illegible] మొత్తం జీవనస్వాతంత్ర్యము [illegible] వాళ్ళు [illegible] గరిగిన వారిని ఆదరించలేక, [illegible] అన్యాయం జరుగుతూ వున్న చరిత్ర యున్నది. వారు జరుపుటకు వారికి ఇష్టము లేకనే గాని, మరియొకటి గాదు. యావత్తు ఆంధ్రులు ఒక్కటిగా వుండాలనియే కోరిక గలదు. నాటి స్వాతంత్ర్యము రాకముందు వున్నప్పుడు కొంతమందికి కొన్ని సౌకర్యములు పొందినారు. ఆనాటి పరిపాలన మూలంగా వున్నవారు నేటి ప్రజాస్వామ్యములో వారి కార్యములు జరుగనందువల్ల నేటి అలజడికి కారణం. మాతృభాష యగు తెలుగు మరచిపోయి, ఉర్దూ భాషను పుచ్చుకుంటూ, వారి సహోదరులనే తూలనాడుతూ వున్నారు. అమోస్, పద్మనాభన్, నర్సింహులు, వాసుదేవనాయక్, పిట్టలు, గోవింద సింగులు, వెల్దుర్తి, [illegible], మదన్ మోహన్ లు— వీరేనా తెలుగువారు? వీరిలో, ఎవరైనా ఆంధ్ర రక్తము గలవారేరి? వారి తెలుగువారు [illegible] వారు వున్నను [illegible] సహోదరులను [illegible] ఇష్టము [illegible] రాగముగా వున్నారు. మీరు పైపాలు [illegible], మన తెలుగు సహోదరులకి [illegible] జరుగుతూ వున్న ఆందోళనకు [illegible] కారణము ప్రభుత్వము వారి తెలంగాణా వారికి అన్యాయము జరిగినదియని తమ తప్పును ఒప్పుకొనుచున్నను, మంచియెందుకు గలాటా! [illegible] గారు గూడ [illegible] తప్పు [illegible] చెప్పిన అతనికి మన్నింపు [illegible] లేదా? రజాకార్ల కంటే అన్యాయము జరిపినారా ఈ తెలుగువారు? ఆలోచించగోరినాను. [illegible] ప్రభుత్వములో కంటే ఏమి తెలంగాణా అదృష్టలోనికి రాలేదా? ఒక వేళ తెలంగాణా రాష్ట్రము వచ్చిన యొకటి రజాకార్ల, [illegible] పై చెప్పిన తెలంగాణాతేరుల పరి పాలనము జరుగునుగాని, ఆంధ్రత్వ మేమా త్రము వుండదు. ఒహా సరాక్ తెలంగాణా సహో దర్లు! టి. [illegible]



మీ తరుణ సౌందర్యాన్ని
ప్రత్యేక మార్దవంగా
వుంచుకోండి



పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌తో

పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌తోనే ప్రత్యేక శ్రద్ధతో
మీ చర్మసౌందర్యాన్ని కాపాడుకోండి. పాండ్స్
వానిషింగ్ క్రీమ్ మీ చర్మాన్ని సుకుమారంగా మార్దవంగా చేస్తూ
యౌవనంగా వుండేటట్లు చేస్తుంది. దుమ్ము వాతావరణం నుంచి
చర్మాన్ని రక్షిస్తుంది. అతి తేలికగా ఉండుటవల్ల వానిషింగ్
క్రీమ్ ఒక్కటే సమానంగా రాసుకోవచ్చు లేదా పైన
పౌడరును పునాదిగా రాసుకొని పౌడర్ అద్దుకుంటే గంటలకొద్దీ
మీ సింగారము చెక్కు చెదరదు

పాండ్స్ వానిషింగ్ క్రీమ్ పౌడర్‌కు విశిష్టమైన పునాది.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపితము)

ఉత్తరాలు

మీ పత్రికలో (11—7—69) శ్రీ 'రాజ కుమార్, హైదరాబాదు (తెలంగాణా)' వారు వ్రాసిన వాక్యాలు చదివిన తరువాత ఈ నాలుగు వాక్యాలు వ్రాయాలనిపించింది. శ్రీ రాశిగారిని ఎగతాళి చేస్తూ 'అర్థంలేని వ్యాసాలు వ్రాసి కాగితాలు, సిరా వృథా చేసుకోవద్ద'ని సలహా ఇచ్చారు. శ్రీ రాశి గారు వారు నమ్మినదాన్ని వారు వ్రాశారు. అందులో తప్పేమీ లేదు. [illegible] ఉంది. శ్రీ కుమార్ గారికి తోచింది వారూ వ్రాసుకోవచ్చు. ఇట్లా వ్రాసిన వారూ, ఇప్పటికీ ప్రకటనలు చేస్తున్న వారూ వున్నారు. అందరూ [illegible] ఉద్యమ ఫలితాల నిప్పు [illegible] శ్రీ కుమార్ గారు 'అసలైన ఆంధ్రుడా, నిసలైన ఆంధ్రుడు' అని శ్రీ రాశిగారిని ఎద్దేవా చేస్తూ వ్రాశారు. అంటే శ్రీ రాశిగారు వ్రాసింది శ్రీ కుమార్‌గారి దృష్టిలో తప్పు కావచ్చు. అలా తప్పులు వ్రాసే వారంతా ఆంధ్రులేనయా వారి ఉద్దేశ్యము? అసలు ఆంధ్ర శబ్దము యొక్క పుట్టుపూర్వోత్తరాలు వారికి తెలుసా? దాని ప్రస్తావన [illegible] ఆలోచించారా? చరిత్రలో ఆంధ్ర శబ్దానికున్న స్థానమేమిటో వారికి తెలుసా? 'ఆంధ్ర' అనే పదం ఒక జాతికి [illegible] సామ్రాజ్య [illegible] సంకుచితమైన [illegible] తెలంగాణా అభిమానంతో ఆంధ్ర పదాన్ని [illegible] అంధత్వం కాదా? ఆ మాటకు వస్తే, 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' వ్రాసిన శ్రీ [illegible] ప్రతాపరెడ్డిగారు తప్పుడు [illegible] ఆంధ్రులా? [illegible] దాశరథి [illegible] ఆంధ్రులేనా? [illegible] తెలంగాణా [illegible] ఆంధ్ర పదాన్ని [illegible] ప్రభావం [illegible] ఆంధ్ర జాతిపై విలయ తాండవం చేయటం [illegible] గాదా! [illegible] ప్రతి వాడు ఆంధ్ర శబ్దం [illegible] కలం [illegible] కల్పించటం మంచి లక్షణం కాదు.

రాటకొండ [illegible], ముప్పాళ్ళ
(ఆంధ్రప్రదేశ్)

* * *

ఆంధ్రపత్రిక (4—7—69) సంచికలో శ్రీ నూర్ అహ్మద్ అలీగారి ఉత్తరము చదివాను. వారు ఆ వ్యాసాన్ని విమర్శించారు. [illegible] కొన్ని పాయింట్లు వ్రాశారు బాగానే వుంది కాని, దాంతో పాటు 'వారు ఇటువంటి వ్యాసాలు రాసి మత కలహాలకు దారి చూపించిన వారవుతారు' అని వ్రాశారు. అయితే ఈ వ్యాసం మతకలహాలకు దారి చూపించినట్లు ఎలా అవుతుంది.

చరిత్రను పునఃపరిశీలించినప్పుడు తాజమహల్ గురించి కొన్ని ఆధారాలు దొరికాయి. [illegible] లోతుగా పరిశీలించిన తర్వాత, అది షాజహాన్ కన్న ముందే కట్టబడిందని బహుశ రాజపుత్రులు కట్టి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

ఆ విషయమే ప్రజలకు తెలియచేసినందు వలన తప్పేముంది దానిలో మహమ్మదీయులకు [illegible] వ్రాసిందేముంది. ఎట్టొచ్చి తాజమహలు

షాజహాను బదులు ఏ హిందువులో కట్టించారు అని కొన్ని రుజువులు కనబడ్డాయి కాబట్టి అది మత కలహాలకు దారి తీస్తుంది అంటే అది ఎంతవరకు సమంజసము?

ఒక వాదన వచ్చింది. అది ఏదైనా కానీయండి. దాని గురించి ఆలోచించి తర్జన భర్జన చేసి ఎంత వరకు నిజానిజాలో తెల్సుకోవాలి కాని అది మనము వరించినంత మాత్రాన అది దేనికి దారి తీస్తుంది, దానికి దారి తీస్తుంది అని అనడం బాగుండదు.

తాజమహల్ వ్యాసము తర్వాత శ్రీ నూర్ అహ్మద్ అలీ గారి ఉత్తరము తర్వాత సంపాదకులు వారు ఇది మా అభిప్రాయము కాదు అని ప్రకటించారు. అది నిజమయిన విషయము ఆ విషయము ప్రతి వారికి తెలుసు. అయితే ప్రతిసారి ఈ విషయము ఎందుకు వ్రాస్తున్నారో తెలియడం లేదు. ప్రజ [illegible] రచయితల అభిప్రాయాలు పత్రికలకు [illegible] ఇకపోతే మతకలహాలకు తాజ మహల్ వ్యాసానికి ఎంతవరకు సంబంధం వుందో సంపాదకులు గమనిస్తారనుకుంటాను

మతకలహాలకు, వ్యాసానికి సంబంధంలేదు అని చెప్పడం నా ముఖ్యోద్దేశం.

కుమార్ (కరీంనగర్)

* * *

23—5—69 వారపత్రికలో 'రాశిగారు' వ్రాసిన వ్యాసం చూస్తుంటే తెలంగాణావారికి ఎందు మీద కారం రాసినట్లుగా ఉంటుంది ఇప్పటికే ఆంధ్రసోదరులు తెలంగాణా వారిని తమ ప్రవర్తనతో తమ వ్రాతలతో, కూతలతో, కోతలతో కించ పరచి పరచీ వారిలో తిరుగుబాటు భావాన్ని రెచ్చగొట్టి అసహ్యభావాన్ని పరాకాష్ఠకు తెచ్చారు.

ఈ 'రాశి'గారు తెలంగాణా వారిని భరించబడే వారుగా చిత్రించి ఆంధ్రసోదరులవల్లే వీళ్ళు మాన వులుగా బ్రతుకుతున్నారని అంతకుముందు పశు వులుగా ఉండేవారను భావం వ్యక్తం చేస్తున్నారు.

అయ్యో! మమ్మల్ని మోయమని మిమ్మల్నెవరు బలవంత పెట్టారు? వద్దు మొర్రో అంటే మా నెత్తి నెక్కి మమ్మల్ని దోచుకుతిన్నది చాలక తగుదు మమ్మాలని మసిబూసి మారేడుకాయచేసి తిప్ప వేయాలని ఎందుకీ తాపత్రయం. ఎందుకీ లెక్కల గారడీ!

అయినా మేం మీ మీద ఆధారపడ్డ వాళ్ళం కాబట్టి, మమ్మల్ని మోయడం మీకే కష్టం కాబట్టి అయ్యా మాయిా దండగమారి పొత్తు వదిలిపెట్టి వెళ్ళిపోకూడదూ?

'జుట్టుపట్టి బయటికీడ్చితే చూరుపట్టుకొని వ్రేలాడుతూ' కూడా మాదే అన్యాయం అని మీ లెక్కల శాస్త్రజ్ఞతను చూపడం పెరుగుతున్న విద్వేషాన్నికి ఆజ్యంపోయడమే కాని [illegible] కాదు

కాగా 'మాది మాకు—మీది మీకే' అనే మనస్తత్వంగల వారితో పొత్తు విడదీసినాని వీలైనంత త్వరగా వేరు పడడం బుద్ధిమంతుల లక్షణమనే సంగతి గుర్తిస్తే మంచిది.

శ్రీనివాసాచార్యులు, జనగామ (నిడిగొండ)

(63 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 15—8—'69

శ్రీ సౌమ్యనామ సం॥ శ్రావణమాసం శు. సప్తమి

సంపుటము: 61 సంచిక: 52

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము,
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందాలు

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక



ఇందిరకు కమ్యూనిస్టుల సాయం
మీరు చేసే సాయంలో లాభం కంటె నష్టం ఎక్కువ
మేము ఏం దురాలోచన చేస్తున్నామో తెలుసుకుంటాం, ఇక పేపరు తో...
రాష్ట్రవార్త
కాంగ్రెసు వారి కుట్ర
ఇది గషో జలాశయం, ఇక్కడ చేపలు పట్టకూడదు!
తూర్పు యూరప్
"భలే, మనం చాలా విషయాల్లో ఏకీభవిస్తున్నాం..."

హిందీ రాష్ట్రాలవల్ల కలుగుతున్న హాని

ఈ పత్రికలో పై శీర్షిక క్రింద ప్రచురించిన వ్యాసం చూసిన తరువాత ఇది వ్రాయటానికి పూనుకున్నాను. హిందీ రాష్ట్రాలవల్ల దేశానికి కలుగుతున్న కీడు గురించి వ్రాయాలంటే ఎంతయినా ఉంది.

అందులో ముఖ్యమయినది ప్రజాస్వామ్య పద్ధతులు— వాటిని ఆచరించటము. హిందీరాష్ట్రాలంటే ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, హర్యానా, పంజాబ్ వస్తాయి. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య పద్ధతులు ఎలా అమలు జరుగుతున్నాయో చూస్తే ఎంతో విచారమేస్తుంది. మధ్యప్రదేశ్‌లో తప్ప మిగతా రాష్ట్రాల అన్నిటిలో 1967 తరువాత అప్పుడే మధ్యంతర ఎన్నికలు జరపాల్సి వచ్చింది. ఈ రెండేళ్లలోను షుమారుగా ప్రతి రాష్ట్రంలోను ఐదారు ప్రభుత్వాలు మారాయి — అంతేకాదు హర్యానాలోను, బీహారులోను గంటకు రెండు మూడు పార్టీలు మార్చినవారు ఉన్నారు. కొన్ని గంటలుమాత్రమే మంత్రి పదవులు అలంకరించినవారు ఉన్నారు. పంజాబ్‌లోను, బీహార్‌లోను మైనారిటీ ప్రభుత్వాలు పాలించాయి. పంజాబ్‌లో లక్ష్మణ్‌సింగ్ గిల్, బీహార్‌లో మండల్ చట్టబద్ధంగా పరిపాలిస్తున్న ప్రభుత్వాలను, ప్రజా ప్రతినిధులను తమ ప్రక్కకు తిప్పుకొని పడగొడతమని ప్రకటించి కృతకృత్యులవటము జరిగిందంటే ప్రజాస్వామ్య విలువలు ఎంత దిగజారిపోయాయో తెలుస్తోంది. ప్రజా ప్రతినిధులను ఎంతవరకు విమర్శించవచ్చో తెలియదుకాని, ఆయారాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులు చూస్తూఉంటే భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎంతకాలం నిలుస్తుందో అనే అనుమానం కలుగుతోంది.



ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఎన్ని మారినా, ప్రజా ప్రతినిధులు ఎన్ని పార్టీలు మార్చినా భాషా విషయంలోమాత్రం వారి ధ్యేయాలన్నీ ఒకటే — ఎలాగైనా సరే ఇంగ్లీషుస్థానంలో హిందీని ప్రజలమీద, ముఖ్యంగా వ్యతిరేకంగాఉన్న దక్షిణాది రాష్ట్రాలమీద రుద్దాలి! 1968 భాషా చట్టం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మరునాడే ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో విద్యార్థులు ప్రదర్శనలు చేయగానే చట్టంలో మార్పులు తలపెట్టారు.

ఆదేవిషయంలో దక్షిణాదిలో ఎన్నిప్రదర్శనలు జరిగినా, మద్రాసు రాష్ట్రప్రభుత్వం నిరసన తెలియజేసినా విలువ లేకపోయింది.

కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ముఖ్యులు అందరు హిందీ రాష్ట్రాలకు సంబంధించినవారవటంవల్ల ఆయారాష్ట్రాల నాయకుల ఆటలు సాగుతున్నాయి.

ఇక్కడ ఇంకొక విషయం వ్రాయటం అప్రస్తుతము కాదనుకుంటాను. భారతదేశంలో ముఖ్యరాజకీయ పక్షాలలో 'జనసంఘం' అంటే నాకు అభిమానం ఉంది. కాని ఆపార్టీ భాషావిధానంలో ఏ మాత్రం

సామరస్యమేలేదు. అన్ని విషయాలలో భార
తీయత ఉండాలనే ఆ పార్టీ భారతీయత
అంటే హిందీ భారతీయభాష గనుక దానిని
వద్దనేవారి తలమీద రుద్దాలనే పద్ధతిని
ఎవరూ ఆమోదించరు. అందువల్లనే
జాతీయ దృక్పథంకల ఆ పార్టీ ఉత్తరాదిన
ఎంత పలుకుబడి ఉన్నా దక్షిణాదిలో వృద్ధి
చెందలేకపోతోంది. పంజాబ్ ప్రభుత్వంలో
పాల్గొంటున్న ఆ పార్టీకి అకాలీదళ్‌కి
పాఠశాలల్లో బోధనభాషగా హిందీయా లేక
పంజాబీయా అనే విషయంలో తగాదావచ్చి
ఆ ప్రభుత్వం పడిపోయే స్థితిలో ఉంది.

మరొక విషయం. ఒక్కసారి వార్తా
పత్రికలలో ప్రకటింపబడే ఐ. ఏ. ఎస్
మొదలగు వాటి ఫలితాలు చూడండి
దక్షిణాది వారి పేర్లు ఎన్ని కనిపిస్తాయి?
కారణం హిందీ మాతృభాషగాగల అభ్య
ర్థులు ఆ భాషతో పరీక్ష వ్రాయవచ్చు.
అందువల్ల వారికెంతో అనుకూలంగా
ఉంది.

ఇక పోతే ఆకాశవాణి గురించి. ఆకాశ
వాణిలో ఎప్పటినుండో ప్రసారం చేస్తున్న
వార్తల వరుసక్రమం మార్చటం ఎందుకు?
హిందీ ప్రాముఖ్యత తెలియజేయటానికే
గదా? వివిధ భారతి గురించి పరిశీలిద్దాం.
వివిధ భారతి అనేకంటే ఆ కేంద్రాన్ని
హిందీభారతి అంటే సరిపోతుంది. రోజుకు
10 గంటలకుపైగా హిందీ ప్రసారాలకు
కేటాయించి దక్షిణాది భాషలన్నిటికీ
కలిపి 2 గంటలు మాత్రమే — తెలుగు
విషయం చూడండి—15 నిముషాలు
మాత్రం — ప్రసారం చేస్తుంది. ఈ
కేంద్రం ప్రొద్దున ఒకగంట, సాయంత్రం
ఒకగంట సైనికులకొరకు హిందీ పాటలు
ప్రసారం చేస్తుంది. సైనికులందరు
హిందీ వారేనా? హిందీపాటలు మాత్రమే
కావాలని కోరుతారా? మిగతా మిగతా
భాషల్లో పాటలు వారికి అక్కరలేదా?

ఇట్లా రాసుకుంటూ పోతే ఎంతైనా
ఉంది. దీనికంతకూ మూలకారణం ఒకా
నొక ముఖ్య నాయకుడు ఒక్క వాక్యంలో
చెప్పారు.

'ఢిల్లీ దక్షిణాదిన లేదు.'

—సత్యచంద్ర.

తెలంగాణా ఉద్యమం - ఒక డైరీ

సేకరణ: ఫాలాక్షుడు

(గత సంచిక తరువాయి)

శనివారం 1—3—69.

హైదరాబాద్ : ఫిబ్రవరి 27 న పాఠశాల విద్యార్థులు నేడు నగర శివార్లలోని బొలారం బజార్ రైల్వేస్టేషనుపై దాడి చేసి, రాళ్ళు రువ్వి, ఆవరణను పాడుచేసి, తలుపులు పగులగొట్టి, నగదును తీసుకుపోయినట్టు రైల్వే పోలీసు సూపరింటెండెంటు పి. టి. ఐ. కి తెలియజేశారు. నడుస్తున్న రైళ్ళపైన రాళ్ళు రువ్వి అద్దాలను నప్పు నప్పు చేసినట్టు సూపరింటెండెంటు చెప్పారు. బొలారంలో ఒక ఆర్. టి. సి. బస్సును దగ్ధం చేశారు. అయితే సమయానికి ఆదుకోడం వల్ల బస్సు కాలలేదు.

సోమవారం 3—3—69.

రాష్ట్ర మంత్రిమండలిలోని తెలంగాణా మంత్రులు తొమ్మిది మందిలో ఎనిమిది మంది ప్రత్యేక తెలంగాణా వాదాన్ని ఖండిస్తూ నేడు ఒక సమిష్టి ప్రకటన (మార్చి 1 వ తేదీన) చేశారు. ఇందులో కొండా లక్ష్మణ్‌బాపూజీ చేరలేదు.

గురువారం 6—3—69.

తమ రాజకీయ ప్రయోజనాలకోసం కొందరు స్వార్థపరులు ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని లేవదీశారని, ఈ వేర్పాటు ఉద్యమాన్ని బలపరచవద్దని ప్రజలకు, ప్రత్యేకించి విద్యార్థులకు శ్రీ రవీంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు (హైదరాబాదులో.)

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడితీరాలని 4 వ తేదీన కొత్రపాటి వట్టాభి రామయ్య హైదరాబాదులో శాసనసభా భవనం బయట నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈయనది తూర్పు గోదావరిజిల్లా, వయస్సు 58 ఏళ్ళు.

శుక్రవారం 7—3—69

తెలంగాణాలోని నాన్ ముల్కీ వుద్యోగుల బదిలీ వుత్తరవు విషయంలో 'స్టే' విధించవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వం పెట్టుకున్న పిటీషను సుప్రీంకోర్టు నేడు తిరస్కరించింది.

మంగళవారం 11—3—69

భద్రాచలం డివిజన్‌ను ఖమ్మంజిల్లా నుంచి వేరుచేసి తూర్పు గోదావరిజిల్లాలో విలీనం చేయాలని లేదా తెలంగాణా ప్రాంతం వారికి గల హక్కులను భద్రాచలం ప్రాంతానికి వర్తింపచేయాలని కోరుతూ కూనవరంకు చేరిన షేక్ అహమల్లా నిరాహారదీక్ష జనవరి 27 న ప్రారంభించారట.

తెలంగాణాలో జరిగిన, జరుగుతున్న దాబుణ చర్యలను గురించి ముఖ్యమంత్రి తగు చర్య తీసుకున్నట్టు కనబడటం లేదని, ఆయన గంటన్నర సేపు మాట్లాడిన దానిలో రక్షణ చర్య లేమి తీసుకున్నారో చెప్పలేదని, ఆపరేషను జయప్రదంగా జరిగింది కాని, రోగి మాత్రం మరణించాడు, అన్నట్లున్నదీ వైఖరి అని శ్రీ లచ్చన్న హైదరాబాదులో అన్నారు.

గురువారం 13—3—69

హైదరాబాదులో విద్యార్థులు రెవిన్యూమంత్రి వి. బి. రాజు, కార్మికమంత్రి కె. వి. నారాయణరెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి శీలం సిద్దారెడ్డి, ఆరోగ్య వైద్యశాఖమంత్రి శ్రీ ఇబ్రహింఆలీ అన్సారి గారల యిళ్ళ వద్ద చేరి 'మీరు రాజీనామా యివ్వండి. శాసనసభకు వెళ్ళవద్ద'ని నిర్బంధించినట్లు తెలుస్తున్నది.

విద్యార్థులు జనసంబంధశాఖమంత్రి శ్రీ లక్ష్మణ్ బాపూజీ యింటికి వెళ్ళి, తమ పదవికి రాజీనామా యిచ్చి, తెలంగాణా వుద్యమంలో చేరమని అర్థించారట. నూకల రామచంద్రారెడ్డి యింటికి వెళ్ళి ఆయన్ని కూడా అలాగే అడిగారట.

శుక్రవారం 14—3—69.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణ వద్ద 12 వ తేదీ రాత్రి 11 గంటలకు రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సుకు నిప్పెట్టారు.

ఆదివారం 16—3—69

ఆంధ్ర తెలంగాణా అల్లరులలో శ్రీ రంగాచార్యులతో సహా తొమ్మండుగురు ప్రాణాలు కోల్పోయారు 94 మంది గాయపడ్డారు. పోలీసులు, పోలీసు అధికారులు 128 మంది గాయపడ్డారు. ఈ అల్లరులలో మొత్తం 17 లక్షలకు పైచిలుకు ఆస్తుల నష్టం జరిగింది. ఇందులో కేంద్రప్రభుత్వ ఆస్తులు 41 వేల 410 రూపాయలవరకు, రాష్ట్రప్రభుత్వ ఆస్తులు 2 లక్షల 14 వేల 550 వరకు, ప్రయివేటు ఆస్తులు 15 లక్షల 13 వేల 537 వరకూ వుంది. ఈ లెక్కలు ముఖ్యమంత్రి శాసనసభలో వెల్లడించారు.

14 వుదయం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరుగుతుండగా పది పదిహేను మంది విద్యార్థులు, యువకులు శాసనసభ ఆవరణలో ప్రవేశించి పత్రికా ప్రతినిధుల గ్యాలరీ ప్రవేశ ద్వారం వద్దకు వెళ్ళి 'ప్రత్యేక తెలంగాణా కావాలి. ఆంధ్రా డవున్ డవున్, జై తెలంగాణా' అని నినాదాలు చేశారట. వీరిని పోలీసు కస్టడీలోకి తీసుకున్నారట వ్యక్తిగత హామీ మీద వదిలిపెట్టారు.

బుధవారం 19—3—69.

తెలంగాణా రాష్ట్రం కావాలంటూ ఆందోళన చేస్తున్న వారు నేటి ఉదయం రాష్ట్ర శాసనసభా భవనానికి కొద్ది దూరంలో రాళ్ళు రువ్వి, నో డజను బస్సులను, మరో మూడు శకటాలను నష్టపరచారు. ఆర్. టి. సి. డబుల్ డెక్కర్ బస్సు సీట్లకు నిప్పంటించారు. అంతకుముందు నినాదాలు చేస్తూ లెజిస్లేచరు గేటు ముందు బైఠాయించిన 50 మంది ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసు లాటీచార్జి చేసిందన్న వదంతి వున్నా, లాటీచార్జి జరగలేదని అధికార వార్త వచ్చింది. లెజిస్లేచర్ భవనం ముందునుంచి పోతున్న జనం బస్సుల మీదా, యితర శకటాల మీదా రాళ్ళు రువ్వి వాటిని ధ్వంసం చేసిన సందర్భంలో పోలీసులు ఒక ఎనిమిది మంది విద్యార్థులను పట్టుకుని కస్టడీలోకి తీసుకున్నారు.

హైదరాబాదులోని బషీర్‌బాగ్ ప్రాంతములోనూ, సికిందరాబాద్‌లో చాలా చోట్లను రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగినట్లును, పోలీసులు (సాయుధ) విద్యార్థులను తరిమి వేసినట్లును తెలుస్తోంది. వీరిలో ఎక్కువమంది పాఠశాల విద్యార్థులు.

శుక్రవారం 21—3—69.

ప్రత్యేక తెలంగాణా కోసం నిరవధికంగా సమ్మె ప్రారంభమయి నేడు పదకొండవ రోజు. రాళ్ళ విసురుళ్ళలో బస్సులు, ప్రయివేటు శకటములు దెబ్బతిన్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణ సమీపంలోని రైల్వే స్టాల్లు మీద విద్యార్థులు రాళ్ళు రువ్వారు. పోలీసులు వారిని చెదరగొట్టారు.

ఆదివారం 22—3—69.

తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రస్తుతం రాష్ట్రంలో వుద్యమాన్ని సాగిస్తున్న తెలంగాణా పీపుల్స్ కన్వెన్షన్ తెలంగాణా సమస్యపై ఈ నెలాఖరులోగా రాజీనామాలు ఇవ్వాలని, తెలంగాణా ప్రాంతం శాసనసభ్యులకు శ్రీముఖం పంపింది.

విద్యార్థి ఆందోళనదారులు మంగళవారం సాయంత్రం (18 న) గాంధి మెడికల్ కాలేజి లేబరేటరీకి నిప్పు పెట్టారట. వెంటనే ఆర్పేసినా నష్టం మాత్రం బాగా వచ్చిందట. గాంధి వైద్య కళాశాల విద్యార్థులు ఇతర కళాశాలల విద్యార్థులతో పాటు ప్రత్యేక తెలంగాణా కోరుతూ నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. ఈ సంఘటన కేవలం యాదృచ్ఛికమని కళాశాల ప్రిన్సిపాలుగారన్నారట.

ఆదివారం 23—3—69.

రాజ్యాంగంలో వుంటూ, మంత్రి పదవిలో వుంటూ ప్రభుత్వానికి వ్యతిరేకమైన అభిప్రాయాలను ప్రకటించడం రాజ్యాంగ రీత్యా తగదనీ, కనుక కొండా లక్ష్మణ్ బాపూజీ పదవీవిరమణ చేయాలని, **లేనిచో ముఖ్యమంత్రి ఆయనను రాజీనామా ఇవ్వాల్సినదిగా కోరాలని కాంగ్రెసు సభ్యుడు టి. చలపతిరావుగారన్నారు.**

సోమవారం 24—3—69

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణ విషయంలో తెలంగాణా ప్రజల మనోభావాలను భారత ప్రభుత్వం వారు గుర్తించకపోతే సహాయ నిరాకరణోద్యమమును ప్రారంభించాల్సి వుంటుందని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి అన్నారు. (వరంగల్‌లో).

మంగళవారం 25—3—69:

అభివృద్ధి పథకాలు శీఘ్రంగా అమలు జరుగుటకున్నూ, పరిపాలనను పటిష్ఠం చేయుటకున్నూ తెలంగాణాలో ప్రస్తుతానికి హోం శాఖ వేరే పుట్టించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఏప్రియల్ 9 లోగా ప్రత్యేక రాష్ట్రం కనుక రాకపోతే ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని ఆశేష ప్రజలూ హాజరయిన ఒక బహిరంగ సభలో విద్యార్థి మహాసభవారు తీర్మానించారు. ఇది వరంగల్‌లో జరిగింది.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకోసం విద్యార్థులు రాజధానిలో సచివాలయం ముందు జట్లు జట్లుగా నిరాహార దీక్ష ప్రారంభించారు. (24 వ తేదీన).

గురువారం 27—3—69:

తెలంగాణాలో తిరుగుబాటు కాంగ్రెసు నాయకులను కేంద్ర నాయకులు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణను దేశీయాంగ మంత్రి చవాన్ ఖండించారు.

బధ్యతకల తెలంగాణా వారిలో ఎవ్వరూ ప్రత్యేక తెలంగాణాకు సుముఖంగా లేరని ఢిల్లీలో విజలింగప్ప అన్నారు.

శుక్రవారం 28—3—69.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనలో చేరడానికి, దానిని బలపరచడానికి నిరాకరించిన వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. ధర్మారెడ్డిపై విద్యార్థులు 26 వ తేదీ అఘాయిత్యం జరిపారు. ఆయనపై చెడిపోయిన కోడిగుడ్లు, టొమేటోలు విసిరారు. ఆయనతో పాటున్న ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు సభ్యుడు రామిరెడ్డి, హనుమకొండ సమితి ఉపాధ్యక్షుడు కోదండ రామిరెడ్డిగారిమీద కూడా పై సరకులు విసిరారు.

శనివారం 29—3—69:

ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వైఖరికి తన అసంతృప్తి తెలుపుతూ జనసంబంధాలశాఖ మంత్రి లక్ష్మణ్ బాపూజీ తన రాజీనామా ఇచ్చారు.

ఆదివారం 30—3—69:

హైదరాబాదు 27: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం తప్ప తెలంగాణా ప్రజలను ఏదీ సంతృప్తి పరచజాలదని శ్రీ కె. అచ్యుతరెడ్డి ఒక ప్రకటన చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం, పరిపాలన వ్యవస్థ జరిగిన లోపాలకు బాధ్యులు గనుక వారు న్యాయం చేయలేదు. అన్నారాయన.

సోమవారం 31—3—69

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన లక్ష్మణ్ బాపూజీకి, చొక్కారావుకు 29 సాయంత్రం అఖండ సన్మానం ఏర్పాటుచేశారు. సభలో మాట్లాడుతూ చొక్కారావు తెలంగాణా ప్రత్యేక హక్కులకోసం అహింసామార్గంలో ఆందోళన జరపాలని చెప్పేసరికి, ప్రజలు గలాటాచేసి, తమకు ప్రత్యేక హక్కులు అవసరంలేదని, ప్రత్యేక తెలంగాణా కావాలని నినాదాలు చేశారు. దీనికి చొక్కారావు సమ్మతించలేదు. విద్యార్థులు సభ వదలి పోబోయేసరికి లక్ష్మణ్ బాపూజీ రాజీ చేసి అందర్నీ సమాధాన పరచారు.



బుధవారం 2—4—69

ముల్కీ నిబంధనలను కొనసాగించడానికి అవసరమైన రాజ్యాంగ సంబంధమైన చర్యలను తీసుకోవలసిందిగాను భారత ప్రభుత్వాన్ని కోరాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి నివాసంలో అనుకోకుండా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

గురువారం 3—4—69

నగరంలోని ఒక ఇంటి ముందు వున్న స్కూటరు, కరీంనగర్ జిల్లాలో వున్న లారీ, పోస్టాఫీసుకు తెలంగాణా ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఆందోళనకారులు నేడు సికింద్రాబాద్‌లో ఒక మిషన్ స్కూలుపై రాళ్ళు రువ్వి కిటికీ అద్దాలు పగులగొట్టారు. ద్రాక్ష దుకాణం మీదపడి ద్రాక్ష గుత్తులను ఎత్తుకుపోయారు.

తెలంగాణా ఆందోళనలవల్ల రాష్ట్రంలో గత మూడుమాసాల్లో రోడ్డు రవాణా సంస్థకు 105 లక్షల రూపాయలవరకూ నష్టం కలిగిందని ఆర్. టి. సి. అధ్యక్షుడు యన్. సి. ఆదెయ్యంగారు తెలియజేశారు. ఈ ఆందోళనలో మొత్తం 650 బస్సులు దెబ్బతిన్నాయి. వీటిలో 8 బస్సులు బాగు చేయుటానికి వీలు లేకుండా నాశనమయ్యాయట. తెలంగాణా ఆందోళనలో మొత్తం 25 మంది ఆర్. టి. సి. ఉద్యోగులు గాయపడ్డారని, వీరిలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారని ఆయన అన్నారు.

ఆదివారం 6—4—69

సికింద్రాబాదులో రెండు చోట్ల రెండు రోడ్డు రవాణా సంస్థ బస్‌లను ప్రత్యేక తెలంగాణావాదులు దగ్ధం చేశారు. దౌర్జన్యకారులకు పోలీసులకు ప్రత్యేక తెలంగాణా వాదులపై మూడు చోట్ల పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ముగ్గురు మరణించారు. తొమ్మండుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రత్యేక తెలంగాణాను వ్యతిరేకిస్తూన్న భారత కమ్యూనిస్టుపార్టీ వారు సమావేశం జరుపుకొంటున్న హాలులోకి ప్రవేశించడానికి తెలం

గాజా అనుకూలవాదులు ప్రయత్నించడంతో పేచీ ప్రారంభమయ్యింది. ఆ స్థలానికి దగ్గరగా వున్న ఒక బ్యాంకుమీద పెట్రోలుపోసి అంటించారు. మొదట పోలీసులు లాఠీ ఛార్జి చేసి, అనేక ఖాళీ తూటాలు కాల్చారు. అప్పటికి ఆందోళన కారులు రాళ్ళు రువ్వడం మానక పోయేసరికి చివరికి కాల్పులు సాగించారు.

రాష్ట్రపతి రోడ్డులో ఒక మైలు పొడుగున రాళ్ళు పడివున్నాయి. గుంపులు గుంపులుగా జనం పోలీసులతో నాలుగుగంటలసేపు పోరాడారు.

సోమవారం 7—4—69.

తెలంగాణా ప్రజాసమితి నాయకులను కార్యకర్తలను అనేకమందిని పోలీసులు నిన్న (ఆది), నేటి కొవారు ఘూమున అరెస్టు చేశారు. విద్యార్థి

తెలంగాణా ఉద్యమం..

నాయకులను కూడా కొంతమందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

మంగళవారం 8—4—69.

సికింద్రాబాద్‌లో 6 వ తేదీ రాత్రి ప్రత్యేక తెలంగాణావాదులు ఒక ప్రభుత్వ బస్సుకు నిప్పు పెట్టారు. బస్సు దాదాపు ఖాళీగా వుందని సీట్లపై పెట్రోలు పోసి తగుల బెట్టారని జననష్టం లేదని తెలిసింది.

వరంగల్‌లో ఇవాళ (6 వ తేదీన) ప్రత్యేక తెలంగాణావాదులు పట్టణ పురపాలకసంఘం అధ్యక్షుని కారుకు నిప్పుపెట్టినట్లు అధికార వర్గాలు తెలియచేశాయి.

హైదరాబాద్‌లో పూర్వపు యమ్మెల్యే క్వార్టర్స్ వద్ద నున్న పోలీసు పోస్టు ఒకదానిని తగులబెట్టారు.

బుధవారం 9—4—69.

8 వ తేదీ—నేడు కొందరు తెలంగాణావాదులు ఒక ఆర్. టి. సి. బస్సుకు నిప్పు పెట్టడానికి ప్రయత్నించారు. కానీ, పోలీసు అగ్నిమాపకదళం వారి అప్రమత్తతపై వుండ బట్టి ఆ ప్రమాదం తప్పిపోయింది.

నగరంలో రాళ్ళు విసరడం జరిగింది. కొంత మంది విద్యార్థులు ఆర్. టి. సి. బస్సుల మీద రాళ్ళు రువ్వారు. పోలీసులు సకాలంలో వచ్చి పరిస్థితి తీవ్రం కాకుండా చూశారు.

నగరంలో తెలంగాణావాదులు ఒక జీపు మీద రాళ్ళు రువ్వి దానిని పాడు చేశారు. జీపుని తగుల బెడదామని ప్రయత్నిస్తుండగా పోలీసువారు వచ్చి వారిని అరెస్టు చేశారు.

మాజీమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పోలీసులు దారుణంగా ప్రవర్తించారని, కాల్పులవల్ల ఇద్దరు మనుషులు కనబడ్డారని ప్రజాందోళనను అణచడానికి ఇటువంటి అప్రజాస్వామిక చర్యలను పూనుకోవడం ఈ పద్ధతి మంచిది కాదని ఆయన వ్యాఖ్యానించారు.

మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ కూడా ఈ చర్యలను నిరసన తెలుపుతూ తన యింట్లో నిరవధిక వ్రతం ఆరంభించారు.

తెలంగాణా ఆందోళన సందర్భాన నేడు భారత ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పి.ఐ.బి.) పై దాడి చేసి, ఫైళ్ళను, రికార్డులను నాశనం చేశారు. మూడు ఆర్. టి. సి. బస్సులను తగుల బెట్టారు.

ఖమ్మం దగ్గర 8 వ తేదీన ఒక ఎక్స్‌ప్రెస్ బస్సును తగులబెట్టారు. పి. టి. ఐ. ఆఫీసరు [illegible] ఉన్నారు.

గురువారం 10—4—69.

ప్రత్యేక తెలంగాణా సాధన కోసం నేడు సామూహిక సత్యాగ్రహం ప్రారంభించవలసినదని తెలంగాణా ప్రజాసమితి, తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సంఘం ఇచ్చిన పిలుపు ననుసరించి రాజధాని వివిధ ప్రాంతాలలో 9 వ తేదీ మధ్యాహ్నం వరకూ సత్యాగ్రహం జరిపిన దాదాపు 400 మందిని అరెస్టు చేశారు. వీరిలో శాసనసభ్యులు కూడా వున్నారు.

శుక్రవారం 11—4—69.

9 వ తేదీ రాత్రి విద్యా జనసంబంధశాఖ మంత్రి నరసింహారావు యింటిని తగులబెట్టడానికి కొందరు దుండగులు విఫలప్రయత్నాలు చేశారు. పెట్రోలు డబ్బాలు తెచ్చి ఆయన యింటి మీద విసిరారు.

షాలిబండలో ఒక ఆర్. టి. సి. బస్సు మీద రాళ్ళు రువ్వేసరికి అద్దాలు పగిలి డ్రయివరు కంటిలో ఒక గాజు పెంకు గుచ్చుకున్నదట. దాంతో ఆ డ్రయివరు బస్సును ఆపేసరికి ప్రయాణీకు లందరూ బస్సు దిగి పారిపోయారుట. కళ్ళు కనబడనందువల్ల డ్రయివరు దిగలేక డ్రైవింగ్ సీటు మీదనే కూలిపోయాడట. దుండగులు బస్సు మీద, లోపల పెట్రోలు పోసి తగులబెట్టారుట. లోపలున్న డ్రయివరు మంటలకు ఆహుతి అవబోతుంటే చూసిన పోలీసు సాహసంతో అతన్ని బయటకు లాక్కొచ్చారట.

బుధవారం 16—4—69.

తెలంగాణా పోరాట దిన సందర్భంగా నగరంలో నేడు ఆరు చోట్ల పోలీసు బాష్పవాయుప్రయోగం చేశారని వందలాది సత్యాగ్రహులను పోలీసులు పట్టుకువెళ్ళారని ప్రజాసమితి కార్యాలయం ప్రకటన తెలియచేశారు.

పరిశ్రమల కార్మికమంత్రి కె. వెంకటరామారెడ్డి కారుమీద ఒక దుండగుడు రాయి విసరగా అది ఆయన ముక్కుమీద తగిలిందట.

శుక్రవారం 18—4—69.

మహబూబ్‌నగర్ జిల్లా ఉప్పునుంతలలో నిష్పా పోలీసులపై రాళ్ళు రువ్విన సుమారు 300 మంది తెలంగాణా ఆందోళకుల గుంపును చెదరగొట్టడం కోసం పోలీసులు గాలిలోకి తుపాకి పేల్చారు.

శనివారం 19—4—69.


సికింద్రాబాద్‌లో 18 వ రాత్రి పోలీసు వైర్లెస్ వాన్‌పై ప్రేలుడు పదార్థం విసిరారు. అందువలన వైర్లెస్ ఆపరేటరు గాయపడ్డారు. వాన్ కూడా పూర్తిగా కాలిపోయింది.

మంగళవారం 22—4—69.

20 వ తేదీ రాత్రి తెలంగాణా ఆందోళనలో పాల్గొంటున్న కొందరు దుండగులు సెలిఫోన్స్, జిల్లా పరిషత్ కార్యాలయం కొంతవరకు పెట్రోల్ పోసి దానికి నిప్పు ముట్టించారు. అగ్నిమాపకదళం వారొచ్చే లోగా బల్లలు, కొన్ని కుర్చీలు వగైరా తగులబడిపోయాయి.

(ఇంకా ఉంది)

శ్రీరాముని సోదరప్రేమ



...భాగ్యపథం...
బుచ్చు వెంకటరమణయ్య

లక్ష్మణుడికి శ్రీరామునియెడల అపరిమితమైన భక్తి గౌరవాలున్నవనీ, అయనకోసం సుఖాలను తృణప్రాయంగా చూసి, కష్టాలను లెక్కించక అగ్రజునితో పాటు పద్నాలుగేళ్ళ వనవాసాన్ని అనుభవించాడని అందరూ ఎరుగుదురు. ఆ విధంగానే రాముడికిన్నీ లక్ష్మణుడిపైని అనంతమైన ప్రేమా, వాత్సల్యమూ ఉన్నాయని మనం తెలుసుకోవాలి.

సాధారణంగా అందరికీ తల్లిదండ్రుల మీద భక్తి గౌరవాలు ఉంటాయి. అది సహజం. సోదరునిమీద ప్రేమ ఉండడమూ సహజమే! కాని, వివాహం అయిన తర్వాత తలిదండ్రులమీది భక్తి గౌరవాల సంగతి ఏమో గాని, సోదరులమీది ప్రేమ కొంత తగ్గుతుంది. ఆ ప్రేమలోని చాలా భాగం అర్ధాంగిమీదికి మళ్ళుతుంది. రాముని విషయంలో మాత్రం యిది విలక్షణంగా ఉన్నది. సీతాదేవి యెడల అతనికి ఎక్కువ ప్రేమ ఉండినా, సోదరుని మీద ప్రేమ ఏమాత్రమూ తగ్గలేదు.

యుద్ధంలో శత్రువుల నెదిరించిన లక్ష్మణుడు మేఘనాధుని అస్త్ర ప్రయోగానికి తాళలేక మూర్ఛపోయి ప్రాణాపాయస్థితిలో పున్నప్పుడు రాముడు దుఃఖం పట్టలేక ఎలా విలపించాడు:

'కిం మమ సీతయా కార్యం
కిం కార్యం జీవితేనవా,
శయానం యోద్య పశ్యామి
భ్రాతరం యుధి నిర్జితమ్.'

'అయ్యో! సోదరుడు యుద్ధంలో నిర్జింపబడి మూర్ఛపోయి జీవిత సంశయావస్థలో ఉన్నాడే! ఇతడు లేకపోతే, నేను బ్రతికివుండి ఏమి ప్రయోజనం! శత్రువును పీడించి సీతను చేరదీసినా మాత్రం ఏమి ఉపయోగం?' అని అన్నాడు. ఇంతే కాదు!—

'శక్యా సీతాసమా నారీ
మర్త్యలోకే విచిన్వతా,
న లక్ష్మణ సమో భ్రాతా
సచివః సాంప్రదాయికః'

'ఈ భూలోకమంతా గాలించి గాలించి వెతికితే సీతతో సమానురాలైన — ఆమె వంటి యోగ్యతలుకల స్త్రీమణి దొరికితే దొరకవచ్చునేమో! కాని, లక్ష్మణుడితో సమానమైన సోదరుడు, అతని రీతిని సక్రమ సలహాలనిచ్చే మంత్రి ఎక్కడా దొరకడు దొరకడు!' అనిన్నీ అన్నాడు.

ఇంకా గమనించండి!


'ధర్మంలను భక్తి ప్రేమలతో మాననీ గౌరవించే భార్యలు ఎప్పుడైనా తిరిగి — పెళ్ళి చేస్తే ఉండవచ్చు — అభిమానంతో చూసే ఆప్త బంధువులున్నూ ప్రతి దేశంలోనూ ఉండవచ్చును. కాని సోదరులైనవారు ఆప్త మిత్రులయి పుండడం మాత్రం అరుదే కాదు — అసాధ్యమనే చెప్పాలి' అని

'దేశేదేశే కళత్రాణి
దేశేదేశే చ బాంధవాః
తం తు దేశం న పశ్యామి
యత్ర భ్రాతా సహోదరః'

అనియీ శ్లోకంలో వివరించాడు.

దీన్నిబట్టి శ్రీరామునికి గల సోదర ప్రేమ ఎటువంటిదో స్పష్టమవుతూ వున్నది.

[పయి శ్లోకంలో 'భ్రాతా సహోదరః' అని వున్నది. సహోదర శబ్దానికి సోదరుడనీ, భ్రాతృ శబ్దానికి ఆప్తుడైన మిత్రుడనీ అర్థమును గమనించవలసి వున్నది.]



లండన్‌లో జగన్నాథస్వామి రథోత్సవం

లండన్‌లో జగన్నాథస్వామి రథ యాత్ర ఊరే గింపు ఉత్సవం జరిగిందట. పూరీ జగన్నాథ స్వామి రథం వంటి రథం అలాంటి ఉత్సవ విగ్ర హాలే చేయించి యీ ఉత్సవం జరిపించారట అక్కడ. 30 అడుగుల ఎత్తున్న యీ రథం ట్రఫాల్గర్ స్క్వేర్ హైడ్ పార్క్ ప్రాంతాలలో ఊరేగిందట. "హరేకృష్ణ, హరేకృష్ణ—కృష్ణ కృష్ణ హరేహరే" అని నినాదాలు చేసుకుంటూ మృదంగం, కంజెర వాయిస్తూ సుమారు వెయ్యి మంది యీ ఉత్సవంలో పాల్గొన్నారట. (అక్కడ [illegible])


ఇద్దరు పెళ్ళాలని పోషించలేక ఆత్మహత్య

చెన్నపట్టణానికి చెందిన 30 ఏళ్ళ [illegible] ఉద్యోగమూ లేక, జీవనోపాధికి [illegible] లేక, ఇద్దరు భార్యలనూ పోషించలేక ఆత్మహత్య చేసుకున్నాడట.

[illegible]

[illegible] రెండు లక్షల రూపాయల [illegible]





హత్యలదాకా వెళ్ళిన ఆస్తి తగాదాలు

[illegible] తుకారాం [illegible] సంపత్ [illegible] తనుకుని సంపత్ వెంబడించి, అతని తలమీద బలంగా కొట్టాడట. దాంతో తుకారాం అక్కడే చనిపోయాడట. ఇది జరిగినది 25—10—68 నాడు. తుకారాంని చంపిన నేరానికి సంపత్‌కి యీ నాడు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది పట్నం.

* * *

తన స్నేహితుడు ఆర్ముగం తన యింటికి వచ్చేది తన కోసం కాదని తన భార్య కస్తూరి కోసమేనని సుబ్రహ్మణ్యం అనే అతను కనిపెట్టి ఆర్ముగాన్ని తనింటికి రావద్దన్నాడట. అయినాసరే ఆర్ముగం రావడం మానక పోడమేగాక, తనభార్యతో సంబంధం వదులుకో లేదట. దాంతో సుబ్రహ్మణ్యం ఆర్ముగాన్ని కత్తితో పొడిచి చంపివేశాడట. ఇది బుద్ధిపూర్వకంగా చేసిన హత్యకాదని, కోపం ఆవే శంతో చేసినదేనని అయినా హత్యే గనుక కేవలం ఏడేళ్ళ శిక్ష చాలని కోర్టు తీర్పు యిచ్చింది. ఇది తమిళనాడుకు చెందిన ఒక గ్రామంలో జరి గింది.

• • •

పార్లమెంటులో బయటపడ్డ డగ్లస్ కంపెనీ ప్రతినిధి ఉత్తరం


అమెరికాలో తయారైన డి. సి. 9 నమూనా విమానాలను ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషను చేత కొనిపించినట్టయితే ఒక్కొక్క విమానానికి లక్షా రెండువేల (1 [illegible] డాలర్లు) లంచం యిస్తానని డగ్లస్ కంపెనీ ప్రతి నిధి ఒకరు ఇండియన్ ఎయిర్ లైన్సు ఉన్నతాధి కారికి రాసిన లేఖ ఫోటోను కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ పార్లమెంటులో బయట పెట్టారట.

* * *

'సౌండ్ ఆఫ్ మ్యూజిక్' అనే సినిమా 80 లక్షల డాలర్ల ఖర్చుతో 1965లో తీశారట. ఈ సినిమా యిప్పటికే 135 లక్షలడాలర్లు వసూలు చేసిందట. ఇంకావారానికి కనీసం [illegible] వేల డాలర్లయినా వసూలవుతుందనీ, కొంతకాలం యీ సినిమాని [illegible] దాచి, అనకమళ్ళీ దేశం మీద వదలాలని అనుకుంటున్నట్టు ట్వెంటి యత్ సెంచరీ ఫాక్స్ అభిప్రాయపడుతోందట—

పాపాయిని కన్న పదేళ్ళ అమ్మాయి

అలెగ్జాండ్రియాకు చెందిన ఒక పదేళ్ళ అమ్మాయి జులై 28వ తేదీన 5 పౌండ్ల 10 ఔన్సుల బరువు గల పండంటి బిడ్డని కన్నదట. ఈ కాన్పు [illegible], తల్లీ బిడ్డా క్షేమంగా వున్నారని ఆసుపత్రి అధికారులు ప్రకటించారు.



పెత్తనాలూ ప్రమాదాలూ

కోవెలపట్టి జిల్లాకు చెందిన గోపాలపురం అనే గ్రామంలో దొరైరాజు అనేవ్యక్తి భార్య పొన్నుయమ్మాల్ అనే ఆమె తన పసిపిల్లని, ఐదేళ్ల ఆడపిల్లనీ ఇంట్లో వదలి, పక్కింటికి పెత్తనానికి వెళ్ళిందట. ఏం జరిగిందో ఎవరికి తెలియలేదు గానీ, కాస్సేపట్లో వారింట్లోంచి మంటలు పెద్దవిగా లేచాయి. ఇద్దరు పిల్లలూ కాలి చనిపోయారు.

* * *

ఢిల్లీలో సబ్జిమండి ప్రాంతంలో మొన్న 23వ తేదీ సాయంత్రం ఒక సాంఘిక సేవకుడి ఇద్దరి కొడుకులనూ, ఒక పాఠశాల నౌకరును ఎవరో దారుణంగా హత్య చేశారట. రమేష్ అనే నౌకరు, 6 సంవత్సరాల బాలుడు వో స్నానాలగదిలో వున్న ఒక గదిలో రక్తపు మడుగులో చచ్చిపడి వున్నారట. సాంఘిక సేవకుని రెండో కొడుకు రక్తపు మడుగులో గిలగిల తన్నుకుంటుండగా చూసి ఆసుపత్రిలో చేరిస్తే అక్కడే చనిపోయాడట. ఈ మూడు హత్యలూ యింత దారుణంగా ఎవరు, ఎందుకు చేయవలసి వచ్చిందో యింకా తేలాల్సి వుంది.

* * *

సాఱ్మ అనే 26 ఏళ్ళ అమ్మాయి వంటపని చేస్తుండగా చీర అంటుకుందట. దాంతో ఆమె పెద్ద కేకలు పెట్టి తోటలోకి పరుగెత్తుకు వచ్చిందట. నిద్రపోతున్న ఆమె భర్త కిషోర్ లాల్ వంటింట్లోకి పరిగెత్తి అబ్బాయిని తోటలోకి తెచ్చాడట. రగ్గుతో కప్పేసరికే ఆమె వళ్ళంతా కాలిపోయిందట. కాస్సేపటికి ఆమె చనిపోయిందట. వీరిద్దరికీ 1967 సెప్టెంబరులో వివాహమయ్యిందట. ఈ వివాహానికి అతని తలిదండ్రులు యిష్టపడలేదట. సాఱ్మ తలిదండ్రులు తమ కూతురుకు వ్రాసిన అవి పిల్ల అత్త మామలు ఆమెను ఎన్నో బాధలు పెట్టేవారని, సరాయి పూర్ణల్లో భర్త వున్నప్పుడు తనకి స్వతంత్రం ముక్క కూడా రాయనిచ్చేవారు కాదని అన్నారట. దర్యాప్తు జరుగుతోంది.

[illegible]

చందమామకీ మనకీ మధ్యవున్న దూరం 2,26,970.9 మైళ్ళని లెక్కలు వేశారు.

తోటి పోలీసును కొట్టి చంపారని (ఎవరు చంపారో ఎందుకు చంపారో తెలియలేదు.) సుమారు, 3000 మంది పోలీసులు కలకత్తా అసెంబ్లీ హాలులోకి జొరబడి అక్కడి యమ్మెల్యేలను కొట్టారట.

యు. పి.లో జనవరి 1968 నుంచి మార్చి 1969 వరకూ 2.27 లక్షలకు పైగా వేసెక్టమీలు జరిగాయట.

తెలంగాణా ఉద్యమం - ఒక చిన్న కామెంట్

25—7—69 సంచికలో ఒకరు తమ ఉత్తరంలో 'ప్రాంతీయ సంఘం అనుమతిలేక నగరంలో ఎంతమంది ఆస్తులు పెంచుకోలేదు' అని వ్రాశారు. 'ఎంతమంది' అన్నపదం ఆంధ్రులపరకేనా, ఆంధ్రేతరులకు కూడ వర్తిస్తుందా అనేది వివరించి ఉంటే బాగుండేది. ఐతే తెలంగాణావారిని నగరంలో ఆస్తులు పెంచుకోవద్దని ఎవరైనా కట్టడి చేశారా? ఎంతమంది ఆస్తులు పెంచుకుంటున్నారన్న విషయం ప్రాంతీయ సంఘాలకు తెలియదా? ఒకవేళ తెలిసిఉండకపోతే 'శ్రీ ఫలానా' గారిలాంటివారో, పదిమంది వేరో ఆ ప్రాంతీయ సంఘానికి 'అయ్యా! ఎంతోమంది నగరంలో ఆస్తులు పెంచుకొంటుంటే చూడలేకపోతున్నాం—కట్టడి చేయండి లేదా పెంచుకోకూడదని నిషేధించండి' అని ఒక మెమొరాండం సమర్పించి, అట్లా తెలంగాణేతరులు ఆస్తులు పెంచుకోరాదని ఓ రిజల్యూషన్ పాస్ చేయించి ప్రభుత్వం యొక్క ఆమోద ముద్ర పొంది ఉంటే, ఇంత రాద్ధాంతం ఉండేది కాదుకదా? అంతేకాక ఒక ప్రదేశంలో ఆస్తులు పెంచుకొనేటందుకు కాని, పెంచుకోకుండా ఉండేటందుకుకాని ఒక లిమిట్ విధిస్తూ లేదా ఆయా ప్రాంతీయ సంఘాలవారి అనుమతి పొందాలి అని చట్టమేదైనా ఉన్నట్లు వారికి (తెలంగాణేతరులకు) తెలియదేమో? ఒకవేళ ఆస్తులు పెంచుకొన్నా తెలంగాణాలో ఆస్తులు పెంచుకొన్నంత మాత్రాన తెలంగాణా రాష్ట్రం ఆస్తులు పెంచుకున్న వారి హక్కు భంగమౌతుందా? ఆ విధంగా [illegible] హక్కులతో స్వంతమయ్యేట్లుగా ఉంటే అక్కడ ఆస్తులున్న ఆంధ్రులను ఆంధ్రేతరులతో పోల్చి చూస్తే తెలంగాణా ఆంధ్రులకు [illegible] స్వంతం [illegible] చెప్పవచ్చు.


ఐతే నిజానికి ఆంధ్రులు ఆస్తులు పెంచుకొన్నారా లేక [illegible]కొన్నారా అనే విషయం ఈనాడు దేశం అంతటికి తెలుసు. 'మనమంతా ఒకటేకదా—హైదరాబాదు మన రాజధానేకదా' అనే తెలివితక్కువ భావంవల్లనూ, ఏనాటికైనా తెలంగాణా వారిచేత 'ఆంధ్రోళ్ళు మాదంతా తినిపోయేటందుకని ఈడ కొచ్చిన్రు' అని చెప్పి పాడిపించుకోవలసి ఉంటుందని అనుకోకపోవడం చేతనూ, తోటి మానవుడి భార్యల, తోబుట్టువుల శీలాన్ని చెరిచేంత సంస్కారహీనులు తెలంగాణా వారని ఊహించక పోవటంచేతనూ, ఆంధ్రులు తాము పుట్టి పెరిగిన ఊళ్లలోని ఆస్తులు, బంగారంవండే భూములు వచ్చిన ధరకు తెగనమ్మి హైదరాబాద్ చేరారనేది ఎవరికి తెలియని రహస్యం? నిజానికి ఆంధ్రులు ఆ రోజులలో అమ్ముకొని పోయిన భూములు ఈనాటి మార్కెట్ ధరతో విలువకడితే హైదరాబాదులో ఒక్కొక్కరికీ ఉన్న ఆస్తి నాలుగోవంతుకు కూడ రాదు. పైగా ఈనాడు ఆ ఆస్తులను కూడ వదిలివేసి 'ఆస్తులుంటే ఎప్పుడైనా జీవించవచ్చని' వెడలి పుట్టింటికి చేరారు ఆంధ్రులు. ఇదీ ఆంధ్రులు హైదరాబాదుపోయి సాధించి సంపాదించిన ఆస్తుల వివరాలు.

పోతే ఉద్యోగాల విషయం చూద్దాం. ముల్కీలన్నీ ఆంధ్రులే ఆక్రమించారన్నారు. 1965 ఫిబ్రవరి నెల ప్రాంతంలో జరిగిన ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షకై కేప్‌కొమరిన్ నుంచి ఆంధ్ర లేక తెలంగాణేతరులు వచ్చి పరీక్షలు వ్రాసి ఉద్యోగాలు దొంగ [illegible]న్నారంటే తెలంగాణా వారు నమ్ముతారా? మరి వారిమాట ఆలోచించరా? ప్రస్తుతం ఉద్యోగాలలో ఉన్న ముల్కీ ఆంధ్రుల విషయమే వ్రాస్తున్నారు కాని అంతకుముందునుంచి కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తూ ఉన్నట్లుండి 'ముల్కీ లేదని' ఇంటికి పంపివేయబడిన వారిగురించి తర్కించరెందుచేత? అటువంటి ఆంధ్రులు టాంక్ బండ్‌మీద పల్లీలమ్ముతూ లేదా రిక్షాలు లాగుతూ బ్రతుకుతున్నారంటే ఏమనుకోవాలి? నిన్న మొన్న వచ్చిన ఆంధ్రులు ముల్కీలను సంపాదించుకొనేటానికై కావలసిన సర్టిఫికెట్లు వగైరాలు ఇచ్చిన వారు ఎవరు? అనే విషయం తెలంగాణావారు ఏనాడైనా యోచించారా? నేరు లేనిదే చెయ్యి [illegible] వారికి తెలియదా లేక వారిని 'ఇదేమని' సూటిగా అడుగలేరా? ఇంత జరిగినా ఆంధ్రులు తెలంగాణా వారిచేత మాటలు భరించవలసి వచ్చిందంటే ఎందువలన? ఆంధ్రలో మరెక్కడా ప్రగతి అనేదాన్ని నేటి నాయకులు సృష్టించనందువల్ల ప్రభుత్వం కూడ హైదరాబాదును మాత్రమే ఉద్ధరిస్తే ఆంధ్ర [illegible] పోతుందనుకొన్నందుకు.

ఇక తెలంగాణా నిధులు ఆంధ్రాలో ఉపయోగించేరంటే దానికి సమాధానం అసలు మిగులు నిధులు ఎవరెవరికెంత అని నిర్ధారంగా తేల్చి చెప్పితప్ప ఇవ్వలేము. ఐతే తెలంగాణాకు వచ్చిన ఆదాయం విషయంలో ఇంతవరకు ఎవరూ అంతముఖ్యంగా ఆలోచించని విషయం గురించి వ్రాద్దామని ఉంది.

సామాన్యంగా ఆంధ్రులలో కనీసం నూటికి 75 మంది మద్యపానలోలురు అంటే ఆంధ్రులు కోప్పడరనుకుంటాను. అవసమైతే ప్రతి ఆంధ్రుడు గుండెపై చెయ్యివేసుకొని ఆత్మవిమర్శ చేసుకొని ఆలోచించండి, నామాటలోని నిజం అర్థమవుతుంది. కాని ఆంధ్రుల దురదృష్టవశాత్తు తమ ప్రాంతంలో మద్యపానం నిషిద్ధం. హైదరాబాద్ 'వెట్ ఏరియా' కావటంతో ఆంధ్రుల కళ్లకు హైదరాబాద్ దాహార్తుడి కండ్లకు అమృత భాండంలా కన్పించింది. ఇంకేం? వారాంతానికోసారి హైదరాబాద్ ప్రయాణం. ఆకారణం వల్లనే ఆంధ్రప్రాంతంనుంచి హైదరాబాదుకుపోయే బస్సుల్లో కాని, రైళ్లల్లో కాని తొందరగా చోటు దొరకదు. ఐతే ఆ హుషారులో మనకు [illegible] హడావుడి తెలియదు. 'తాము హైదరాబాదులో తాగుతున్న విస్కీ, బ్రాంది సీసాలపై సుంకం తెలంగాణా ప్రాంతం లెక్కలలో వ్రాస్తారని, అందుచేత తమ ధనం తెలంగాణాలోకి సీసాలోంచి గ్లాసులోకి దూకే ప్రవంతా దూకుతున్నదని అది ఏనాటికైనా తమకే ముప్పు తెస్తుందని ఆంధ్రులనాలోచించి ఉంటే—? ఆంధ్రులు తమ ప్రాంతంలోనే మద్యపాన నిషేధాన్ని లేకుండా ఉండాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేసేవారు. ఇప్పటికైనా ఎవరి లెక్కవారిది అని వ్రాసి చూపిస్తే ఆంధ్రులు 'బాబోయ్' అని గుండెలు బాదుకోరా?

ఇక తెలంగాణా ఉద్యమం చూద్దాం! ఈమధ్య ఒక నాయకురాలు 'ఈనాటి ఉద్యమం 1942 వ నాటి ఉద్యమమంత దృఢమైనది' అన్నారు. ఆ మాట చదివిన ఏ భారతీయుడైనా సిగ్గుతో 'అయ్యయ్యో ఇదా మన గతి' అని తలవంచుకుని



టాడు. ఉద్యమానికి ఏమీ తెలియని ఆ నాయకురాలు, దేశ స్వాతంత్ర్యం కోసం దీక్షతో పట్టుదలగా సాగించిన ఉద్యమాన్ని—ప్రక్కనున్న పోలీసువానిని చావకొట్టడం, పెట్రోలుపోసి నిప్పునా సజీవ దహనం చేయడం, వేలికి ఉన్న ఉంగరం ఇవ్వనందుకు బలవంతంగా లాగి రాక పోతే ఆవేలు అంతవరకు నరికేసి ఉంగరం తీసుకు పోవడం, 'అగడ్తే చాలు—ప్రయాసతో పొం తవ్యం లేద'ని రజాకార్లు పైగా సిగ్గులేకుండా శీలాపహరణ చేయడం, ఆకలి వేస్తే హోటలు ధ్వంసం, దాహం వేస్తే కూల్‌డ్రింకు షాపు దగ్ధం, ఏం తోచకపోతే రైళ్లు, కార్లు బస్సులు నీటిని పడగొట్టడం, తగుల పెట్టడం లాంటి రాక్షస కృత్యాలతో పోల్చి ఘనంగా చెప్పుకొస్తుందంటే ఆమెను ఏమనాలి? భారతజాతి స్వాతంత్ర్యానికై చేసిన ఉద్యమాలలో పైవి ఉన్నట్లుగా ఏ చరిత్ర లోనూ చదవలేదు. కాని నేటి చరిత్రలో 'తెలంగాణా' కోసం తెలంగాణావారు నడిపిన ఉద్యమాన్ని గురించి మాత్రం చాలా ఘనంగా వ్రాస్తే అప్పటి తెలంగాణా వారు నేడు మన భారతజాతి చెప్పుకొన్నంత ఘనంగా, గర్వంగా 'మా ఉద్యమం' అని చెప్పుకోగలరా? ఈ విషయాలు పాపం ఆ నాయకురాలికి తెలియవా? లేక తలనొప్పి తనకూ రావాలా ?

ఐతే ఇంత రాద్ధాంతానికి అసలు కారణాన్ని ఆంధ్రులే కారకులు. ఆంధ్రుడు మొదటినుంచీ తప్పటడుగు వేసి తన అసమర్థత వెల్లడించు కొన్నాడు. ఎట్లాగంటారా ?

ఆంధ్రుని అసమర్థత మొదట రజాకార్ గొడవలో తన వరకు రాకిన తెలంగాణీయునికి ఆశ్రయం ఇచ్చినప్పుడే బయటపడింది.

ఆ తరువాత ఆంధ్ర రాష్ట్రానికి హైద్రాబాదును చేర్చి 'ఆంధ్రప్రదేశ్' నిర్మాణమైనప్పుడు 'ఆహా! మన తెలుగు వాళ్లమంతా ఒకటవుతున్నాం' అని చంకలు కొట్టుకొని సంతోషించినప్పుడే వెల్లడయింది.

అంతేగాక రాజధానిని కర్నూలు నుంచి హైద్రాబాదుకు మార్చి హైకోర్టుతో సహా హైద్రాబాదులోనే అంటే 'సెంట్రలైజేషన్' వల్ల ఎన్ని లాభాలున్నాయో అనుకొని ఆమోదించినప్పుడే నిరూపించబడింది.

అంతకు పూర్వం మద్రాసులో కలిసి ఉన్నప్పుడు మద్రాసును చూసి 'రాజధాని అంటే ఇట్లా ఉండాలి' అనుకొని, మళ్లీ హైద్రాబాదుకు వచ్చాక 'ఈ రాజధానిలో రాజధాని సదుపాయాలు ఎందుకు ఉండకూడదు.' అని ప్రయత్నించినందుకు ఫలితంగా తనకున్న సొంతపొలం తన భార్యా బిడ్డల మానాన్ని, తన ప్రాణాన్ని కొల్లగొడుతుంటే నిస్సహాయుడై ఎవరికి చెప్పుకోలేక చెప్పినా వినేవారు లేక హైద్రాబాదును వదలి పలాయనం చిత్తగించినప్పుడే ఆంధ్రుడు ఈ మహాప్రస్థానంలో పూర్తిగా పరాజితుడై నవ్వుల పాలయినాడు.

ఐతే ఇంతవరకు తెలంగాణా వారికి మిగిలిన ధనమెంత? ఆంధ్రకు ఉపయోగ పడినదెంత?

ఆంధ్ర స్త్రీల మానధనాన్ని పురుషుల ప్రాణ ధనాన్ని ఖర్చు చేసి తన మిగులుధనాన్ని నిలుపు కోగలుగుతున్న తెలంగాణావారు..........

(ఏం రాయాలో తోచటం లేదు.)

—గోపరాజు (బ్రహ్మోపదేశం) (తిరుపతి)

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

జి. పి. మచిలీపట్నం

నా జీవితంలో జరిగే పరిణామాలను రచన రూపంలో వెలువరిద్దామనుకొంటాను. కాని అవి ప్రచురిస్తారా లేదా? అనే అనుమానం.

స్వీయ జీవిత సంఘటనలలో పలువురు పంచుకోతగ్గినదైనా ఉంటే తప్పకుండా వ్రాయండి. ఎవరో ప్రచురించడం ఎందుకు? మీరే ఆ పనికి పూనుకోరాదా!

సత్యదేవ్, సికింద్రాబాదు

[illegible] కోసం వచ్చినట్టుంది. నేను [illegible] కోరుకుంటున్నాను...

[illegible] తాటాకుమంటలాంటిది. ఎక్కువ [illegible]. ఎక్కువకాలం నిలవనూ నిలవదు.

కె. ఎస్. ఆర్. పి, లేజెండ్ల

నేను నాలుగు పాటలు రచించాను. ఏదైనా సినిమాలోకి పనికివచ్చేట్టున్నాయి. వాటిని రికమెండ్...

నా రికమెండేషనెందుకు? ఏ వెండితెరలోనో వేయించండి....

ఒక సోదరుడు, చీరాల

[illegible] ప్రశ్నకు 'ఆధునిక సన్యాసి కూడా [illegible]' అనే పదాలకు విపులంగా జవాబు వ్రాయగలిగితే [illegible] పత్రికద్వారా.

[illegible]

[illegible] 'సన్యాసి కూడా' [illegible] లేదు. పేరు చెప్పని పిరికి పౌరుడా!

పి. ఎస్, నైకిలూరు

ఇప్పటి పరిస్థితులనుబట్టి ఆడపిల్ల ఎటువంటి వ్యక్తిని భర్తగా ఎన్నుకోవాలి?

నాలుగు రాళ్ళు సంపాదించేవాణ్ణి. ఆడదంటే కొంచెమైనా గౌరవం కలవాణ్ణి.

పి. సి. హెచ్. ఎస్, భీమడోలు

స్త్రీని వివాహం ఆడునప్పుడు చదువుకా, అందానికా, గుణానికా, ధనానికా దేనికి ప్రాధాన్య మియవలెను ?

ఎందుకొచ్చిన బాధాయి! కట్నానికని తెలియకేనా ఈ ప్రశ్న అడుగుట!!

ఎస్. వి. ఎల్. ఎన్, నైకిలూరు

స్వతంత్ర పత్రికా సంపాదకత్వంవల్ల మీరు గడించిన అనుభవం ఏమిటి ?

పాఠకుల దూషణ భూషణ తిరస్కారాలను ఒకే రకంగా స్వీకరించడం, భయపడకుండా వ్రాయ కల్గడం చాలదా.

జి. కె. ఎమ్, పిఠాపురం

రామలక్ష్మిగారూ, మీరు ఎవరికి ప్రాధాన్యం యిస్తారు. మీ శ్రీవారికా? పిల్లలకా ?

నా అయినకే....తెలివి తక్కువ గృహిణులే భర్తల్ని వెనక ఉంచేసి పెట్టుతారు. మీకు తెలియదా?

జె. కె. వి, మన్ననూరు

అక్కా మీ అనురాగమిళిత కంఠంతో తమ్ముడూ అనిపించుకొనే భాగ్యం కల్పిస్తారా? ఆ అదృష్టం నాకుందా?

ఎందుకు లేదోయ్. ఇదిగో విను—తమ్ముడూ! చాలా?

వి. వి. ఎల్. ఆర్, కాకినాడ

మీరు చాలా సౌమ్యమూర్తులని....

నాలు నాలు గట్టిగా అనకండి. మా పిల్లలు వింటే యిబ్బంది. ఆ సౌమ్యం అంతా వాళ్ళకు కనబరచడం లేదంటారు.

ఆర్. జి. ఆర్, మొగలవల్లి

ఎవరైనా మాటలతో కాక చేతలతో చూపించరు.

[illegible] చేసి చూపించడం?

యస్. కె, కర్నూలు


[illegible] కలిసి కట్టుగా పనులు చేసుకుంటే కలతలు రావంటారా?


రావనేగా మొన్న ఆదర్శకుటుంబం పోషించింది!

ఎమ్. ఎల్. సి. హెచ్, కొత్తగూడెం

ఒకవేళ మీ ఇంటిమీదకు నక్సలైట్లు దాడిచేస్తే మీరేం చేసెదరు? నక్సలైట్లు అంటే అర్థం ఏమిటి?

ఏముంది దీపం వేసి దాహం కావాలా అని అడుగుతాను. దోచుకు పోలేని పుస్తక సంపద తప్పించి మాయింట్లో వేరేం లేదు. 'నక్సలైట్' తెలుసు గాని ఈ నక్సలైట్లకి అర్థం తెలియదు నాకు!





జీవన రోదనవలె వినిపిస్తున్నది కడలి ఘోష. సాగరగర్భంలోంచి పుట్టుకొస్తున్న అలలు మూలిగే ప్రపంచాన్ని ముంచి వేయాలన్నంత కసితో విజృంభిస్తున్నయి. చెలియలికట్ట నతిక్రమించలేక అవమానంతో తరోగమించి రెట్టింపైన ఆవేశంతో తిరిగి తీరాన్ని ఢీకొంటున్నయి. కడలి ఘోషతో నిమిత్తంలేని నగరం కళ్లు మూస్తున్నది. రాత్రి పదకొండు గంటలు. నగరానికి కొంచెం దూరంలో బ్రతుకులోని నైరాశ్యానికి, విహ్వలంగా నిర్లిప్తతనూ, నిస్పృహనూ నింపుకున్నట్లు నిలిచివుంది వర్కింగ్ వుమెన్స హాస్టలు. అప్పటికి గంట క్రితం వరకూ అర్థంలేని సందడితో, జీవంలేని కేరింతలతో అక్కడ ఒక వర్గపు జీవులు వూపిరి పీలుస్తున్నారని తెలిపిన ఆ హాస్టలు సద్దుమణిగి నిద్రపోతోంది. భర్తల కౌగిళ్ళలో దాంపత్య సుఖాన్నీ, పొత్తిళ్ళ పాపలతో మాతృత్వపు మధురానుభూతులనూ అనుభవిస్తూ వుండవలసిన ఆ తరుణంలో, నాగరికత పన్నిన సాలెగూటిలో చిక్కుకుపోయిన అభాగినులు నక్షత్రంలాంటి హాస్టలులో గమ్యం ఎరుగని కాందిశీకులవలె నిద్రపోతున్నారు.

ఆ సాలెగూడులో కోరివచ్చి తగుల్కొనక పోయినా విధిచే విసరివేయబడిన సుజాతకు మాత్రం ఆ రాత్రి కళ్ళు మూతలు పడలేదు, ఆలోచిస్తోంది. ఆలోచించినకొద్దీ అటూ ఇటూ పొర్లుతున్నదే కాని ఎటూ తేల్చుకోలేక పోతున్నది.

కొంతకాలంగా ఏ సమస్య అయితే ఎదురు కాకూడదని అనుకుంటూనే, మన

కుర్చీలో ఒకమూల దాన్నే కోరుకుంటూ, భయపడుతూ వచ్చిందో అదే ఈనాడు రూపుదాల్చి ఆమెకు నిద్రపట్టకుండా చేస్తున్నది.

పరిష్కారంకోసం మంచంమీద పూరికే పొర్లడం తప్ప ఏమీ చేయలేక అలసిపోయి నిస్పృహాయంగా కళ్ళు మూసుకుంది సుజాత.

తడిసిన తలదిండు చెంపకు చల్లగా తగలడంతో కళ్ళు తెరిచింది. కిటికీ గుండా జోరుగా వాన జల్లు పడుతున్నది. నిర్మలంగావున్న ఆకాశంలో మబ్బులు ఎప్పుడు కమ్ముకున్నాయో, గంభవృష్టి ప్రారంభమై ఎంతసేపయిందో ఆమె తెలుసుకోలేక పోయింది. లేచివెళ్ళి కిటికీ తలుపులు మూసింది. తళుక్కున మెరిసి ఫెళఫెళ ఉరిమింది ఆకాశం. గిరుక్కున భయంతో వెనుదిరిగి మంచంమీద వాలి పోయింది సుజాత.

దూరంగా ఎక్కడో పిడుగు పడింది!

పదేళ్ళనాడు సుజాత జీవితంలోకూడా పడింది పిడుగు.

* * *

జీవితంలో తనకిక లభ్యం కాదనుకున్న అదృష్టం కోరివచ్చి తనముందు నిలిచి నప్పుడు ఆనందంతో నోట మాటరాక ఉబ్బితబ్బిబ్బయింది సుజాత. అప్పుడామెకు పదహారేళ్ళు.

'నీ కిష్టమైతే నిన్ను వివాహం చేసుకుంటాను. ఏమంటావు సుజాతా?' అని కుండ బద్దలు కొట్టినట్లు నిలవేసి అతడు అడిగినప్పుడు ఆమె ఒళ్ళు జలదరించింది.

అనాథ బాలికల స్థితిగతులు తెలుసుకోవాలనిక్కడ ఆశ్రమానికివచ్చిన పరిశీలక బృందంలోని మధురమూర్తితో ఆమెకు పరిచయం కావడం, అది నెల తిరక్కుండానే గాఢానురాగంగామారి అతనిచేత అలా అడిగించడం అంతా విచిత్రంగా జరిగి పోయింది. తన మెళ్ళో మంగళసూత్రం కడుతున్న మధుమూర్తి ఆమెకు మధుమూర్తిగా కనిపించలేదు. దేవుడికన్న గొప్పవాడయిన వ్యక్తిగానే కనిపించాడామె కళ్ళకు.

ఆ మొదటిరాత్రి తనముందు నిలబడ్డ ఆ మహోన్నతమూర్తి పాదాలకు మోక రిల్లింది సుజాత. కళ్ళనుండి రెండు నులివెచ్చని బిందువులురాలి అతని పాదాల మీద పడినయి. ఆమె భుజాలమీద చేతులు వేసి ఆప్యాయంగా లేవనెత్తాడు మధు మూర్తి. పసిపాపచేసే అమాయికపు చేష్టను చూచి నవ్వినట్లు నిర్మలంగా నవ్వేడు.

'సుజాతా! నువ్వనుకుంటున్నంత గొప్ప కార్యమేమీ చెయ్యలేదు నేను. ఏదో పెద్ద త్యాగం చేశాననీ, ఉద్ధరించాననీ పిచ్చి పిచ్చి సెంటిమెంట్లు పెంచుకుని నన్నొక ప్రత్యేక దృష్టితో చూడటం మాత్రం అలవాటు చేసుకోకు. అది మన ఆత్మీయతకు అడ్డు రాగలదు' తనేం మాట్లాడ గలదు. తన్మయురాలై అతని కౌగిలిలో కరిగిపోవడం తప్ప.

తిరుచినాపల్లిలోని ఒక పెద్ద కంపెనీ నుండి పిలుపు వచ్చింది మధుమూర్తికి రెండు రోజుల్లోవచ్చి ఉద్యోగంలో చేరమని.

'సుజాత నీకొక మంచి వార్త' అని అతడా విషయం సంతోషంగా చెప్పినప్పుడు ఆమెకది మంచి వార్తగా వినిపించలేదు. వారం తిరక్కుండానే మధుమూర్తిని వదలి వుండవలసిన పరిస్థితికి ఆమె మనసులో బాధపడింది. అక్కడ ఇల్లూ అదీ ఏర్పాటు చేసుకుని తొందరలోనే వచ్చి తీసుకు వెళతా నని చెప్పి బయలుదేరాడు మధుమూర్తి.

ఆ తరువాత...ఊహించలేక పోయింది సుజాత.

* * *

ఆకాశం భీకరంగా ఉరిమింది. కళ్ళు చిట్లిపోయేటట్లు కిటికీలోంచి దూసుకు వచ్చిందొక మెరుపు. సడ్డిగా వెలుగుతున్న లైటు ఆరిపోయింది. హాస్టలు భవన మంతా చీకటితో నిండిపోయింది.

సుజాత మళ్ళీ పుట్టింది. అవును... వారం రోజులు మాత్రమే జీవించిన తను అంతరించి మళ్ళీ పుట్టింది. దేవుడు... మధుమూర్తి...మొదటిరాత్రి...అంతా కల. వరమిచ్చిన దేవుడే వరాన్ని తిరిగి పుచ్చు కుని మాయమైనాడు... తను విగత భర్తృక కాదు. తనకసలు వివాహమే కాలేదు. అనాథ తను శరణాలయం తన ఆశ్రయం— ఈ మానసిక పరిణామం సుజాతలో బలంగా పనిచేసింది. ఆమె గతాన్నిమరిచి పోయింది. మరిచిపోయినట్లు అంతరాంత రాల్లో దృఢంగా నమ్మింది.

ఆగిపోయిన చదువును పూర్తిచేసింది. ఉద్యోగం సంపాదించింది. ఒక రకమైన తనకుమాత్రమే పరిమితమైన జీవితాన్ని అలవాటు చేసుకుంది. తన గతంగురించి ఆ నగరంలో ఎవరికీ తెలియదు. అందరికీ తను అవివాహిత.

'ఎప్పుడు పెళ్ళిచేసుకుంటావు?' అని ఎవరైనా అడిగినప్పుడు చిన్నగా నవ్వి మాత్రం ఊరుకుంటుంది. 'సంఘాన్ని వంచించాలన్నది తన ఉద్దేశం కాదు. ఆమాటకొస్తే సంఘమే తరతరాలుగా తన లాటి వాళ్ళను వంచిస్తూ వచ్చింది. ఈనాటికైనా తన స్థితిలోని స్త్రీపట్ల సంఘం ప్రవర్తన పూర్తిగా మారలేదు. ఎవరిమీద తెలియని తనకసిని, ద్వేషాన్ని — దాచుకోలేని ఆవేదనను కడిగేసుకోవడానికి తనకు కనిపించిన మార్గం —గతాన్ని విస్మరించడం—లో ఉపశమనాన్ని ఒకింత శాంతిని పొందగలుగుతున్నది తను.

వర్షంజోరు తగ్గింది. ఉరుముల శబ్దంమాత్రం నిలిచి నిలిచి వినిపిస్తున్నది. లేతగా మెరుపులు మెరుస్తున్నవి హాస్టల్లో హఠాత్తుగా గుడ్డిదీపాలు వెలిగినయ్.

ఆ సాయంత్రం జరిగిన సంఘటన మరిచి పోయిందనుకున్న గతాన్ని గుర్తుకుతెచ్చింది సుజాతకు.

'సుజాత నిన్నొకటి అడగాలనుకుంటు న్నాను. నన్ను వివాహం చేసుకోవడం నీ కిష్టమేనా?' అని తన కళ్ళల్లోకి సూటిగాచూస్తూ మహేశ్ అడిగినప్పుడు అనుకోకుండా సముద్రంవేపు చూస్తున్న తను ఉలిక్కిపడింది. తనకు ఎన్నడూ రాదనుకున్న సమస్య తనముందు నిలబడి సవాలుచేసినట్లయింది. తనముఖం వివర్ణం కావడం గమనించిన మహేశ్ 'తొందరగంలేదు బాగా ఆలోచించుకొని నీ అభిప్రాయం చెప్పు' అంటూ లేచాడు.

ఆర్నెల్లక్రితం హైదరాబాదు బ్రాంచి నుంచి బదిలీపై తను పనిచేస్తున్న డిపార్టుమెంటుకి జూనియర్ ఆఫీసరుగా వచ్చిచేరిన మహేశ్ తనతో స్నేహం కొన సాగించాడు. కాదనలేకపోయింది. తెలియ కుండానే అతనికి దగ్గరవుతూ వచ్చింది. అయినా లోపల భయం పీకుతూనే వుంది. రాదనుకున్న విషమసమస్య వచ్చినంత

దిద్దాడు. ఇంతకాలం తన మానసికపు అట్టడుగుపొరల్లో అణగారివున్న ఒకచేదు నిజం బయటపడే సమయం ఆసన్నమైంది. ఏం చెయ్యాలి తనిప్పుడు? తను భర్తృవిహీన అన్న విషయాన్ని అతనిముందు బయటపెట్టడం ఎట్లా? అతనేమనుకుంటాడు? ఇంతకాలం తను అవివాహితగా నటించడంలోగల ఆంతర్యాన్ని వంచనగా అంచనా వేయడూ? కాదని అతనికి అర్థమయేలా ఎలా చెప్తుంది?

మరిచిపోగలిగిందనుకున్న గతాన్ని తను నిజంగా మరువలేదు. ఇన్నాళ్లూ తన గుండెల్లో మంటలు రేగుతూనే వున్నాయి. ఈనాడు ఆ మంటలు బయటపడి దహించి వేస్తున్నాయి. ఆ మంటల్లోపడి తనతో బాటు అతడు కూడా దగ్ధం కాకూడదు. లేచివెళ్లి టేబిల్ముందు కూర్చుని లైటు స్విచ్చి నొక్కింది సుజాత.

తెల్లవారుతూండగా ఉత్తరం పూర్తయింది. రాసినదాన్ని ఒకసారి చదువుకోవడానికి ధైర్యం చాల్లేదు ఆమెకు. నిప్పులాంటి నిజాన్ని దాచుకున్న ఆ ఉత్తరం సెగలు చిమ్ముతున్నట్లనిపించింది. రెండురోజుల సెలవు చీటితో బాటు ఉత్తరాన్ని పోస్టుచేసి భారంగా తిరిగి వచ్చి మంచంమీద వాలిపోయింది సుజాత.

అలలు

మరుసటిరోజు సాయంత్రం వర్కింగ్ వుమెన్సు హాస్టలుముందు టాక్సీ ఆగింది. టాక్సీ దిగివస్తున్న మహేశ్‌ని శిలా ప్రతిమలా చూస్తూ నిలబడింది సుజాత.

మరో అర్ధగంటకి ఇద్దరూ సముద్రం ఒడ్డున ఇసుకలో నడుస్తున్నారు. మంత్రముగ్ధలా అతణ్ణి అనుసరిస్తున్నది సుజాత. అలలకు కొంచెం దూరంగా ఒకచోట కూర్చున్నారు.

'సుజాతా' అన్నాడు మహేశ్.

విసురుగా వచ్చిన ఒక కెరటం సుజాత చీర అంచును తడిపి వెళ్లిపోయింది. అలలకేసి చూస్తూ మాట్లాడలేదు ఆమె.

'మాట్లాడవూ సుజాతా?' ఎంతో మృదువుగా, నిర్మలంగావుంది అతని కంఠస్వరం.

ఆమె ఇంకా అటుకేసి చూస్తూనే వుంది.

'నీ వుత్తరం చేరింది.'

అయోమయంగా అతని ముఖంలోకి చూసింది సుజాత. చల్లగా వీచింది కడలి గాలి. మెల్లగా చెప్పసాగాడు మహేశ్—

'ఆ రైలు ప్రమాదం జరిగినప్పుడు నేనూ మధుమూర్తీ ఒకే పెట్టెలో ప్రయాణం చేస్తున్నాం. ఇద్దరం చిన్ననాటి స్నేహితులం. నీకు గుర్తులేక పోవచ్చు; మీ పెళ్లికి వచ్చిన కొద్దిమంది అతిథుల్లో నేనూ ఒకణ్ణి.'

అలల శబ్దం వినిపించడం మానేసింది సుజాతకు. మరో లోకంలో ఎవరిమాటలో వింటున్నట్టు విస్తుపోయి వింటూ కూర్చున్నది.

'రైలు ప్రమాదం జరిగిన తరువాత స్పృహవచ్చి కళ్లు తెరిచేసరికి ఇద్దరం ఆసుపత్రిలో ఒకే వార్డులో పక్కపక్కనే పడివున్నాము. కాని పరిస్థితులు మాత్రం వేరు. కొన్ని బలమైన గాయాలతో నేనూ, అంతిమ ఘడియల్లో అతనూ. మధుమూర్తి కోరికపైన నర్సు నా మంచాన్ని అతనికి దగ్గరగా జరిపింది. ఆ సమయంలో నేనక్కడ వున్నందుకు తనకెంతో సంతోషంగా వుందన్నాడు మధుమూర్తి.

'సుజాతను మళ్ళీ అనాథగా చేసి పోతున్నానన్న విచారం లేదు. సుజాత జీవితం అన్యాయం కాకూడదు. నీ చేతనైనంత సహాయం...' అంటూ ఆ పైన మాట్లాడలేకపోయాడు. అవే అతని చివరి మాటలుగా మిగిలిపోయినవి.

'కొద్ది రోజులకు ఆసుపత్రినుండి బయటపడి వచ్చాను. కాని సమయం మించిపోయింది. నీ జాడ తెలియలేదు. ఎక్కడికి వెళ్ళిందీ తెలియదన్నారు.


'ఆ తరువాత పెళ్ళి చేసుకున్నాను. సంవత్సరం తిరక్కుండానే ఆమె ఎవరితోనో లేచిపోయింది.

'ఆఫీసులో చేరినరోజు నిన్ను చూసి ఆశ్చర్యపోయాను. ఎందుకో నువ్వు కొంత మారినా అమ్మాయిలాగానే నీ కళ్ళను బట్టి నిన్ను పోల్చుకోగలిగాను.'

పెద్ద అల ఒకటి ఇద్దరి కాళ్ళమీద పడింది.

అతణ్ణి ఏదో అడగబోయింది సుజాత.

'ఉండు నన్ను చెప్పనీ. అప్పుడు ఈ విషయాలన్నీ నీకు చెప్పలేదు. గతాన్ని నీకు గుర్తు చేయకూడదనుకున్నాను అంతే కాదు. నేనేదో బాధ్యత కోసమో, స్నేహితుడికిచ్చిన మాటకోసమో నిన్నుద్ధరిస్తున్నట్టు, నీ వనుకుంటావని నేననుకున్నాను. గతంతో నిమిత్తం లేకుండా నిస్సంశయంగా, నిర్మల చిత్తంతో మనిద్దరం ఒకటవ్వాలన్నది నా వుద్దేశం. నువ్వు వుత్తరం వ్రాసి నాకు



తెలిసిన నీ గతాన్ని గుర్తుచేసి వుండక పోతే నా గతాన్ని కూడా నేను నీకు తెలిపివుండే వాడినికాదు. ఇంకా సంతోషించే వాడిని. జరిగిందాక పీడ కలగా భ్రమించేసుకుని నూతన జీవితం ప్రారంభించాలని ప్రయత్నించాను నీలాగే కాని ఈ నాడు మన ప్రయత్నం విఫలమయింది నాకు తెలియదనుకుని నీ గతాన్ని నాకు విప్పి చెప్పావు. నీకు తెలియక పోయినా గతాన్ని నెమరు వేసుకున్నాను నేను.

సుజాతా! జీవితంలో మనతో నిమిత్తం లేకుండా జరిగే కొన్ని చేదు సంఘటనలను నెమరు వేసుకుంటూ, బ్రతికి వున్నంతకాలం బాధపడుతూ జీవితాన్ని వ్యర్థం చేసుకోవటం అవివేకంగా భావిస్తాను నేను' చెప్పడం ఆపి దీర్ఘంగా వూపిరి పీల్చి వదిలాడు మహేశ్.

అలలకేసి చూసింది సుజాత. ఒకదాని వెంబడి ఒకటి నిర్విరామంగా వస్తూనే వున్నయ్. ఒడ్డుకు తగిలి ఒక్కొక్క కెరటం విరిగిపోతూనే వుంది. కాని అలలు పుట్టడం ఆగిపోలేదు పోటీ పడుతూ. వువ్వెత్తుగా లేచి పడుతూ లేస్తూ, కేరింతలలో అలజడితో, సందడితో ఆగి పోకుండా వస్తూనే వున్నయ్ అలలు.

'నాకు నీళ్ళలో నిలబడాలని వుంది' అన్నది సుజాత

వింతగా చూశాడు మహేశ్.

'మీరూ రండి' అన్నది. ఆమె ప్రవర్తన కొత్తగా అనిపించింది అతనికి మాట్లాడకుండా ఆమె వెంబడి లేచాడు

అతని చేయిపుచ్చుకుని ముందుకు నడిచింది. ఒక పెద్దకెరటంవచ్చి వాళ్ళిద్దరినీ మోకాళ్ళదాకా తడిపింది.

'ఇకరండి వెళ్దాం' అన్నది సుజాత.

దూరంగా చీకటిలో కదిలే ఓడలకు దారి చూపుతూ కాంతిని వెదజల్లుతున్నది లైట్‌హౌస్. ఇద్దరూ ఒకరినొకరు అనుకుని ఆ తడి ఇసుకలో తిన్నగా అటుకేసి నడుస్తున్నారు.

వారి అడుగుజాడలను చెరిపి వేయడానికి ఇష్టంలేనట్లు అలలువెనక్కి జారుకుంటున్నయి. ●

నాగపంచమి

నాగపూజ మనదేశంలో అతి ప్రాచీన కాలంనుంచీ ఉన్నది. దక్షిణదేశంలో దీని వ్యాప్తి విస్తారమైనది. సంవత్సరంలో చాలాసార్లు దీని జరుపుతున్నట్లు ప్రతి శిల్పాలవల్ల బోధపడుతున్నది. సాధారణంగా నెలలోని శుద్ధపక్షంలో — కొన్నినెలల్లో చవితినాడు, కొన్నినెలల్లో పంచమినాడు నాగపూజ జరుగుతుంది. ముఖ్యమైనవి మాత్రం శ్రావణ శుద్ధంలో జరిగే నాగపంచమి వ్రతం, కార్తీక శుద్ధంలో జరిగే నాగుల చవితి ముఖ్యమైనవి. ఈ రెండూ దక్షిణదేశంలో ప్రసిద్ధమైనవి. ఉత్తరాదిని ఉన్నవారికి నాగపంచమీ వ్రతమే ముఖ్యమైనది!

తిథి నియమం లేకుండా కూడా అభీష్ట ఫలసిద్ధికోసం నాగపూజ చెయ్యడం వున్నది. రామేశ్వర యాత్రకు వెళ్ళేవారు సంతాన సిద్ధికోసం నాగప్రతిష్ఠను చెయ్యడం చాలా కాలంనుంచీ ఆచారంగా ఉన్నది.

నాగపంచమినాడు జరుపవలసిన విధులను గురించి హేమాద్రి, స్కాందపురాణంలోని ప్రభాఖండంనుంచి ఇలా ఉదాహరించాడు—

'శ్రావణే మాసి పంచమ్యాం
శుక్లపక్షేతు పార్వతి।
ద్వారస్యోభయతో లేఖ్యా
గోమయేన విషోల్బణాః

....

పూజయేద్వి ధివద్వీర
లాజైః పంచామృతైస్సహ,'


శ్రావణమాసంలో శుద్ధపక్ష పంచమినాడు ద్వారాలకు రెండువైపులా గోమయంతో సర్పాల చిత్రాలను వ్రాసి పూజించాలనీ, పేలాలనూ, పంచామృతాలనూ నైవేద్యం పెట్టాలనీ దీని అభిప్రాయం!

నాగపంచమినాడు ప్రాతఃకాలంలోనే స్నానం చేసి, సర్పవిగ్రహాలను పూజించి, పాలు, కొబ్బెర, పాయసం మున్నగువాటిని నైవేద్యం పెడతారు. తర్వాత పుట్టదగ్గరకు పోయి, వాటికి పూజచేసి, పుట్టలో పాలుపోస్తారు. పుట్టకు ప్రదక్షిణ నమస్కారాలు చేస్తారు. గ్రామాల్లో వేపచెట్టు మూలంలోగాని, రావిచెట్టు మొదలులోగాని వుండే నాగవిగ్రహాలకు ఈనాడు పూజలు జరుగుతాయి. ఈవిధంగా పూజలు చేస్తే నాగులవల్ల తమకు ఏట్టి ఆపాయాలూ కలగవని మనవారి విశ్వాసం!

నాగపంచమిని గురించిన కథలు కొన్ని ప్రచారంలో ఉన్నవి. వాటిలో రెండిటిని గూర్చి తెలుసుకుందాం.

ఒక కథ ఏమిటంటే— శ్రావణశుద్ధ పంచమినాడు ఒక కర్షకుడు పొలం దున్నుతూవుండగా, అతని నాగేటికర్రు ఒక బొరియలో దిగబడిపోయింది. ఆ దెబ్బకి అందులో వుంటున్న పాముపిల్లలు చచ్చిపోయాయి. తల్లినాగు వచ్చి చూసేసరికి పిల్లలన్నీ చచ్చివున్నాయి. కాపు నాగేటికర్రు రక్తంమరకలతో నిండివుంది. సంగతి గ్రహించి, అది కోపం పట్టలేక ఆ కర్షకుడి యింటికివెళ్ళి కుటుంబం అందర్నీ కరిచి చంపివేసింది. ఇంకా కసి తీరక —పొరుగూరులో వున్న ఆ కాపు కుమార్తెను చంపడానికి వెళ్ళింది. వెళ్ళేసరికి ఆమె నాగరాజైన ఆదిశేషుని పూజచేస్తూ ధ్యాననిమగ్న అయి ఉన్నది. అలాటప్పుడు కరవడం భావ్యంకాదని నాగుపాము పూజ పూర్తి అయేవరకూ నిరీక్షించవలసి వచ్చింది. ఈలోగా అది, నైవేద్యానికి వుంచిన పాలుత్రాగి, పేలాలను భక్షించింది. దానికోపం దీనితో శాంతించింది. కాపుకుమార్తె కన్నులు తెరిచి చూచేటప్పటికి నాగుపాము కనబడింది. అది తాను కర్షకుని కుటుంబాన్ని చంపివేసినట్లు చెప్పింది. ఆ అమ్మాయి చాలా దుఃఖించి, వారినందర్నీ బతికించాలని ఆ నాగునే ప్రార్థించింది. నాగుపాము కరుణించి ఆమెకు అమృతాన్ని ఇచ్చింది. ఆమె పరుగెత్తుకుంటూ పుట్టినింటికి పోయి, మరణించిన వారినోళ్ళలో అమృతాన్ని చిలికించగా—అందరూ బ్రతికారు! అప్పటినుంచీ శ్రావణ శుద్ధ పంచమినాడు పొలాలు దున్నడం, కూరగాయలు తరగడం, వంటలూ వార్పులూ చెయ్యడం కూడదని నిషేధించబడింది. నాగులకు పాలే నైవేద్యం పెట్టాలి.

మరోకథ ఏమంటే — ఒక బ్రాహ్మణునికి ఏడుగురు కొడుకులు ఏడుగురికీ పెళ్ళిళ్ళయాయి. అందరు కోడళ్ళకీ పుట్టింటివారూ, బంధువులూ ఉన్నారు కాని కడసాగి కోడలికి 'నా' అన్న వాళ్ళెవ్వరూ లేరు. ఒకసారి మిగిలిన కోడళ్ళం



దరూ పుట్టిళ్ళకు వెళ్ళారు అలాటి అవకాశంలేని కడగొట్టుకోడలు విచారంతో కుమిలిపోయింది ఆమె నాగరాజు భక్తురాలు ఆయన ఆమెపై దయచూపి, ఒక దూరపుబంధువు వేషంలోవచ్చి, తనతో ఆమెను పంపించాలని బ్రాహ్మణ్ణి కోరాడు కొన్నాళ్ళయినా చాకిరీ తప్పుతుందని తలచి, ఆ కోడలూ, అతడు తన మేనమామ అని చెప్పింది నాగరాజు ఆమెను నాగలోకంలోకి తీసుకు వెళ్ళి కొన్నాళ్ళక్కడ ఉంచాడు ఆమెను ఎవ్వరూ కరవకూడదని గట్టిగా అందరికీ ఆజ్ఞ యిచ్చాడు

ఒకనాడు ఆ అమ్మాయి బరువైన యిత్తడి దీపపు సెమ్మె పెస్తూవుండగా కాళ్ళలో కొన్ని పాముపిల్లలు పడ్డాయి ఆమె భయపడగా, చేతిలోంచి సెమ్మె జారి, ఆ పిల్లలపై పడింది కొన్నిటి తోకలు తెగిపోయాయి; కొన్నిటికి దెబ్బలు తగిలాయి పాములకు కోపం వచ్చినా, రాజాజ్ఞవల్ల ఏమీ చెయ్యలేక పోయాయి

కొన్నాళ్ళయాక నాగరాజు ఆమెను అత్తవారింటికి పంపివేశాడు తోకలు తెగిన పాములు కోపంతో కసి తీర్చుకోడానికి ఆమె వున్న యింటికివచ్చాయి వాడు శ్రావణశుద్ధ పంచమి! ఆమె నాగపూజచేసి, తన మూలంగా తోకలుతెగిన నాగులను రక్షించాలని భగవంతుణ్ణి ప్రార్థించింది చాటునవున్న నాగులు ఆ మాటలు విని శాంతించి తమ పెద్దతలంపు మాని అక్కడే గిన్నెలోవున్న పాలుతాగి ఆ గిన్నెలో ఒక రత్నహారాన్ని విడిచిపెట్టి వెనక్కుపోయాయి!

తాను చెప్పినమాట విననందున నాగమాత అయిన క్రద్రువ, తన కొడుకులు జనమేజయుడు సర్పయాగంలో నశించాలని శపించినది! నాగులు చాలా విచారంలో మునిగివుండగా, బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై 'శ్రావణ శుద్ధ పంచమినాడు సర్పయాగం నిలిచిపోతుంది అప్పుడు మీకు ఆనందం కలుగుతుంది' అని చెప్పి వారి విచారాన్ని పోగొట్టారు

వైష్ణవ సంప్రదాయానికి చెందినవారు నాగపంచమినే గరుడపంచమి అని అంటారు ఇది గరుడ పురాణంలో పేర్కొనబడి ఉన్నది.

—బు. వేం. ర.

ఆంధ్రసచిత్రవారపత్రిక

1969 దీపావళి కథల పోటీ

ఎప్పటివలెనే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించబోతున్నదని తెలపడానికి సంతోషిస్తున్నాము రచయితలందరూ ఎప్పటి వలెనే మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము

మొదటి బహుమతి రు. 2300

రెండవ బహుమతి రు. 1600

మూడవ బహుమతి రు. 550

నిబంధనలు

1 కథలు ఇంతకిముందు అచ్చుఅవని స్వంత రచనలై ఉండాలి ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనేనని, దేనికీ అనువాదంకానీ, అనుసరణకానీ కాదని హామీ రాసి పంపాలి ఈ హామీలు వేరేకాగితం మీద కాకుండా కథ వ్రాతప్రతి మీదనే రాసి ఉండాలి

2 కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి

3 వ్రాతప్రతి మీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి కాగితానికి ఒకవైపు మాత్రమే సిరాతో రాయాలి రచయితపేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతి మీద స్పష్టంగా రాయాలి రచనలు 12 అరఠావు (ఎక్సర్సైజు నోట్‌బుక్ పేజీకి రెండు రెట్లు) పేజీలకు మించరాదు

4 కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1'కి పంపాలి

5 పోటీ గడువు తేదీ 30—8—69 ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము

6 పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచికగా' వెలువడే 7—11—69 తేదీ గల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము

7 పోటీ తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకుడిదే ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపడానికి వీలులేదు


8 వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడానికి సాధ్యం కాదు పోటీలో పాల్గొనేవారు తమ రచనలతో తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంపనవసరం లేదు

9 పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము

పరివిష్టం

సీరియల్

శిఖా వెంకటరమణ



జరిగిన కథ

రాజశేఖరం, గిరిధర్ ఇద్దరూ చిన్నప్పటి నుంచి సన్నిహితంగా వుండేవారు వారి కుటుంబాలు కూడా చాలా అన్యోన్యంగా వుండేవి అకస్మాత్తుగా రాజశేఖరం వూరు విడిచి కోనసీమకి వెళ్లవలసి వస్తుంది రాజశేఖరం కూతురు జయ. గిరిధర్ కొడుకు సాంబశివం (సాంబు) సాంబశివాన్ని విడిచిపెట్టి వెళ్లడమంటే జయకి దుఃఖం ముంచుకొస్తుంది. తప్పనిసరిగా విడిపోవలసి వస్తుంది. జయ మేనమామ కొడుకు కాళిదాసు. చదువుల కోసం మద్రాసుకి వస్తారు అక్కడ జయకి సాంబు కనిపిస్తాడు. సాంబు జయని గుర్తుపడతాడుగాని, జయ సాంబుని ఎరగనంటుంది.

3

సాంబశివం రూమ్ చేరుకున్నాక నెమ్మదిగా మంచంమీదికి వొరిగిపోయేడు. అతని మనసునిండా జయరూపం ఆక్రమించి అతన్ని మరీ క్షోభ పెడుతోంది. కాళిదాసు వస్తూనే సాంబశివం వొంటిమీద చేయివేసి ఖంగారుగా 'అదేమిట్రా సాంబా యిదేం జ్వరం? యిప్పటివరకూ బాగానే వున్నావుకదా' అని అడిగాడు.

సాంబశివం గోడవైపునుంచి కాళిదాసు వైపుతిరిగి వ్యర్థంగా నవ్వుతూ 'ప్రేమ జ్వరం', అన్నాడు.

[illegible] లొక్కున్నాడు. అప్పటికే సాంబశివం మొహం యెర్రబడిపోయి కళ్లు రక్తాన్ని చిందిస్తున్నాయి. పోటి పురుషుడి ముందు బలహీనతని బయటపెట్టేసు కున్నందుకు సాంబశివం సిగ్గుపడలేదు చాలాకాలంగా అతను యెదురు చూస్తున్న నిర్భాగ్యపు క్షణం యింత హీనంగా జారిపోతుందనుకోలేదు జయ కనిపిస్తుంది. తనని ఆరాధిస్తున్న మనిషి తనని చూసిన మరుక్షణంలో యేదో అయిపోతుందనుకున్నాడు. అటువంటిది 'క్షమించండి. మీరు నాకు గుర్తుకు రావడంలేదు' అనగానే అతని గుండెల్లో బరిసె దిగేసినట్లె అనిపించిందది.

'నువ్వు యిప్పటివరకూ యిక్కడే వున్నావుకద (అంతలోనే యెక్కడికి వెళ్లి వచ్చేవు. యేం జరిగింది? యింతజ్వరం', కాళిదాసు బాధగా అడిగేడు.

'జయ నాకు ముందే తెలుసును కాళిదాసూ. కానీ...' కాళిదాసు కనుబొమ్మలు ముడిపడి పోయేయి: 'యేమిటి నువ్వనేది. జయ నీకు తెలుసునా. అదెలా ?'

'ఒకప్పుడు మేము సికింద్రాబాద్‌లో వుండేవాళ్లం.'

కాళిదాసు క్షణం ఆలోచించి అడిగేడు: 'అంటే ఆ సాంబశివాని [illegible]'

'నీకెలా తెలుసును ?'

'అప్పట్లో జయ నీకోసం యేడవని క్షణం లేదు జయ చాలా చిన్న పిల్ల. బహుశా మరిచిపోయి వుంటుంది. అందరికీ చిన్నతనం గుర్తుంటుందనే రూల్ లేదుకద'

'మళ్లీ జయని కలుసుకున్నాను కాళిదాసూ. అసలు గుర్తు లేదంటున్నది తను'

'అయితే నష్టం యేమీ లేదు కదరా సాంబా. నువ్వు వట్టి పిచ్చివాడిలా వున్నావు. ఆడది, ఆఫ్టరాల్ ఆపిల్ల నిన్ను గుర్తుపట్టకపోతే నువ్విలా ఢీలాపడి పోవాలా ?'

సాంబశివం పరీక్షగా చూశాడు కాళిదాసుని. అతని మొహంలో యెటువంటి భావమూ వ్యక్తం కావడంలేదు—కాళిదాసు ఈ విషయాన్ని చాలా తేలికగా తీసుకున్నాడు. సాంబశివం బాధ అతనికి తమాషాగా కనిపించిందది. చూస్తూంటే క్రమంగా జాలితో నిండిపోయిందతని మనసు 'నన్ను గుర్తు చేయమంటావా పోనీ', కాళిదాసే అడిగాడు.

సాంబశివం క్షణం మాట్లాడలేకపోయేడు: 'నన్ను వేళాకోళం చేస్తున్నావేమిటి కాళిదాసూ', అని అడిగేడు.

*

పెలవలు యిచ్చేముందు బీచ్‌దగ్గర ఒక సాయంత్రం జయ యిసుకలో కూర్చుని ఆలోచిస్తోంది. సాంబశివం వుద్దేశ్యపూర్వకంగానే అక్కడికివచ్చి జయని దూరం నుంచే చూసి విష్ చేశాడు. జయ నవ్వుతూ 'రండి, కూర్చోండి', అంది.

సాంబశివం యిసుకలో జయకి కొంచెం దూరంలో కూర్చున్నాడు.

'సెలవలిచ్చేశారు. సారీ. యిచ్చేస్తున్నారు. మీరు వూరికి వెడతారా.' జయ అడిగింది.

సాంబశివం అలవాట్ల యిసుకలో బొమ్మలు గీస్తూండిపోయేడు చాలాసేపు.

'చెప్పేరు కాదు'

'వూరికి వెళ్ళాలి. నాన్నగారికి వొంట్లో బాగుండడం లేదని కబురుపంపేరు. జయా ఒక విషయం అడగనా'

'అడగండి దానిదేం వుంది ?'

'నిజంగా నేను గుర్తుకు రావడంలేదా నీకు'

జయ అతనివైపు జాలిగా చూసింది. 'అవును. అబద్ధం కాదు. నిజమే చెబుతున్నాను నేను. మీరు అసలు గుర్తుకు రావడం లేదు'.

'ఎఖినేటిపల్లి వెళ్ళేముందు యెక్కడ వుండేవారో జ్ఞాపకం తెచ్చుకో ప్లీజ్.'

జయ ఆలోచిస్తూ అన్నది. 'అది గుర్తు వుంది. స్టేషన్‌కి కొన్ని సందులు తిరిగితే అక్కడ మేడమీద...'

'అయితే ఆ మేడకి యెదురుగా మరో మేడ గుర్తుకువస్తుంది బహుశా.'

'లేదు. అసలా మేడ అయినా కలని బలవంతంగా గుర్తుకు తెచ్చుకుంటున్నట్లు లీలగా కనిపిస్తోంది. అంతకుమించి నాకేమీ జ్ఞాపకం లేదు.'

సాంబశివం మాట్లాడలేదు ఆ విషయాన్ని గురించి. 'పోనీ జయా. నిన్ను ఆరాధించే నా పాత జ్ఞాపకాలని నేను మరచిపోలేను. నిన్ను మరి బలవంతంచేయను.

'నా చిన్నతనం అది. నా నేస్తం జయ, మేమిద్దరం కలిపి దిట్టమైన బాల్యాన్ని నిర్మించాం. సుఖంగా ఆ బాల్యపు సోపానాలు దాటి అవలీలగా ఆవలిగట్టు చేరుకోవాలనుకున్నాం. నేను పెద్దవాడిని కనుక స్నేహం పటిష్ఠం కావాలంటే మార్గం ఆలోచింగగలిగేను పదహారేళ్ళు రాగానే. అయితే యేం లాభం? అప్పటికే కొన్ని వందలో, వేలో మైళ్ళుయెడం చేశాయి. బాల్యపు కథ గుండెల్లో భద్రంగా దాక్కుని రభస చేయుడం ప్రారంభించింది. నా అన్వేషణ ఫలించలేదు. యేళ్ళు గడిచి వాస్తవం బయటపడేసరికి జయ పూర్తిగా మరిచిపోయింది. యిది, యెంత దురదృష్టమో ఆలోచిస్తే ఏకేమనిపిస్తోంది చెప్పు జయా !'

'జాలేస్తోంది. యిప్పుడు మించిపోయింది దేం వుంది మనం స్నేహంగావుందాం,' జయ అతన్ని వూరడిస్తూ అన్నది.

సాంబశివం మొహంలో కోటి మెరుపులైట్లు ఒక్కసారి వెలిగేయి. అతని మనసు తేలిక పడింది.

*　　*　　*

పెలవలు మధ్యలో వుండగా కాళిదాసుని పిలిచి రాజశేఖరం అడిగేడు. 'చూడు కాళిదాసూ: మొగపిల్లలు లేరని నేనెన్నడూ విచారించలేదు. కూతురైనా, కొడుకైనా జయే అనుకున్నాను. ఆస్తికి యేకైక వారసురాలని యెంతోమంది నా స్నేహితులే పిల్లని చేసుకుంటాం అని ముందుకు వచ్చేరు. నా మాదిరిగానే నా బిడ్డకూడా డాక్టరు కావాలనుకున్నాను. ఆ కోరికకూడా తీరిపోతోంది. పోతే నా కూతుర్ని ప్రాణానికి ప్రాణంగా చూసుకునే మనిషి దొరుకుతాడో లేదో అనేబాధ నన్ను నిద్రపోనివ్వడం లేదు.'

'నిన్ను నేను యెరుగుదును. జయ అంటే నీకు వంచప్రాణాలూ అనికూడా గ్రహించగలను దాన్ని నువ్వు చేసుకుంటే యేం?'

కాళిదాసు చేతులు కట్టుకుని సుస్థిర



వొంచుకుని నిలుచున్నవాడల్లా దెబ్బతిన్నవాడి మాదిరిగా అయిపోయేడు. తలెత్తి 'యిదేమిటి మామయ్యా యిలా అంటున్నావు. నేనా జయని చేసుకోవడమా.' అన్నాడు.

రాజశేఖరం తలూపేడు. 'అవునురా. నీకన్నా యోగ్యుడిని నేను తేగలననుకోను. ఒకవేళ యెవరైనా ముందుకు వచ్చినా నేను నమ్మాలికదా. యిద్దరూ ఒకేయింట పెరిగారు. మీరాయిద్దరూ ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకున్నవాళ్ళు. ఈ సంవత్సరం దానిపెళ్ళిచేసేయ్యాలని మీఅత్త అంటున్నది. వింటున్నావా.'

'క్షమించు మామయ్యా, జయని నేనెప్పుడూ ఆ వుద్దేశ్యంతో చూడలేదు. కలిసి ఆడుకున్నాం. కలిసి చదువుకున్నాం. కానీ...పెళ్ళిపేరుతో కలిసి బ్రతకాలనుకోలేను.'

కోపంతో కళ్ళు అగ్నిగోళాల్లా మారి [illegible] ఆతను దీనంగా నిలువెల్లా [illegible] చేయడం ఆపేసి వాలు కుర్చీలో వెనక్కి వాలిపోయేడు. పెద్ద [illegible] పైన పడేసిన [illegible] దేశాలకి [illegible] పోతున్నాడు. [illegible] కాళిదాసుని [illegible] పక్కనే మరో కుర్చీ చూపించి కూర్చోమని సైగ చేశాడు. కాళిదాసు కూర్చుని మేనమామవైపు ఆతురతగా చూశాడు. [illegible] మూరు

పేరుగా యిన్నేళ్ళు యెదురులేని బ్రతుకుని వెళ్ళదీసిన అతనిపైన కాళిదాసుకి ప్రత్యేకమైన గౌరవం వుంది. యెంత వుద్రేకపడ్డాడో అంతలోనే చల్లబడిపోయేడాతను.

'నువ్వు పెళ్ళిచేసుకోనన్నావని నేను నిన్ను యిలా నహయంతో బాధించడం భావ్యం కాదు ఆలోచించి చూస్తే. చూడు కాళిదాసూ! ఆశ యెంత పనైనా చేయిస్తుంది. నాకూతుర్ని చేసుకోనన్నావని నీ చదువు సాగకుండా చేయడం న్యాయంకాదు. కూతురిపట్ల నాకున్న ప్రేమని స్వార్థంతో ముడివేయదలుచుకోలేదు. నీయిష్టం. ప్రాయం వచ్చేక మన యిష్టాలతో బంధించడం వల్ల కలిగే నష్టం బాగా తెలుసును.'

'నేను బ్రతికినన్నాళ్ళు బ్రతుకుతాననే నమ్మకంలేదు. డబ్బు మనిషిని యెంత హీనమైన పనులనైనా చేయిస్తుంది. మేనల్లుడివని నిన్ను పొగడ్తలతో ముంచేయను నేను. సిరిరా మోకాలడ్డేవారెవరూ వుండరు. నీ మనసులో మాట అంత సూటిగా చెప్పగలవని నేనెప్పుడూ అనుకోలేదు. కానీ...'రాజశేఖరం రెప్పల చాటుగా నీళ్ళు యే క్షణాన్నైనా జారిపడేట్టుగా వున్నాయి. ఆతను నిగ్రహించుకోవాలని ప్రయత్నం చేయడంలేదు. 'గారాబంగా పెంచి బ్రతుకు యెలా బ్రతకాలో తెలుసుకునే అవకాశం యివ్వలేను. అది చలనం లేని శిలమాదిరి పెరిగింది. బాగోగులూ, మంచి చెడులూ తెలిసిన వాడివి నువ్వు. నీచేతిలో దాని భవిష్యత్ని పెడుతున్నాను. దాని పరువు నీదని ఒక్కసారి స్నేహపూర్వకంగానే ఆలోచించు. మీరు యెక్కడో మద్రాసులో మేము యిక్కడా. అది లోకం పోకడ తెలియని అమాయకురాలు. నాకీ మాట యివ్వు కాళీ! దాన్ని నువ్వు చెల్లెలిగా చూసుకో'


కాళిదాసు కళ్ళు చెమర్చాయి. 'నువ్వేమీ బెంగపెట్టుకోవద్దు మామయ్యా. జయ నా చేతుల్లో నష్టపోదు,' అన్నాడు నెమ్మదిగా.

భోజనాలు చేస్తూండగా మనోరమ అన్నది అన్నగారివైపు తిరిగి: 'మాడరా రాజా! రమ బెట్టు సడలించుకోవడం లేదు. ఆడపిల్లను కన్నది కదా! యెంత గొప్పవాళ్ళైనా మాత్రం పెదాలు విప్పకుండానే పనులు జరిగి పోతాయనుకుంటుంది కాబోలు: ఏదేం కుదరదు. నాకొడుకు బంగారం లాంటివాడు. నేనే తీసిపోను ఆమాటకి వస్తే. రమ స్వయంగా అడిగితేగానీ నేను వొప్పుకోను ముందు,' అన్నది:

రాజశేఖరం తలయెత్తకుండానే ఎవ్వి వూరుకున్నాడు. కాళిదాసు మేనమామ వైపు బెదురుగా చూశాడు. జయ అన్నం కలుపుకుంటున్నదల్లా కాళిదాసు వైపోసారి చూసి తల్లితండ్రుల సంభాషణ వినేందుకు చెవులు రిక్కించుకుంది. జయ మనసులో యిష్టమూలేదు అయిష్టమూ లేదు.


రమ చేతిలో గరిటను వదిలేసి పీటమీద కూర్చుని 'మిగతా వడ్డన మీరు కానివ్వండి వదినా. యిన్నేళ్ళనుంచీ చూస్తున్నారు. రమ ధనవంతురాలనే అనిపించిందా మీకు' సమయం రాలేదని వూరుకున్నాను యిన్నాళ్ళూ. కాళిదాసు బంగారం అవునో కాదో కాస్త కూస్త మాకూ తెలుసును. పోతే జయని చేసుకోవడం, చేసుకోకపోవడం అతన్ని అడగండి. అప్పైన మాటలూ,లాంఛనాలూ వుండనే వున్నయ్,' అన్నది.

మనోరమ సంతోషపడింది. తమ్ముడూ,



ఉదయమందలి
తాజాదనము
గంటల కొలది
వుండేలా చేసుకోండి...

మీకు కావలసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కే! ఉదయం స్నానానంతరం, పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కును ఒళ్లంతా జల్లుకొంటే తాజాదనము, హాయిని గంటల కొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కు యొక్క తీయనైన పరిమళము వొంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను శీఘ్రంగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కు వుంటే ఎండలలో, ఉక్కపోసే వాతావరణములో మిమ్మల్ని చెమట లేక, చల్లగా, హాయిగా, పరిమళంతో వుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణములలోను, మీకు కావలసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కే!



పాండ్స్

డ్రీమ్‌ఫ్లవర్ టాల్కు —
ఎంతో మెత్తటి మేలు రకం టాల్కు!

తయారీ - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

పరిలిప్తం

భార్యా ఆవిడకి యే లోటూ రానివ్వలేదు యింతవరకూ. ధనవంతుల్లో సామాన్యంగా కనిపించే దర్పం, గర్వం రమలో యే కోశానా లేవు. అవే వున్నట్లైతే కాళిదాసు మరుగున పడ్డ మాణిక్యంలా వుండిపోయే వాడే. యేరా! విన్నావుగా. అత్తకి నిన్ను అల్లుడిగా చేసుకోవాలనుంది. పైపై సంబంధాలు వెతకడం దేనికి? అది నా వాళ్ళో పెరిగి పెద్దదైంది. దానికేం తక్కువని నీకు యిన్నిసార్లు నచ్చచెప్పడం. నువ్వు వూఁ అంటే యీ సెలవల్లోనే పెళ్లి చేసేస్తాం. చదువు యిద్దరూ కలిసే చదువుకుందురుగాని'

కాళిదాసు భోజనం పూర్తిచేసి కంచంలో చెయి కడుక్కుంటూ తల్లివైపు నవ్వుతూ చూశాడు. మనోరమ ఆత్రుతగా వింటోంది అతని సమాధానం.

'నన్ను క్షమించమ్మా. జయని నేనెప్పుడూ ఆ దృష్టితో చూడలేదు', అనేసి లేచి నిలుచున్నాడు.

క్షణంలో వంటయిల్లు రణరంగంగా మారిపోయింది. మనోరమ కొడుకుని నోటికి వచ్చినట్లుగా అన్నది. చదువు చెప్పించి చేరదీసినందుకు విశ్వాస ఘాతకుడివి అంది. తిన్నయింటి వాసాలు లెక్కపెట్టే దౌర్భాగ్యుడివి అంది. కనకపు సింహాసనంమీద కూర్చోబెడితే విలిచేందుకు మనిషివి కావన్నది. యింక అనలేక కన్నీరు కరిగిపోయేలా గుండెలు బాదుకుని మరీ యేడ్చింది. చివరికి తమ్ముడి గదిలోకివెళ్లి అతన్నే అడిగేసింది: 'నువ్వు వూరుకున్నావని వాడు సినిమాల్లో హీరోలా 'క్షమించు' అనేశాడు రాజా! నువ్వు వాడిని ఒప్పించు. ఆస్తిమీద మమకారం కొద్దీ నేనిలా అంటున్నానని నువ్వపార్థం చేసుకోకు తమ్ముడూ. జయని దూరం చేసుకోవడం నాకు యిష్టంలేదు. ఈ బంధం శాశ్వతం చేయాలనే నా తాపత్రయం. నువ్వు వాడికెంత చేశావు వెధవ అన్నీ మరిచిపోయి. కృతఘ్నుడై నిన్ను కాదని వాడు యే ఆధారంతో బ్రతుకుతాడో అర్థం అయ్యేలా చెప్పు రాజా. నువ్వు నోరు మూతవేసుకోకు. అమ్మ చచ్చిపోతూ మనల్ని యిలా సంబంధం కలుపుకోమని చెప్పలేదురా...' అక్క ఆవిధంగా అంటూంటే తల్లి గుర్తువచ్చి రాజశేఖరం మొహంమీద క్షణం వేదాంతచ్ఛాయలు కనిపించేయి. అతను వ్యర్థంగా చిన్నె నవ్వునవ్వేడు. 'కన్నతల్లికి నీకెంత బాధగా వుందో నాకూ అంతే బాధగా వున్న దక్కయ్యా. నోరు మూసి పెళ్లిచేసేందుకు వాళ్లేం పాపాయిలు కారు. నేనేదో డబ్బు యిచ్చి, చదువు చెప్పించేసి నా అధికారం చూపించి పెళ్లంటూ చేస్తే చివరికి మనకేం మిగులుతుందో వూహించడం కష్టం.'

మనోరమ గుండెలు బద్దలౌతున్నాయి. జయ వాళ్లో పడుకున్నట్లూ జడ వేయించుకుంటున్నట్లూ, తనచేతే స్నానం చేయించుకుంటున్నట్లూ...యిలా అనేక విధాలుగా ఆ రూపం కదులుతూ రంపపుకోత కోస్తున్నది. మాతృప్రేమని మించిన ప్రేమ మరొకటి వుంటుందనుకోవడం లేదు మనోరమ. కొడుకు సరసనే కోడల్ని అపురూపంగా పెంచుకుంది ఆవిడ: 'రాజా! నీ అధికారాన్ని యెందుకురా మరిచిపోతావు. నువ్వు వాడి భవిష్యత్తుకి పునాదులు వేశావు. యివాళ్టిరోజున వాడి వున్నతికీ, తెలివితేటలకీ సంఘం గొడుగు పడుతోందంటే అందుకు కారణం యెవరని మిడిసి పడుతున్నాడో కొంచెం అడుగు. సూర్యుడి ప్రతిభలేనిదే చంద్రుడి ప్రకాశం యెలా వుండేదో అదీ కనుక్కో.'

'అక్కయ్యా' రాజశేఖరం అక్కగారికి దగ్గరగా వచ్చి ఆవిడచేతులు అందుకుని సోఫాలో తనపక్కనే కూర్చోబెట్టుకున్నాడు. 'మాదక్కయ్యా నీకు మన చిన్నతనం గుర్తుందా?' అంటూ ప్రశ్న వేశాడు. మనోరమ మనసులో యెన్నడూ చెరిగిపోదు ఆ సంఘటన అని అతనికి తెలుసును.

మనోరమ తమ్ముడివైపు దీక్షగా చూసింది. అతనివెనుక రమ నిల్చుని వుంది. అప్పటికే రమ కళ్లల్లో నీళ్లు నిలిచేయి. తండ్రిని ఆ తరువాత ఆవిడ యెన్నడూ చూడలేదు. పంతాలూ, పట్టింపులూ కన్నవారి కడుపు తీపితో మంటలు రేపి చిచ్చులు పెట్టాయి. అల్లారు ముద్దుగా పెరిగిన రమ తండ్రిమొహాన్ని చూడటానికి పెట్టిపుట్టలేక పోయింది.

'కారణం యేదైతేనేం అక్కయ్యా! కన్నవారి మొహాన్ని మన రమ చూడలేక పోయింది. యిప్పుడు నిర్బంధంగా కాళిదాసుకి జయనియిచ్చి పెళ్ళిచేస్తే వాడు... వాడు యేలుకుంటాడనే నమ్మకం నాకు లేదు. అథవా అలా జరిగినా మనమీద యేమాత్రం వాడికి గౌరవం వుండదు. అయిపోయింది. తల్లితండ్రుల బాధ్యతని మించి మనం యెక్కువ తీసుకోకూడదు. ఆశించనూ కూడదు. ఆడదానివి కనుక నువ్వు నన్నేదో ఆజ్ఞాపించ మంటున్నావు అది నావల్లకాదు,' రాజశేఖరం లేచి నిలుచున్నాడు. చీకట్లు నలువైపులా వ్యాపించబోయేముందు అతనికి షికారు వెళ్ళడం అలవాటు. ధన ధాన్యాలకీ, కీర్తి ప్రతిష్ఠలకి లోటు లేకపోయినా అతని అంతరంగంలో అంతకంతకూ యెదుగుతున్న ఆడపిల్ల బాధ్యత యెదురు బొమ్మమీద కుంపటి మాదిరిగానే వున్నది. తమ్ముడు వెళ్ళిపోయేవైపు చూస్తూ నిలబడిపోయింది మనోరమ.

ఆతరువాత నాలుగైదురోజులవరకూ మనోరమ కొడుకువైపు కన్నెత్తి చూడడం గానీ పన్నెత్తి పలకరించడంగానీ చేయలేదు. కొడుకు యింట్లో వున్నంతసేపూ పెరటివైపూ, అతను వీధిలోకి వెళ్ళిపోగనే యింట్లోకి రావడం చేస్తూవచ్చింది. తల్లి మొహం చాటుచేసుకున్న సంగతి కాళిదాసు గుర్తించకపోలేదు. యింట్లో యెవరికివారే ముభావంగా అంటీ ముట్టనట్లున్నారు. పెరటివైపు జామచెట్టుక్రింద పీఠం వేసుకుని జయ కూర్చునివుంది. మేనత్త, తల్లీ మునసబుగారింట పేరంటం వంకతో వెళ్ళిపోయేరు. రాజశేఖరం డిస్పెన్సరీలోనూ, తండ్రి పొలంలోనూ వుండిపోయేరు.

కాళిదాసు నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ జయకి దగ్గరగావచ్చి తన రాకను సూచిస్తూ చిన్నగా దగ్గేడు. జయ తలెత్తింది. అతను నిలబడి అడిగేడు. 'యింట్లో జరిగిన సంగతులన్నీ నీకు తెలుసును జయా. నీకు నన్ను చేసుకోవాలని వున్నదా. దీనికి జవాబు చెప్పు నీయిష్టం అర్థం చేసుకునేందుకు ప్రయత్నించేస్తాను' కాళిదాసు మాపుల్లో దీనత్వం ప్రపంచాన్ని కూడా వోడించేలా వుంది.

జయ అతన్ని ఒకటికి రెండుసార్లు తేరపార చూసి 'కూర్చో కాళీ! నిలబడే మాట్లాడుతున్నావు,' అంది అరుగు చూపిస్తూ.

కాళిదాసు చతికిలబడ్డాడు. 'నా ప్రశ్నకి సమాధానం యిచ్చేవుకాదు. చెప్పు జయా నేనంటే నీకు...'

జయ జాలిపడుతూ నవ్వింది చిన్నగా 'చూడు కాళీ! అందరి సంగతి నాకు అనవసరం. యెంతోమంది నేను అందంగా వుంటాననడం నా చెవులో స్వయంగా విన్నాను నేను. డబ్బుకూడా వుంది. మంచి పెద్ద చదువులు చదివిస్తున్నారు నాన్నగారు. పోతే నీ విషయం... నువ్వా అందగాడివే. పైగా మానాన్న చదివిస్తే వృద్ధిలోకి వచ్చినవాడివి. విన్ను యింటిల్లిపాదీ నన్నే పెళ్ళిచేసుకోమని బలవంతం చేస్తున్నారు. నీ అభివృద్ధికి మేము కారణం కనుక నన్నే చేసుకోమని. యిప్పుడు నేను అడగడంతో అర్థంలేదు. కానీ ... నాకు ఒక్కటే సందేహం.

'యేమిటది?' కాళిదాసు ఆత్రతగా చూశేడు.

జయ క్షణం తటపటాయించింది. చీకట్లు పూర్తిగా నలువైపుగా వ్యాపించేస్తున్నాయి. దూరంగా దేవాలయంలో గంటలు గణగణమంటున్నాయి. జయ పసిదో అమాయకురాలో దైవం నిర్ణయించాలి. ఆ సమయంలో మాత్రం మనస్ఫూర్తిగా కాళిదాసు గురించి నిస్వార్థంగా ఆలోచిస్తూ భగవంతుడిని ప్రార్థించింది. నిమిషం కళ్ళు మూసుకుని చేతులు జోడించి ఆతరువాత కళ్ళువిప్పి 'నమస్తే బావా,' అన్నది.

కాళిదాసు క్షణం విస్తుపోయేడు. జయ అతనికి తెలిసింది లగాయితు యిప్పటి వరకూ యెన్నడూ కూడా 'బావా!' అని పిలిచి యెరుగదు.



'ఆశ్చర్యంగా వుందా బావా! యేమిటో యిప్పటినుంచీ అలాగే అనిపిస్తోంది. అభ్యంతరం పెట్టకు బావా! ప్రపంచంలో యెంతోమంది ఆడపిల్లలు మనసులోనే దేవాలయాలు నిర్మించుకుని ప్రాణప్రదంగా చూసుకునే నేస్తాల్ని దైవాలుగా పూజిస్తారు నాలాంటి ధనవంతురాళ్ళకి యే ఆటంకమూ వుండదు. పోతే భారతిలాంటి పేదపిల్లలకే సానుభూతి లభించదు సంఘం తరఫునుంచి.'

కాళిదాసు పక్కలో బాంబు బ్రద్దలైంది. అతను వులిక్కిపడి నిలుచుండిపోయేడు. అతని అణువణువూ శక్తివిహీనమైపోతుంది. మైకం వస్తున్నప్పుడు బలవంతంగా తెలివి తెచ్చుకునే ప్రాణిలా విలవిళ్ళాడి పోతున్నాడు. 'నువ్వు ...నువ్వు అంటున్నది యేమిటి జయా?' అన్నాడు కడకు యెలాగో.

'భారతి గురించి యింట్లో చెప్పకుండా యెన్నాళ్ళు దాచగలవు బావా! ఆపిల్ల నీమీద యెన్నో ఆశలు పెంచుకుని ...సెలవులు యెప్పుడు దాటిపోతాయా అనే నిరీక్షిస్తోంటుంది. నువ్వు యిక్కడ కర్ర విరగకుండా, పాము చావకుండా చూడాలనుకుంటున్నావు.'

కాళిదాసు ధైర్యం తెచ్చుకుంటున్నవాడిలా అన్నాడు. 'జన్మలో భారతికి ద్రోహం చేయను జయా! పరిస్థితులు యిలా అవడంవల్ల నీ యిష్టాన్ని తెలుసుకోవాలను కున్నాను. అంతేగానీ నేనంత దౌర్భాగ్యుడిని కాను.'

'అదే నిజం అయితే సంతోషమే. ఆడపిల్లని అన్యాయం చేయడంలో లేనిపోని హీరోయిజం. వాగ్దానాలు చేయడం సులభం. ఆచరణలో పెట్టేనప్పుడు... ఒక్కమనిషికాదు వందలకొలదీ హారిస్తారు. నువ్వు ఆపిల్లకి యెన్ని ప్రమాణాలు చేసివచ్చేవో నేను యెరుగుదును.' భారతిని పెళ్ళి చేసుకుంటానని నాన్నగారితో అంట్వే యేం?'

'జయా!' కాళిదాసు భయంభయంగా చూశేడు.

'ధైర్యం లేకుండా నువ్వేదీ సాధించలేవు. నీకో మద్దతు కావాలి. భారతి విషయం నీకెలా తెలుసు అని అడగకు.

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపకోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాతో కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజితో కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాతో, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 పేజీలకు పైగా వున్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణించ బడుతాయి.

కార్టూన్లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాతో, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

పైన వ్రాతప్రతులని, కార్టూన్లని పంపే విషయంలో శ్రద్ధగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయంలో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. అందుచేత రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపాలి.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

పరిలిప్తం

నాన్నగారితో చెప్పే పూచీ నాది.'

'జయా!'

'భయంలేదు బావా! ఆయన వింటే ఆనందిస్తారు. స్వామ్యరాలైన ఆడపిల్లపట్ల నువ్వు చూపించే న్యాయం వింటే గర్వపడతారు. నేనున్నానంటున్నాను కదా!'

'మరి అమ్మ?' కాళిదాసు మొహంలో సందేహం.

'అమ్మ యేడుస్తుంది నిజమే. కాని... భారతియేడుపుముందు అదేమంత లెక్కలోకి రాదు. నేను వస్తాను,' జయ వెనక్కి తిరిగింది. రెండు అడుగులువేసి మళ్లీ వెనక్కువచ్చి క్షణంపు ఆగింది: 'చూడు బావా! నేనేదో ఘటికురాలిననుకోకు. లోకంతీరు మగవాడి మాటలు చూస్తూంటే యిప్పుడే బేజారై పోతున్నాను నేను. నేనేమంత పాపాయిని కాను బొత్తిగా సాంబశివాన్ని గుర్తు పట్టనందుకు'

'అందమైన ఆడపిల్లని చూస్తే అందరికీ మోజు పుడుతుంది. సాంబశివానికి నాపైన అనురాగం వుండే వుంటుంది కాదనను కానీ... భవిష్యత్‌మీద నిర్ధారణమైన ఆలోచనలు లేకుండా తప్పటడుగులు వేయడం నాకు యిష్టం లేదు. యెప్పుడూ మాట్లాడని నేను యింత వుపన్యాసం యివ్వడం బాగుండదు అయినా...తప్పదు కనుక చెప్పాల్సివస్తోంది. జయకళ్లల్లో నీళ్లు తిరిగేయి; ఆడదాని నెత్తిన నీటికుండ వుంటుందంటారు. కానీ సాంబశివాన్ని నేను నేనెలా మరచిపోగలను?' అంతే జయ మరి మాటలు యెక్కువగా పెంచలేదు. అడుగులో అడుగు వేసుకుంటూ భారంగా కదిలి యింటివైపు సాగింది:

కాళిదాసు అయోమయంగా చూస్తూండిపోయేడు అచేతనంగా. జయ గుండెలోతు అతని వూహాకే అందడం లేదు ఏ విషయమూ తెలియనట్లు అర్థం కానట్లు కనిపించే జయేనా? అనే ప్రశ్న వేసుకుంటూ క్షణక్షణం తెల్లబోతున్నాడు. అతని మనసు గాలిలో దూది పింజెలా యెగిరిపోతోంది. అంతకంతకు తేలికై. లక్ష్మీ, మేనత్త కబుర్లు చెప్పుకుంటూ లోపలికి రావడంతో యధాస్థితికి వచ్చేడు కాళిదాసు. నెమ్మదిగా భోజనాలగదిలోకి దారితీశాడు.

వారం రోజులైనా మనోరమకి కొడుకుమీద కోపం తగ్గలేదు. ఆవిడ అతనికి యెడమొగం, పెడమొగంగానే వున్నది. సూట్‌కేస్‌లో బట్టలు సర్దుకుంటూ కాళిదాసు హడావిడిగా వుండడం మనోరమ కంటబడింది. కొడుకు దూరంగా వెళ్లిపోతున్నాడనే వూహా ఆవిడ మమతల తీగెల్ని కుదిపి లేపింది. ఆపద్దు తలవొంచుకుని బట్టలు తీస్తూ నిదుత్తుండి పోయేడు. ప్రతిపనీ తనని స్వయంగా మనోరమ తనచేతులతో చేసి తృప్తిపడేది. అలాంటి ఆవిడకి ఆ అవకాశాన్ని కాళిదాసు బుద్ధిపూర్వకంగానే యివ్వలేదు. మనోరమ యిల్లు అదిరిపోయేలా జయనీ, తనని శాపనార్థాలు పెట్టింది. యిద్దరూగాగానే కొడుకునేస్తున్న పనిని ప్రస్ఫుటంగా చూపిస్తూ 'చూశావా ఈ పిల్ల! ఏడిచా లేంచేదో. నన్ను కాదని వెళ్లిపోతున్నాడు. నేనంత పనికిరానిదానినై పోయేనా? 'అమ్మా బట్టలు సర్దు' అంటే వాడికి నామోషీ వచ్చేసింది. చెప్పరా! కన్నతల్లిని కదా! నేను మాట్లాడనే లేదనుకో. అందుకు వాడుకూడా యిలా బిగుసుకుపోతాడా...నేను మాత్రం యేమన్నాను? యింట్లో యెదిగిన ఆడపిల్ల వుంది, ఏదో చేసుకుంటే యేం? అన్నాను. అదేం కుర్రాపిదా?'

'తనకి యిష్టం లేకపోతే జలవంతంగా యెవరూ కట్టబెట్టబోవడంలేదు ఆసంగతి వాడికి తెలిసీ...నాతో మాట్లాడి బట్టలు సర్దు అంటే నేను 'ఛీ! ఫో! అనేదానా' అన్నది ఆయాసపడిపోతూ.

రమ కల్పించుకుని కాళిదాసుని వెనకేసుకు వచ్చింది! 'చూడు బాబూ విహారంటే మాకు ద్వేషం యేమీ లేదు. ఆ కాలంలో మా యిష్టాలే మేము సాధించుకుని కష్టాన్నీ సుఖాన్నీ భరించేం. యిప్పుడు యిన్నిరకాలుగా మారిపోయిన తరంలో మీరు మామాటే వినాలని మేమేమీ నిలదీయడం లేదు. ఆవిడతో మాట్లాడితే సెకు వచ్చిన నష్టం యేమీలేదు కదా!'

కాళిదాసు తల్లివైపు చూసి రెండడుగులో ఆవిడని చేరుకుని రెండుచేతులతో ఆవిడ భుజాల్ని పట్టుకుని సౌమ్యంగా వుండిపోయేడు.

(ఇంకావుంది)

“ప్రతి రీటా కుట్టు మెషీను... ఎంతో ఖచ్చితముగా తయారైనది!

జర్మనీలో శిక్షణపొందిన మా
పారిభాషిక నిపుణులు అవి ఖచ్చితమైనవిగా ఉండేలా చూస్తారు.”

రీటా కుట్టు మెషీన్లు ఎంతో కఠినమైన అంతర్జాతీయ ప్రమాణములకు తగినట్లు తయారుచేయబడినవి—ఎంతో చిన్న భాగము సహా. జర్మనీలో తర్ఫీదు పొందిన మా పారిభాషిక బృందము ప్రతి తయారీ పద్ధతిలోను వారి నైపుణ్యమును మరియు పారిభాషిక పరిజ్ఞానమును చూపి సాయ అందువలననే, రీటా మెషీను ఎంతో సౌఖ్యముగా పనిచేస్తుంది. చాల కాలము సర్వీసు నిస్తుంది మరియు దానిని నిర్వహించుటకయే ఖర్చు చాల తక్కువ.

ఇంట్లో ఉపయోగమునకు, లేక ప్రత్యేక పనులకు మరియు వివిధ రకముల కుట్టు పనులకు వీలుగా ఉండేలా రీటా మెషీను చాల మోడలులవి లభిస్తున్నాయి. రీటా మెషీనుకు అమ్మకము తర్వాత సర్వీసును ఇచ్చుటకు చక్కని ఏర్పాట్లు కలవు.


రీటా

...కుట్టుపనిని లాఘవంగా, ఖచ్చితంగా చేస్తుంది!”

Rita

5 ఏళ్ళ గ్యారంటీ

మెస్సర్స్ రీటా మెకానికల్ వర్క్స్
రీటా బిల్డింగ్స్, ఇండస్ట్రియల్ ఏరియా 'ఎ' లూధియానా





స్టేషనుకు వచ్చేటప్పటికి కలకత్తా మెయిలు బయలుదేరటానికి సిద్ధంగా వుంది. వర్షం ఉధృతంగా పడుతూంది. ప్యాంటు అంచులు తడిసి గాలి వీచినపుడల్లా ఒంటికి తగిలి చిరాకు కలిగిస్తూంది. థర్డ్ క్లాసులో కాలుమోపేసరికి తల ప్రాణం తోకకొచ్చింది. అసలు నాకు మూడవ క్లాసుకు అవినాభావ సంబంధముంది. చదువుకునే రోజుల్లో కూడా మూడో తరగతిలోనే ప్యాసయ్యేవాడిని.

బయట చీకటి చిక్కగా వుంది, కిటికీ లోంచి చలి చలిగా గాలి వీస్తోంది. ఇలాటి సమయంలో వెచ్చగా సిగరెట్టు తాగుతూ గదిలో కూర్చుని రావు, శేఖరంలతో పేకాటాడుతూంటే...అబ్బ! ఎంత మజాగా వుంటుంది! నిద్ర లేనందువల్ల కళ్ళు మండుతున్నాయి. అయినా ఈ వెధవబండి ఇలా నడిరాత్రిన రావటమేమిటి? అంత కిక్కిరిసివున్న ప్రజలు నిల్చుని, కూర్చుని వంగొని నిద్రపోతున్నారు. నన్ను చూసి కిటికీ పక్కనున్న ఓ ఆసామి జాలి చూపించాడు. కొంచెం జరిగి నన్ను కూర్చోమన్నాడు. ఇలా చాలి చాలని జాగాలో కూర్చోవటంకన్న నిల్చోవటమే ఎంతో హాయి. కాని పెద్దమనిషి చోటు చూపిస్తూంటే ఎలా తిరస్కరించటం? పైగా అంత దూరం ఎలా నిల్చుని ప్రయాణం చెయ్యగలము?

ఆసామిని పరకాయించి చూసాను. భారీ శరీరం. గుప్పు గుప్పుమని పొగ వదుల్తున్నాడు. వెళ్ళి కూర్చున్నాను.

'ఎక్కడదాకండీ?' నోట్లోంచి వస్తున్న చుట్ట వాసన అసహ్యంగా కొట్టింది.

'కాకినాడ'. మొహం అటు వైపు తిప్పి అన్నాను.

'మరి మీరు?' మర్యాదకోసం అడగక తప్పలేదు.

'ఏలూరుదాకండి. కాకినాడ మీ స్వంత వూరా?' కిటికీతెరిచి కాండ్రించి వుమ్మేస్తూ అడిగాడు.

కిటికీ తెరవంగానే జల్లు ఒక్కసారి మొహానికి కొట్టింది. బండి కీచుమని అరచి ఉస్సూరుమంటూ బయలుదేరింది.

కంపార్టుమెంటులోని దీపంవెలగనా ఆరనా అన్నట్టుంది. ఊరి దీపాలు క్రమంగా దూరమవుతున్నాయి.

'ఏ వూర్లో ఉద్యోగం చేస్తే ఆ వూరే స్వంత ఊరు.'

'మరేం' గట్టిగా నవ్వాడతను. ఆ నవ్వు శబ్దానికి పైన పడుకున్న మనిషి కిందకు మా వైపు చూచి మొహం చిట్లించి అటువైపు తిరిగి పడుకున్నాడు.

'మద్రాసు పోయేసొస్తున్నా. రేసుల్లో నాలుగేలు తగలడిందనుకోండి. మొన్న ఇట్టాగా హైదరాబాదు రేసుల్లో...'

ఈ సొదంతా నాకెందుకు? మనసులో విసుక్కున్నాను. డబ్బులున్నవాడిలా వున్నాడు. అందుకే రేసులు, వేలు అంటున్నాడు. నేనింకా డబ్బులో చిన్నవాడిని. పేకాటలోనే వున్నాను. చెయ్యి తిరగలేదు. లేకపోతే ఆ రావుగాడు కాదు వాడి తాతను కూడ కొట్టేయగలను.

'కాకినాడలో వీరభద్రం తెల్సా?'

నేనేం మాట్లాడలేదు. నే నెలాటివాణ్ణో నాకే తెలియదింకా.

'వాడు నా బావమరిదిలే. వాడూ, నేను కల్సిపోదామనుకున్నాము కాని మధ్యలో ఆగిపోయాడు.' ఎంతసేపటికీ నేనేం మాట్లా

ఆకపోవటం చూచి వూరుకున్నాడు.

నేనిలా బెల్లం కొట్టిన రాయిలావున్నా గాని నాకెన్ని కష్టసుఖాలు.

పెద్ద పిల్లకు పెండ్లి చెయ్యాలి. పెద్ద వాడిని కాలేజీలో చేర్చాలి. ఇవన్నీ నెరవేరా లంటే రావుగాడిని పేకాటలో గెల్పించాలి.

పక్కనున్న ఆసామి గుర్రుపెడుతున్నాడు. తలచుకున్నప్పుడు నిద్రరావటమనేది అదృష్ట వంతుల సొత్తు.

మళ్ళీ ఇంటిపైకి ధ్యాస మళ్ళింది:

'సీతకు పెండ్లిచేయండి' లక్ష్మి రోజూ పోరుతుంది. 'మీరు వెధవ పేకాటల్లో తగ లేసింది ఓ పదివేలయినా వుండుంటుంది. అదిగాని చేర్చుంటే ఈపాటికి పిల్లపెండ్లి చేసేవాళ్ళం' పిచ్చిమొహం. దానికేం తెలుసు ఆటలోని మజా. అదీ ఒక వ్యాపారమేకదా.' లాభం నష్టం.

దానిపోరుమీద వాళ్ళన్నయ్యను అడిగాను. ఈ కాలం అన్నిటికీ కరువే. ఆడపిల్లలకు మొగపిల్లలు కరువు. మొగపిల్లలకు ఉద్యోగాలు కరువు. కరువులేని దొక్కదానికే.

కరువుకు మనదేశంలో కరువులేదు.

అలా ఆలోచిస్తూ ఎంతసేపున్నానో తెలియదు.

తెలతెలవారుతూంది. వర్షం పడడంలేదు. నిద్రలేచిన వాళ్ళు లేవని వాళ్ళ కాళ్ళని తొక్కుకుంటూ వెడుతున్నారు.

కిటికీ తెరిచాను. ఏదో స్టేషను వస్తున్నట్టుంది. పట్టాలసంఖ్య ఎక్కువయింది.

సమరుపేట స్టేషనులోంచి ఘోరంగా అరుస్తూ ముందుకు పరిగెడుతూంది బండి. వచ్చేస్టేషన్ ఏలూరు. పక్క నాయన్ని లేపాను.

మా ఇల్లు సమరుపేట దగ్గరే. ఇదేమో ఏలూరులో ఆగుద్దీ. ఒళ్ళు విరుచుకుంటూ అన్నాడాసామి. నిల్చుని సూట్‌కేసు సర్దుకుంటున్నాడు. సన్నటి పర్సు తెల్లటి లాల్చీనుంచి కిందపడింది. అది గమనించ లేదతను పర్సువేపు చూసాను. రంగురంగుల నోట్లు.

అవన్నీ నాకిచ్చేస్తే..పోని ఒక్క నోటిస్తే! ఎందుకు ఒకటయినా ఇవ్వటం? పిచ్చా, వెర్రా?

పోనీ నేనే ఒకటి తీసుకుంటే. మనసులో ఒక భయంకరమైన ఆలోచన వచ్చింది.

'పర్వాలేదు. ఒక్క నోటేగా. పైగా డబ్బున్నవాడిలా వున్నాడు. పేకాటలో ఈ నోటుతో లక్షలు కొట్టేయగలవేమో' మనసు ఉద్బోధించింది. మనసుకే ఎప్పుడూ విజయం.

మెల్లగా చెయిచాచి ఒక కాయితం లాగే సాను. జేబులో కుక్కేసాను. గుండె హుషారా మైలుకంటె ఎక్కువ వేగంతో కొట్టు కుంటూంది.

'పర్సు ఇదిగోండి' అందించాను పర్సును. తీసి జేబులో పెట్టుకున్నాడు. అమ్మయ్య గమనించలేదు.

పెద్ద చప్పుడుచేస్తూ మెయిలు ఏలూరులో ఆగింది. అతడు సూట్‌కేసు తీసుకొని కిందకు దిగాడు. ప్లాట్‌ఫారం తడితో చితచితగావుంది. పట్టాలు కడిగిన ముత్యాల్లా మెరుస్తున్నాయి.

నా చాకచక్యాన్ని ఎంతగానో పొగుడు కున్నాను.

ఆ ఆసామి వెనక్కి పరిగెత్తుకొచ్చాడు. గుండె ఒక్కక్షణం కొట్టుకోవడం మానే సింది. ఇంకేముంది గమనించేసాడు. పోలీసులకు పట్టిస్తాడా? అందరూ కలిపి నన్ను చితక పొడుస్తారా?

తిన్నగా నాదగ్గరకే పరిగెత్తుకొచ్చాడు.

'నామర చెంబుండిపోయింది. అందించండి' అన్నాడు.

అమ్మయ్య ఇంతేకదా అందించాను. తీసుకొని జనంలో కలిసిపోయాడు.

బండి ఏలూరు వదిలింది. పిల్లలు కొందరు ప్రయాణీకులవైపు చూస్తూ చేతులూపుతూంటే, మరికొందరు ఏదో అరుస్తున్నారు.

రాత్రంతా సరిగా నిద్రలేక పోవటంతో అలానే సీటుకు జారగిలబడి నిద్రపోయాను.

మెలకువ వచ్చేసరికి రాజమండ్రి చేరింది.

అక్కడ వర్షం లేదులా వుంది. అంతా పొడి పొడిగావుంది.

ఒకచోట అతివృష్టి ఇంకోపక్క అనావృష్టి.

ఒకవంక కలిమి. ఒకదిక్కున లేమి. రాత్రెప్పుడో తిన్నభోజనం కడుపు కరకర మంటూంది. కాఫీ టిఫిన్ తీసుకున్నాను.

రాత్రి జరిగిన సంభాషణ గుర్తుకు వచ్చింది.

— 'సీత పెళ్ళీడుకు వచ్చింది బావగారూ' భోజనమయ్యాక తనే ప్రస్తావించాడు.

'మంచి సంబంధం చూడండన్నయ్య గారూ' ఎక్కడినుంచి ఊడిపడిందో ఆయన సతీమణి. ఉలిక్కిపడ్డాను.

'సీతను ప్రసాదరావు కిద్దామని చిన్న ప్పుడు అనుకున్నదే కదమ్మా' ఎలాగైనా ఆడపిల్లలను కన్నతండ్రిని.

'వాడికొకరు పదిహేనువేలు ఇస్తామంటే మరొకరు ఇరవైవేలు ఇస్తామంటున్నారు, అన్నయ్యగారూ!'

నెల జీతంతోనే డింకీలుకొట్టే నేను ఇంతెలా ఇచ్చుకోను ?

'మరి ఇన్నాళ్ళువుండి ఇప్పుడలా అంటే ఎలా చెప్పండి ?'

'నేను సీతను వద్దనలేదే. ఏదో పది వేలయినా లేకపోతే ఎలాగా. ఎంతయినా సీత మనింటి పిల్ల'

ఎంత వంగనాచితనంగా మాట్లాడు తున్నది. ఇదేమైనా వంకాయల బేరమా ? బావగారి వైపు చూసాను.

'ఈ విషయమంతా దానికే వదిలేసాను' చుట్ట కొడిగొట్టుకుపోతే దులుపుతూ అన్నాడు.

ఓరి వాజమ్మ! నువ్వు పెళ్ళాంచేతిలో కీలుబొమ్మ. నీకు నోరులేదూ. మనసులో అనుకున్నాను

'మరి వస్తాను. పొద్దుటకంతా కాకి నాడ చేరాలి. మీ చెల్లెలుకూడా కాచుకొని వుంటుంది' ఆ రాత్రికి వుండమని ఎంత బలవంత పెట్టినా వుండలేక పోయాను.

సామర్లకోట బండి చేరేటప్పటికి కాకి నాడ డూప్లికేటు సిద్ధంగా వుంది.

ఇంటి కొచ్చేసరికి లక్ష్మి నా రాకకోసమే ఎదురు చూస్తూంది.

భోజనంచేసి కుర్చీ మంచంలో కూర్చున్నాను. లక్ష్మి చేతులు తుడుచుకొని నాదగ్గర కొచ్చింది.

నేనేం చెప్తానోనని పక్కగదిలో సీత దొంగచాటుగా తిరుగుతుందని గమనించక పోలేదు.

పాపం పిచ్చిపిల్ల. బాగ విస్సు చేసుకో దమ్మా అని చెప్పటమా.

'వెళ్ళినపని ఏమయిందండీ ? అన్న య్యేమన్నాడు ?' లక్ష్మివచ్చి కూర్చుంటూ అడిగింది.

— 'మీ అన్నయ్యేమంటాడులే. అంతా మీ

వదినే అంది.'

'ఏమంటావేమిటి ?'

'ఏమంటుంది. పదివేలయినా ఇవ్వండి. లేకపోతే ఈ సంబంధం అయినా మానుకోండి అంది'

'అన్యాయమనలేదూ ?' లక్ష్మి ఆదుర్దాగా అడిగింది.

లక్ష్మి అమాయకత్వానికి జాలివేసింది. డబ్బుగలవాళ్లలో నూటికి తొంబయిమంది ఖర్చుచేయలేని కీలుబొమ్మలు.

'ఏమంటాడు. తందానాతానా అంటాడిప్పటికీ.'

ఎదురు గుమ్మం దగ్గర సందులోనుంచి చూస్తున్న సీత అక్కడ మరి కనిపించలేదు.

కొంచెంసేపు మౌనం రాజ్యం ఏలింది. నే తీసిన నోటు జ్ఞాపకం వచ్చింది. ఇంతవరకూ తీసి చూడనేలేదు.

'నా కళ్లజోళ్లలా తే. బయటకు వెళ్లొస్తా' అన్నా లేస్తూ.

'ఇప్పుడే వచ్చారు. మళ్లీ ఎక్కడికి? ఆ వెధవ పేకాటేనా ఇప్పటికి తెచ్చినవేం తగలేశారు? దానికి చేతికి నాలుగు బంగారు గాజులు కూడా లేవు'

'పిల్లి కొంపలే?' వినగానే అక్కడ మరి ఒక్క క్షణం నిలవలేదాను.

లాటరీ వేసిన లాటరీ

పార్కులో ఎక్కువమంది లేరు. ఎవరూ లేని చోటుగా కూర్చున్నాను. జేబులోంచి నోటు తీసాను.

ఎంత మోసం. దగా. అది వందనోటు కాదు. కనీసం పదీ కాదు. చివరకు ఒక రూపాయికూ కాదు.

ఎందుకూ పనికిరాని టికెట్టు. లాటరీ టికెట్టు. వుండ చుట్టి దూరంగా విసిరి కొట్టాను. మనసంతా చెప్పలేని అసంతృప్తితో నిండిపోయింది.

ఒకవేళ ఆ టికెట్టే లక్కను తెప్పిస్తే మనసెప్పుడూ లేనిపోని ఆశలు రేపుతుంది.

తీసి చూసాను. నెంబరు నాలుగు నాలుగులు. తమాషాగా వుంది. జాగ్రత్తగా మడిచి జేబులో పెట్టుకున్నాను.

ఇంటికి నిరాశగా తిరిగివచ్చాను.

రోజులు యథావిధిగా గడిచిపోతున్నాయి.

ఆ రోజు మామూలుగా పేపరు తిరగేస్తున్న నాకు ఓ లాటరీ ఫలితాలు కన్పించింది. చూశాను. మద్రాసు లాటరీ ఫలితాలు. గబ గబ నెంబర్లు చూసాను.

గబగబ నా టిక్కెట్టుతీసి ఏ సీరియల్‌కు చెందినదో చూసాను. సందేహం లేదు. నాకు వచ్చేసింది. లక్ష. 'నేను లక్షాధికారినయి పోయాన్రోయ్' ఆనందం పట్టలేక అరిచాను. ఎవరూ నా దరిదాపుల్లో లేరు. నిజంగా ఎంత అదృష్టవంతుణ్ణి.

'నువ్వా, లేక ఆ ఆవిడా?' ఆత్మ ప్రశ్నించింది.

'పోనీ అదృష్టజాతకుడిని' మనసు సమర్థించింది.

'లక్ష్మీ' గట్టిగా అరిచాను. జవాబు లేదు.

ఇంకోసారి పిలవబోయి ఆ ప్రయత్నం మానుకున్నాను. ఎందుకిప్పుడే చెప్పడం మద్రాసువెళ్లి డబ్బుతీసుకొని, పెళ్లికి ముహూర్తం అదీ స్థిరంచేసి అప్పుడు చెప్తాను.

నాకు ఇంట్లో కాలు నిలవటంలేదు.

'ఒసేయ్!'

'ఏం మునిగింది? అట్లా గావుకేకలు పెడతారు?' లోపలనుంచి వచ్చింది.

ఇంకేమునిగుండే, మన ఇల్లే డబ్బుల్లో మునగబోతూంది అనుకొని పైకి 'నేను మద్రాసు పోవాలి అర్జంటు' అన్నాను.

'అంత రాజకార్యం ఏంవచ్చింది?'

అన్నిటికీ వెధవ ప్రశ్నలు 'వెళ్లాలి ఆఫీసు పనిమీద ఊ...బట్టలు సర్దు. ఈలోపల అలా పోయివస్తా' రావుగాడిదగ్గర అప్పటికప్పుడు యాభై రూపాయలు అప్పు తెచ్చాను.

రైల్లో కూర్చున్నాను. మనసు ఊహాలోకాల్లో విహరిస్తుంది.


వెధవ థర్డుక్లాసు. ఎప్పుడూ దోపిడీ. గున్నలాట. వచ్చేటప్పుడు ఫస్టుక్లాసులో రావాలి. అయినా ఎంత ఖరీదయిన పాసూ న్లాతో వస్తాను ఏం కథ

ఇంత సంతోష సమయంలో నంగిగా కూర్చోవటం నాకు నచ్చలేదు. నాకు లక్ష వచ్చిన సంగతి ఎవరికైనా చెప్పాలి.

పక్కనెవరో బట్టతలాయన కూర్చున్నాడు. తెల్లప్యాంటు తెల్లషర్టు వేసాడు. రైలు ప్రయాణానికి ఇవేం దుస్తులు? నాలాగ కాకిప్యాంటు వేయాలికాని.

'ఎక్కడ దాకండీ' అడిగాను.

'ఒంగోలుదాకా నండీ' నా ప్రశ్నకోసమే కాచుకున్నట్టు టక్కున జవాబు ఇచ్చాడు. నా చేతిలోవున్న పత్రిక చనువుగా తీసుకొని తిరగేయసాగాడు. నా లాటరీ విషయం ఎలా చెప్పాలో తెలీకుండావున్న నాకు ఓ ఆలో



చన తట్టింది.

'ఎక్కడ చూచినా కుటుంబ నియంత్రణ చిన్నపిల్లలమొదలు తాతలవరకు ఈ విషయాలు తెలిసిపోయాయి'

'అవునవును అయినా మనుషుల్లో మార్పురావాలండీ, సంతానం తగ్గించుకోవాలి.....'

మరీ దూరంగా పోతున్నాడు ఆసామి.

'అసలు పెండ్లిండ్లే కావటం లేదు. ఇక ఈ కుటుంబ నియంత్రణ ఏమిటండీ' గట్టిగా నవ్వాను.

'మీరు చెప్పిందీ నిజమే ఎక్కడచూసినా కట్నాలదగ్గరపేచీ' దొరికిపోయాడు.

'నేను మా అమ్మాయికి ముప్పయివేలు ఇస్తున్నానండీ, ఎక్కువచెప్పి నా హోదాని గొప్పతనాన్ని పొగుడుకోవాలను కున్నాను.

'ముప్పయివేలా!' నోరు తెరిచాడాయన.

'ఆఁ నాకు లాటరీలో లక్షరూపాయలు వచ్చిందండీ' అది తీసుకోవటానికే ఇప్పుడు వెళ్ళటం. అయినా ఏదో [illegible] కొనాలని కొనలేదు. ఎవడో వద్దంటున్నా అంటగట్టాడు' సాధ్యమైనంత నిర్లక్ష్యంగా అనటానికి ప్రయత్నించాను.

'లక్ష' అనంగానే అందరూ నాకేసి మొహాలు తిప్పారు. అందరూ అలా చూస్తుంటే ఎంత గర్వంగా వుందని.

'నెంబరెంతండీ?' ఎవరో అడిగారు

'తమాషా నెంబరులెండి. నాలుగు నాలుగులు'

'ఏం చేద్దామనుకుంటున్నారండీ' పక్కనున్న బట్టతలాయన అడిగాడు.

'బిజినెస్ చేస్తానండీ. కూతురి పెళ్ళి అయ్యాక'

కాబోతున్న లక్షాధికారని తెలియంగానే కొంచెం చోటుకూడా ఎక్కువ దొరికింది.

మాటలమధ్యలో బట్టతలాయన పేరు రాజశేఖరరావుగారని ఆరుమంది ఆడపిల్లల తండ్రని తెలిసింది. జాలిపడ్డాను. అప్పుడే పెళ్ళికెదిగిన శశిరేఖ అనే అమ్మాయుందని కూడా తెలిసింది.

'మీరుకూడా ఒక లాటరీ టిక్కెట్టు కొనండి' ఉచిత సలహా పారేశాను.

రుమాలులో దాచిన టిక్కెట్టును అందరికీ గర్వంగా చూపించాను. ఆ రాత్రి రైల్లో సరిగా నిద్రపట్టలేదు. అతి సుఖమైనా కష్టమైనా కల్గినప్పుడు నిద్ర

లాటరీ వేసిన లాటరీ

రాదని అప్పుడు తెలిసింది నాకు

ఏరెండు గంటల ప్రాంతానికో నిద్ర పట్టింది.

తెల తెలవారుతూండగా రైలు మద్రాసు చేరింది.

టాక్సీఎక్కి ఒక పెద్ద హోటలుకు పొమ్మన్నాను. మీటరు పది రూపాయలు చూపించేదాక తిరిగి ఒక హోటలుముందు ఆగాడు.

పది రూపాయలు ఇవ్వటానికి కష్టం వేసింది కాని లక్షరూపాయలు వస్తుందన్న సంతోషంలో ఈ బాధ కొట్టుకు పోయింది. నిజంగా అంత అందమైన హోటల్ని చూడటం అదే మొదటిసారి. స్ప్రింగు మంచాలు, డన్‌లప్ పరుపులు. భోజనం చేయగానే ఎక్కడలేని నిద్ర ముంచుకొచ్చింది.

లేచేసరికి గంట రెండు చూపుతూంది. మొహం కడుగుకొని ఆఫీసు వైపుకు వెళ్ళాను రుమాలుతడిమి చూసుకున్నాను. బంధంగానే వుంది.

రచయిత(త్రు)లకి మనవి

'కొందరు పాఠకులు ఆంధ్ర పత్రిక వారపత్రికలో పడే రచనలు చేసినవారి చిరునామా కోసం రాస్తూ ఉంటారు. ఈ సమాచారం రచయిత(త్రు)ల అనుమతి లేనిదే తెలుపటం వీలుకాదు. కాబట్టి తమ చిరునామా ప్రచురణకి అభ్యంతరంలేని రచయిత(త్రు)లందరూ తమ వ్రాత ప్రతుల మీద ఆవిధంగా పేర్కొంటే బాగుంటుంది. (సం)

పయి ప్రకటన దృష్ట్యా ఎటి పరిస్థితులలోనూ రచయిత(త్రు)ల చిరునామాకోరే ఉత్తరాలకి సమాధానం ఇవ్వటం జరగదు. సం.

'అక్కడ జనం ఇసుకవేస్తే రాలనట్టున్నారు. డబ్బు తీసుకొనేవాడు ఒకడైతే వాడిచుట్టూ వందమంది మనుష్యులు.

'నాటికెట్టుకు ఫస్టుప్రైజు వచ్చింది' లోపలికివెళ్ళి సంతోషంతో అరిచాను

విచిత్రంగా చూశాడు వాడు నావైపు.

'నెంబరెంత?'

'నాలుగు నాలుగులు' గర్వంగా అన్నాను.

'నాలుగు నాలుగులా! ఇప్పుడే మీలాంటివాళ్ళు తీసుకెళ్ళారు'

మావాళ్ళెవరో టికెట్టు నాదగ్గరుంటే 'రుమాలు తీశాను రుమాలులో టికెట్టు స్థానే ఒక తెల్లకాయితం వుంది. ఏడుపొచ్చినంత పనయింది. నా అవస్థ గమనించినట్టున్నాడు.

'ఎవరో పెద్ద మనిషిలాగే వున్నారు సార్. పోలీసు రిపోర్టివ్వండి' అంటూనే సానుభూతి చూపిస్తున్నారు కొందరు తమ అనుభవాలు చెప్తున్నారు

పోలీసు రిపోర్టిస్తే అదో దండగ అవుతుంది తీగలాగితే డొంకంతా కదిలినట్టు ఆఖరికి నా విషయం కూడా బయట పడుతుంది నేను నిజంగా కొనుంటే టిక్కెట్టలా పోయుండేదా? ఒకవేళ పోయినా రిపోర్టు ఇవ్వటానికి ఇలా సంశయించే వాడినా? దొంగసొమ్ము. పరులసొమ్ము. లక్షాదిమంది నాచుట్టూ చేరి నవ్వుతున్నట్టనిపించింది. అదృష్టం వచ్చినట్టే వచ్చి ఎలా చేజారిపోయింది! అదృష్టానికైనా అదృష్టముండాలి. చాలీచాలని డబ్బుతో ఇంటికి చేరేసరికి తాతలు దిగొచ్చారు.

తర్వాత పదిరోజులకో శుభలేఖ వచ్చింది. ప్రసాదరావు పెండ్లి నిశ్చయమయ్యింటుంది. నే వూహించినది నిజమే. అంత కట్నం నేనిచ్చుకోలేనని తెగేసి ఇంకో సంబంధం చూసుకున్నట్టుంది. వధువెవరా అని చూశాను. 'రాజశేఖరరావుగారి తృతీయ పుత్రిక చి|| సౌ|| శశిరేఖనిచ్చి...' ఇక ఆపైన చదవలేకపోయాను వీడే నా టిక్కెట్టు కొట్టేసినవాడయ్యుంటాడు. అలాగే నిలవలేక నేలపైన చితికిలబడ్డాను.

టికెట్టుకొన్నది ఒకరు.

దానిని చేజిక్కించుకొన్నది మరొకరు.

డబ్బు కొట్టేసింది ఇంకొకరు

లాటరీ టికెట్టు వేసిన లాటరీలో నాకు ఏ ప్రైజూ రాకుండా పోయింది.

"భర్తలు భార్యలకు లొంగని దెప్పుడు??"

శ్రీమతి పరిమళా సోమేశ్వర్ గారి 'భర్తను లొంగదీసుకోడం ఎలా?' అన్న వ్యాసం చదువుతుంటే యిది వ్రాయాలనిపించింది.

భర్తను లొంగదీసుకోవడానికి చిట్కాలు ఈ రోజు భార్యలకు చెప్పక్కరలేదు. లొంగదీసుకునే భార్యలు అనాదికాలంనుండి వుండనే వున్నారు. ఫర్ ఎగ్జాంపుల్: సత్యభామనే తీసుకుందాం. సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడి భార్య. అంతటి భగవంతుణ్ణి తన అధీనంలో వుంచుకుంది. ఎలా? అని చెప్పఖరలేదు. ప్రేమగాని—మరింకేమైనా గాని—సత్యాదేవి వాక్కుని జవదాటేవాడు కాడు కృష్ణుడు. ప్రేమతో దగ్గరికి వెళితే కాలితోనే తన్నింది. ఆ సత్యభామకు ఆడాళ్ళేకాక మగాళ్ళు కూడ నీరాజనా లిచ్చారు. పోనీ అది పుక్కిటి పురాణం అనుకుందాం.

ప్రముఖ వేదాంతి అయిన సోక్రటీసు భార్యనే తీసుకుందాము. పరమ గయ్యాళి. ఆవిడ ఎంత రాక్షసో అంత సౌమ్యుడు ఆ మహానుభావుడు. అలాంటి భార్యలు ఎక్కడో నూటికొక్కరు వుంటారు అనకోడానికి వీల్లేదు. బాగా పరిశీలిస్తే మన కుటుంబాల్లో యాభైశాతం యిలాంటి భార్యలు కూడ వున్నారు... 'లేరు' అనండి చూద్దాం.

యిటు రామాయణమే తీసుకుందాం. అసలు రామాయణానికే బాధ్యురాలు కైక. దశరథమహారాజు భార్యలు ముగ్గుర్లో ఆమె కున్నా కౌసల్య, సుమిత్రకు లేని ప్రత్యేకత కైకకుంది. ఎందుకూ? ఆవిడ రాక్షసత్వమే! అంతటి మహారాజును మూడు ముక్కలతో వరాలు కోరి చిత్తు చేసేసింది. భర్తని అంతకంటె ఎక్కువగా ఏ భార్య లొంగదీసుకోగలదు?...

ఏది ఏమైనా మగాళ్ళు మొదటినుంచీ స్త్రీకి కట్టుబడే వున్నారు.

యిక ప్రేమసంగతి తీసుకుంటె 'మగాడు ప్రేయసిని ప్రేమించినట్లు భార్యను ప్రేమించడు' అన్నారు పరిమళ గారు. ప్రేయసే భార్య అయితే నిజంగానే ప్రేమించి వుండేవాడేమో. కాని మన సమాజం అలాంటిది కాదు. ప్రేయసికి ఏ మాత్రం స్థానంయివ్వదు. భార్యకీ ఆ విషయం తెలిసింది.

ఆఫీసులో పనిచేసి యింటికి వచ్చేసరికి 'యిది మా శారదండి. ప్రక్కింటి సావిత్రమ్మగారి కోడలి కొడుకు ప్రేమించి పెళ్ళి చేసుకున్నాట్ట.' అని స్వాగతం చెప్పే భార్యను ఏ యుగంలో మాత్రం భర్త ప్రేమించ గల్గుతాడు. ప్రేయసి ఏనాటికీ అలా చెప్పదు. పెళ్ళయినా ప్రేమకబుర్లు చెప్తూ కూర్చోవాలేమిటి. అనొచ్చు అక్కర లేదు నిజంగా అలా చేస్తే నిజజీవితం మరీ నాటకీయంగా తయారవుతుంది. భర్త గారు యింటికివస్తే ఓ అందమైన చిరునవ్వు అలా పారేసి, 'అలా వంటిట్లోకి రండి నేను వంటచేస్తూ వుంటాను. మీరు మాట్లాడుతూ వుండండి' అనండి ఒకవేళ శ్రీవారు యింతకుముందు మీరుచెప్పిన మాటలాంటివి చెబితే చిరునవ్వుతో వినేయ్యండి. మంచి మూడ్‌లోవుంటే' అ౦. వాళ్ళవిషయం మనకెందుకు పోనిద్దురూ మనిద్దరం హాయిగావుంటే ప్రపంచం మునిగిపోయినాసరే చాలనండి అంతే! ఆ భర్తశేఖరుడు భార్యనే ప్రేయసిగా చూస్తాడు. ఆ తర్వాత మూడ్ కనిపెట్టి సంసార కష్టసుఖాలు మాట్లాడుకోవచ్చు. కాదంటారా?

యిక చరిత్రలో ప్రేమించుకున్న భార్యాభర్తలు లేరనుకోవడం ఎందుకూ? ఈ నాటి అందమైన కట్టడం తాజ్‌మహల్ ఏమిటి?...భార్యమీది ప్రేమానురాగాలకు చిహ్నంగా షాజహాన్ కట్టించాడు. (ఈ మధ్యనే ఒకరు కాదన్నారనుకోండి. అది వేరే విషయం.) వాళ్ళిద్దరి మధ్య రొమాంటిక్ లవ్ లేదనగలమా?... చివరికి రాజ్యాంగ విషయాల్లో కూడ 'భార్య సలహాలని పాటించేవాడని మనం చదవలేదా?...

కేవలం పురుషుడే స్త్రీని లొంగదీసుకున్నాడు అనటానికి వీల్లేదు 'క్లియోపాత్ర'నే తీసుకుందాం. పురుషులేమిటీ? యావత్ ప్రపంచమే ఆవిడకు తలవంచింది. జూలియస్ సీజర్ అంతటివాడే ఆవిడకు దాసుడయ్యాడు.

యివన్నీ ఎందుకు చెప్తున్నానంటే అసలు సృష్టిలోనే ప్రతి ప్రాణికీ సమానత్వం వుంది. 'మాకూ మీతోబాటు సమానత్వం కావాలి' అని ఏడ్చేబదులు మనంటం మనమే చాకచక్యంగా తీసుకోవాలి. యిదేం ప్రభుత్వంకాదు. అందమైన యిల్లు. దౌర్జన్యం, ట్రిక్కులు, లొంగదీసుకోవడాలు పనికిరావు.

చేతనైతే తెలివితో భర్తని డామినేట్ చెయ్యాలిగానీ (అదీ వాళ్ళకి తెలియకుండానే సుమండీ!) పోట్లాడి లాభం లేదు. అదెలాగంటె?... యిదో! యిలా...

తెల్లవారుతూనే శ్రీవారు క్షవరం చేసుకొని సేవింగు సామాన్లు అలాగే వదిలేసి, 'వసూ! ప్లీజ్. అది కాస్త కడిగేద్దూ.' అంటారనుకోండి.

'ఛట్! మీతోబాటు నాకూ సమానత్వం వుంది. నేనేం మీకు దాసీదాన్ని కాను. మీ



డా॥ ఎమ్. ఎల్. ధార్

కేంద్ర ఔషధ పరిశోధనసంస్థ డైరక్టర్ (లక్నో) డా. యం. ఎల్. ధార్ ఔషధ పరిశోధనల్లో గత 30 ఏళ్లనుంచి కృషి చేస్తున్నారు. వీరి ప్రచురణలు వంద పైనే ఉన్నాయి. ఔషధాలకి పనికొచ్చే మొక్కల్ని గురించి, బాక్టీరియా, ఇతర సూక్ష్మ జీవుల వల్లా, ఇతరకారణాలవల్లా కలిగే వ్యాధులకి రసాయనిక చికిత్సకి కావల్సిన మందుల్ని గురించి వీరు పరిశోధనలు జరుపుతున్నారు. 1956—57 లో, నోబుల్ బహుమతి గ్రహీత ప్రొ. లైనస్‌పాలింగ్ ఆహ్వానం మీద డాక్టర్. ధార్, కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో విజిటింగ్ శాస్త్రవేత్తగా పని చేశారు. 1965లో అమెరికా, ఇంగ్లండు దేశాల్లో అనేక సంస్థలు సందర్శించి, ఉపన్యాసాలిచ్చారు. 1967లో భారత శాస్త్రవేత్తల ప్రతినిధి వర్గంలో సభ్యులుగా డా. ధార్ మాస్కో, లెనిన్‌గ్రాడ్‌లలో పరిశోధనాసంస్థలు సందర్శించారు. 1968లో ధార్ కెంటకీలో జరిగిన వైజ్ఞానిక సదస్సులో పాల్గొన్నారు.



డా. ధార్ 1914లో శ్రీనగర్(కాశ్మీర్)లో పుట్టారు. 1938లో పంజాబ్ విశ్వవిద్యాలయం (లాహోర్)లో యం.ఎస్.సి. డిగ్రీ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ప్రథములుగా ఉత్తీర్ణులయారు. తర్వాత లండన్ యూనివర్సిటీలో సర్ (క్రైస్టోఫర్ ఇంగోల్డ్ ఎఫ్.ఆర్.ఎస్.) వద్ద పరిశోధనలు జరిపి 1940లో పి హెచ్.డి. డిగ్రీ పొందారు. స్వదేశం తిరిగి వచ్చాక [illegible] సర్ రామ్‌నాథ్ చోప్రాతో కలిసి కాశ్మీర్ ఔషధ పరిశోధనా సంస్థని రూపొందించారు.

కేంద్ర ఔషధ పరిశోధనా సంస్థలో వీరి నాయకత్వం కింద 200 మంది ఉన్నత శ్రేణి శాస్త్రవేత్తలు పని చేస్తున్నారు. కరాచిలో 1968 లో జరిగిన పదవ కామన్‌వెల్త్ వైజ్ఞానిక సంఘం సమావేశానికి హాజరైన భారత ప్రతినిధివర్గానికి డా. ధార్ నాయకులు. మన దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ, వైజ్ఞానిక సంస్థలు డా. ధార్‌ని అనేక విధాల సత్కరించాయి. 12 విశ్వవిద్యాలయాల్లో డాక్టరేట్ విద్యార్థులు డా. ధార్ దర్శకత్వంలో పని చేస్తున్నారు. వీరు అనేక ప్రభుత్వ వైజ్ఞానిక సలహా సంఘాల్లో సభ్యులు.

—డా. ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.

భర్తలు భార్యలకు...

పనులు మీరే చేసుకోవాలి. అంతే!' అని సూటిగా జవాబుచెప్తే నిజంగానే వాళ్ళకు కోపం వస్తుంది.

అంతెందుకు మనం చెయ్యమన్న పని యింకొకళ్ళు చెయ్యకపోతే మనకుమాత్రం కోపంరాదూ ?... అల్లాగే వాళ్ళకూను.

'అబ్బ! మీ రేమైనా అనుకుందురూ. ఆ సెంటువాసన నాకు పడదు. (నిజానికి ఆ సెంటువాసన యిష్టమైనా) ఏమిటో కడుపులో తిప్పుతుంది. ప్లీజ్. ఏమనుకోకండి' అంటూ అమాయకమైన ముంగ మూతి పెట్టండి.

శ్రీవారు మొహం చిట్లించుకోరు. సరికదా 'అబ్బే! అలా అయితే వద్దులే నేనే కొనుక్కుంటాను. డోన్ట్ వర్రీ డియర్' అని సరాసరి బాత్‌రూములోకి వెళ్ళిపోతారు. నా మాట అబద్ధమేమో ప్రయత్నించి చూడండి.

తన భార్య తన కిష్టమైన రంగుల చీరలే కట్టుకోవాలనుకుంటారు మగవారు. ఆడవాళ్ళకుమాత్రం వుండదూ శ్రీవారు తన కిష్టమైన 'స్టైల్'లో కట్టుకోవాలి, తన కిష్టమైనవిధంగానే క్రాపు దువ్వుకోవాలని.

ఒకవేళ శ్రీవారికి నచ్చే కలరు మీకు నచ్చదు. అయినా ఆయన తెస్తారు 'ఛీ! ఏ మొహానికి యీ కలరేం బావుంటుంది. [illegible]' అనే పదాలు అప్పటికి నచ్చేసి పూరుకోవడం ఉత్తమం.

ఆ తర్వాత ఓ శుభసమయాన మీరు ప్లానువేసుకొని షాపింగుకు వెళ్ళాలి. (భర్తగారికి చెప్పకుండానే). భర్తగారు మంచి మూడ్‌లోవుంటే తమరు తెచ్చిన ముదురాకుపచ్చ షర్టింగుక్లాత్ బ్యాగ్‌లోనుంచి తియ్యాలి.

'చూశారా! మీకు నచ్చిన కలరులో షర్టింగువుంటే జాకెట్టు కొనక్కుండానే యిది తెచ్చాను చూడండి' అంటూ ఆప్యాయంగా చేతి కందివ్వాలి. (నటనగా కన్పించకూడదు సహజంగా నటించాలి.)

షర్టింగును చూస్తూనే శ్రీవారు పాపం చిన్నమొహం చేస్తారు ఫర్వాలేదు!

'అయ్యో! అదేమిటండీ మీకు నచ్చలేదా?' అంటూ మీరూ కించేలు పడిపోండి

యింకోసారి తనకు నచ్చిన కలరు, మీకు నచ్చిన కలరులో చీరతెస్తే ఒట్టు.

యిలా భర్తని డామినేట్ చెయ్యడం లో నేహాయివుంది లొంగదీసుకోవడంలోకన్నా.

చిన్నప్పుడు ఓ కథ వినేదాన్ని.

'మరుగుజ్జువాడిభార్య మనలాగే పొడుగ్గా వుంటుందిట. ఆవిడ కోపంవస్తే ఎక్కడ పట్టుకుతంతుందోనని భయపడి ఏ రోజు చాటో దొక్కునేవాడట మరుగుజ్జు. వీలు చిక్కితే ఆ రోజే ఎక్కు రోకటితో ఒకటి అంటించి పరిగెత్తేవాడట.

అలా శారీరకంగా పురుషులు స్త్రీల కంటె పొట్టివాళ్ళైనంటే ఈ నాడు మనక్కూలా 'భార్యని లొంగదీసుకోడం ఎలా?' అని వాళ్ళూ ఓ ఉద్యమం లేవదీసి ఉండే వాళ్ళేమో!

పైగా వాళ్ళని మనం లొంగదీసుకుం టున్నామని పసిగట్టేశారంటే ఛస్తే ఒక్కసారికి లొంగం అంటారు. అంటారేమిటే అన్నారుకూడా...... పైగా మొండిఘటాలై పోతరు.


మనలో మనమాట: ఈ మగాళ్ళందరూ ఉత్తి దురద ఆకులాంటివాళ్ళు. కదిలించా మంటే కొరివితో తల గోక్కున్నట్లవు తుంది. ఏమైనా వీళ్ళని లొంగదీసుకోడం కన్నా తెలివితో డామినేట్ చెయ్యడమే ఉత్తమం.

పొట్టివాళ్ళకి పుట్టెడుబుద్ధులన్నట్లు ధీటూ సగటున వాళ్ళకంటే మనమే పొట్టివాళ్ళం కాబట్టి పుట్టెడుబుద్ధులు అలవర్చుకొని వాళ్ళని మరీ జయించాలి ఏమంటారు?

యిది రహస్యం. వాళ్ళకి తెలిస్తే కత్తులు దూయగలరు. ఆ ఖర్మ పట్టిం దంటే మనం వంటింట్లోకి పరిగెత్తవలసి వస్తుంది యుద్ధాలకోసం. శారీరకంగా అబలలం కాబట్టి ఆ 'యుద్ధం'లో ఎటూ వాళ్ళనే విజయలక్ష్మి వరిస్తుంది. అల్లాంటి సమయం మనం రానీయకూడదు. నిజం కాదంటారా?

అసలు మనం మగాళ్ళని ఎందుకు లొంగదీసుకోవాలిట?...జయిస్తే పోలా?

—రోషన్



2

కాలచక్రంలో దాదాపు రెండు సంవత్సరాలు గడిచిపోయాయి — ముకుందం ఆ వుద్యోగానికీ, జీవితానికీ అలవాటు పడిపోయాడు — ఈ మధ్యకాలంలో అతని జీవితం నెలకి ఓ పదిరూపాయలు పెరిగింది.

విద్యార్థులు సంవత్సరాంత పరీక్షలు వ్రాసి కొన్నాళ్ళు సరదాగా శలవలు గడిపి ఇంక ఆదుర్దాగా పరీక్షా ఫలితాలకోసం ఎదురుచూస్తున్న సమయం— శకుంతల, ప్రకాశం, శశిరేఖలని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. వాళ్ళు చదువుతున్న క్లాసు ప్యాసై పై తరగతుల్లోకి రావటం ఎలాగూ ఖాయమే — సుందరం అయినా ఫస్టుక్లాసులో ఇంటరు ప్యాసవుతాడు అన్నదాంట్లో ఎవరికీ ఎలాంటి అనుమానంలేదు—అయినా అదేదో పేపర్లో చూసుకునేదాకా ఆ ఆరాటం ఆత్రుత అణగవు.

ఆవాళ మధ్యాహ్నం — ముకుందం షాపులో తన సీటులో కూర్చుని ఎక్కౌంట్లు చూసుకుంటున్నాడు.

'అన్నయ్యా' అన్న పిలుపు వినిపించి తల ఎత్తి చూశాడు. ఎదురుగా సుందరం— విజయగర్వంతో ఠీవిగా సంతోషంగా నిలబడ్డాడు—అతని చేతిలో పేపరు అందులో విషయాన్ని ఎవరూ చెప్పకుండానే వెల్లడి చేస్తోంది — ఇంక అతని కళ్ళల్లో వెలుగు విజయాన్ని అంతకన్నా స్పష్టంగా తెలియ చెప్పేస్తోంది—అయినా ఇంక ఏమి అడగాలో తెలియనట్లు—

'రిజల్ట్సు వచ్చాయా?' అన్నాడు ముకుందం, చేతిలో పెన్ను ప్రక్కన పెట్టేసి కూర్చున్నచోటునుంచి లేచి నిలబడుతూ.

'ఆ — నాకు క్లాసొచ్చింది' పేపరు అన్నగారిముందు పరిచిపెడుతూ వుత్సాహంగా అన్నాడు సుందరం.

తమ్ముడి నెంబరు పేపర్లో ఫస్టు క్లాసు లిస్టులో ఒక్కసారి తృప్తిగా చూసుకున్నాడు ముకుందం — తనకి ఇంటరులో క్లాసు వచ్చినప్పటికంటె సంతోషంగానూ గర్వంగానూవుంది అతనికి.

'అన్నట్లు అమ్మకి చెప్పావా?' హఠాత్తుగా పేపర్లోంచి దృష్టి మళ్ళించి తమ్ముడివంక చూస్తూ అన్నాడు. రెండు రోజుల్నించి స్టూడెంట్సంతా రిజల్ట్సు వస్తాయని పేపర్లకోసం స్టేషనుకి వెళ్ళటం అతనికి తెలుసు. అటునుంచి ఏకంగా ఇక్కడికే వచ్చేశాడేమో అమ్మకయినా చెప్పకుండా అనిపించిందతనికి

'ఇంటినుంచే వస్తున్నా— అమ్మే నీకు చెప్పి రమ్మంది.'

ఆ సరికే షాపులో చాలామందికి విషయం అర్థం అయిపోయింది.

'ఏమిటండీ, మీ తమ్ముడు ప్యాసయ్యాడా' అని ఒకరిద్దరు అడగనుకూడ అడిగారు

'అవునండీ — క్లాసుకూడ వచ్చింది' అని వాళ్ళందరికీ సమాధానం చెప్పి, తమ్ముడి భుజాల చుట్టూ అభిమానంగా చెయ్యివేసి నడిపించుకుంటూ ప్రొప్రయిటరుగారి గదిలోకి తీసుకువెళ్ళి విశ్వనాధం గారి చెవిని కూడ ఆ సంతోషవార్త వేశాడు ముకుందం.

'గూడ్— అసలు మీ కుటుంబం అంతా వస్టుక్లాసు స్టూడెంట్సేలా వుందే' అంటూ మనస్ఫూర్తిగా అభినందించాడు ఆయన.

'కాస్సేపుంటె మాకూ పేపరు వచ్చేది. మీ అన్నయ్యా ఎలాగూ చూసేవాడు— అయినా ముందుగా చెప్పాలని వచ్చావన్నమాట— బాగుంది— ఊ తరువాత ఏం చదువుతావు— బియ్యేస్సీనా లేకపోతే లేకపోతే మీ అన్నయ్యలా బి కాంకి వెళ్తావా' పెద్ద తరహా మంచిచెడ్డలు విచారించబోయారు ఆయన.

'ఇంకా ఏదీ అనుకోలేదండీ' అన్నాడు ముకుందం—శలవల్లో ఒకటి రెండుసార్లు ఆ ప్రస్తావన తీసుకువస్తే రిజల్ట్సు రానీ అని తప్పుకున్నాడే కాని తన అభిరుచి ఏమిటో తేల్చి చెప్పలేదు సుందరం—ఇంక ఇవాళ రేపట్లో అదీ తెలిసిపోతుంది అనుకున్నాడతను.

'ఏం? ఏదైనా పెద్ద ప్లానేమీద వున్నారా.'

యధాలావంగానే విశ్వనాధంగారు అడిగిన దానికి అన్నదమ్ములిద్దరూ గతుక్కుమన్నట్లు ఒకరిమొహం ఒకరు చూసుకున్నారు.

'అబ్బె అదేం లేదండి' అని ముకుందం నసుగుతూ సమాధానం చెప్పాడు. ఆ తరువాత మరో రెండునిముషాలు అయితే

మాట్లాడి ఆయనదగ్గర శలవు తీసుకుని ఇవతలకి వచ్చేశారు

అక్కడ స్టాఫ్ అందరికీకూడ చెప్పేసి, 'వెళ్తాను అన్నట్లు అన్నగారి వంక చూసి మెట్లవేపు రెండడుగులువేశాడు సుందరం—అంతలో హఠాత్తుగా ఏదో తోచి ఒక్క అంగలోవెళ్ళి తమ్ముడిని కలుసుకున్నాడు ముకుందం — ఏమిటన్నట్లు చూశాడు సుందరం.

'సాయంకాలం త్వరగా వచ్చేస్తాను—అమ్మని వంట అదిచేసుకుని సిద్ధంగా వుండమను—అందరం సినీమాకి వెళ్దాం' అన్నాడు. అప్పటికి పదిరోజులనుంచి శశి వాళ్ళూ సినీమా అని చంపుతున్నారు. ఇవాళ రేపూ అంటూ జరుపుకువస్తున్నాడు అతను—ఇవాళ ఇంత మంచివార్త విన్న సందర్భంలో అందరికీ సరదా అయిన పని చేసి అందర్నీ సంతోషపెట్టాలనిపించింది.

అలాగే అన్నట్లు తలవూపి వెళ్ళిపోయాడు సుందరం.

సాయంకాలం ముకుందం ఇంటికి వచ్చేసరికి ఇంట్లో వుత్సాహపు పొంగు ఇంకా అల్లాగే వుంది—పేపరుముందు పరిచిపెట్టుకుని సుందరం శకుంతల ప్రకాశం చూట్టూ కూర్చున్నారు—జ్ఞాపకంవున్నంత వరకూ తమ స్నేహితులందరి నెంబర్లూ చూస్తూ ఆ వ్యక్తులు ఎదురుగాలేకపోయినా 'ఓ— కంగ్రాచ్యులేషన్సు—పోనీలే బెటర్ లక్ నెక్స్టు టైము' అంటూ కామెంటు చేసేస్తున్నారు వాళ్ళల్లో వాళ్ళే.

వాళ్ళసందడి చూసి నవ్వుకుంటూ లోపలికి వెళ్ళాడు ముకుందం— 'సుందరం పాసయ్యాడురా' తనకు తెలిసిన విషయమే అయినా మరోసారి గొప్పగా చెప్తున్న తల్లి మొహంలోకి చూస్తూ అభిమానంగా నవ్వాడు.

అతను కాళ్ళు కడుక్కు వచ్చేసరికి ఆవిడ అందరికీ ప్లేట్లలో బజారు నుంచి తెప్పించిన మైసూరుపాక్ ఇంట్లో చేసిన పకోడీలుపెట్టి తీసుకువచ్చింది—శకుంతల పేపరు వదిలి లేచి వెళ్ళి అందరికీగ్లాసులతో మంచినీళ్ళు తెచ్చిపెట్టింది.

అంతా నడవలోచేరి తలో ప్లేటూ చేతిలోకి తీసుకున్నారు— వంటగదివేపు వెళ్ళబోతున్న తల్లినిచూస్తూ, 'నువ్వూకూర్చో అమ్మా సరదాగా' అన్నాడు ముకుందం.

'మీరు తింటూ వుండండి—కాఫీ కలిపి తెస్తాను — పాలగిన్నె కుంపటిమీద పెట్టి వచ్చాను.'

'మరేం ఫరవాలేదు—అందరం మరో అయిదు నిమిషాలు ఆగుతాం — శకూ, గ్లాసులువట్టా ఏకంగా కాఫీకలిపి దగ్గరే పెట్టేసుకోవచ్చు.' అంటూ లేచాడు సుందరం.

అందరూ సరదాగా ఖబుర్లు చెప్పుకుంటూ ఫలహారాలు కాఫీ ముగించారు.

'టైమయిపోతోంది—త్వరగా బట్టలు మార్చుకుని రెడీ అవండి.' అన్నాడు ముకుందం.

'సుందరం ఇందాకనే చెప్పాడమకో —



ఆ సినిమాకేదో మీరు వెళ్ళేదగ్గరగా — వేసుకూడా ఎందుకు' అంది సుభద్రమ్మ గారు — భర్త పోయిన ఈ రెండేళ్ళలో ఆవిడ ఇంతవరకూ సినిమాలకి వాటికి వెళ్ళలేదు.

'ఏదేమిటమ్మా — వంటా అదీ చేసుకుని తయారుగా వుండమని ఖబురు పంపించాను కదా...'

'అబ్బే—పనేమీ లేదులే...'

'మరయితే ఇంకేమీ అభ్యంతరం చెప్పకు' అన్నారు ముకుందం సుందరం.

'రామ్మా — ఏమిటో నీ కసలేసరదాలు లేవు.' అంటూ గునవటం మొదలు పెట్టారు శకుంతలావాళ్ళు.

'సరేలెండి—మీ వుత్సాహాన్ని ఎందుకు కాదనాలి — అక్కడ తెలిసినవాళ్ళెవరైనా కనిపిస్తారేమోనని ఏమిటో మొహమాటంగా వుంటుంది.' అంటూ చివరికి ఆవిడా బయలుదేరింది.

సినిమానుంచి వచ్చి భోజనాలు కానిచ్చి అంతా డాబామీదకు చేరారు.

'ఇవాళ కాస్త మబ్బుగావుంది—మధ్యలో వానవచ్చి లేవదీస్తుందేమో' అనుకుంటూనే అంతా పక్కలు పరుచుకున్నారు.

సాయంకాలంనుండీ హడావిడిలోనే సరి దొరలేదు సుందరం అభిప్రాయం తెలుసుకోటం వడవచ్చు అనుకుని, 'అయితే తరువాత ఏం చదవాలనుకుంటున్నావు' అని అడిగాడు ముకుందం.

వెల్లకితలా పడుకుని ఆకాశం వంకా అక్కడక్కడా మినుకుమినుకుమని మెరుస్తున్న నక్షత్రాలవంకా చూస్తూ పడుకున్న సుందరం.

'మీ ఇష్టం' అన్నాడు అటుప్రక్కకి ఒత్తిగిల్లుతూ.

'బాగుందిరా—మా ఇష్టం ఏమిటి, చదువుకునేవాడివి నీ ఇష్టం చెప్పాలికాని' అంది సుభద్రమ్మగారు —

'నా ఇష్టం చెప్పాలంటే మరి నాకు బి. ఇ. చదవాలని వుంది...' నసుగుతూనే మనస్సులోమాట బైట పెట్టేశాడు.

ఏదో కొత్తసంగతి వింటున్నట్లు తెల్లబోయాడు ముకుందం ఒక్క క్షణం — ఆ తరువాత అతనికి మధ్యాహ్నం సంపుటన ఆ సమయంలో తమ్ముడి ముఖ కవళికలు లీలగా గుర్తువచ్చాయి — 'ఏం? ఏదైనా పెద్ద ప్లానుమీద వున్నారా' అని విశ్వనాథంగారు అడిగినప్పుడు చటుక్కున తన మొహంలోకి చూసిన తమ్ముడి కళ్లలో ఓ చిత్రమైన కదలిక, ఆ తరువాత, 'అబ్బే అదేం లేదండి' అని తను సమాధానం చెప్పినప్పుడు అతని చూపులలో తృటికాలం తారట్లాడిన నిరుత్సాహం అన్నీ గుర్తువచ్చాయి — వాడు తెలివిగా తన భావాల్ని అదుపులో పెట్టుకోటంవల్ల అవి ఆ క్షణంలో అంతగా బయటపడి పోలేదు — తనకి మరో ఆలోచన లేకపోవటంవల్ల వాటిని అర్ధంచేసుకోనూ లేకపోయాడు అప్పుడు—ఇందాక సాయంకాలం టిఫిన్ చేస్తున్నప్పుడూ — సినిమాకి వెళ్ళివస్తున్నప్పుడూకూడా ఎంతో వుత్సాహంతో మాట్లాడుతునే మధ్యలో ఓ క్షణం ఏమిటో పరధ్యానంలో పడిపోయినట్టుగా అయిపోయేవాడు — దాని భావం ఇదన్నమాట......

అన్నదమ్ములిద్దరూ మౌనంగా దిక్కులు చూస్తూ వుండిపోయేసరికి, 'అంటే ఏమిటిరా అది' అంది సుభద్రమ్మగారు ఆవిడికి కాస్త అర్థం అయ్యిందికాని తను పొరపాటుగా విన్నానేమో అనుకుంది.

'ఇంజనీరింగు చదువులానంటున్నాడు.' అన్నాడు ముకుందం.

'ఇంజనీరా. మనవూళ్ళో లేదు కదూ.'

'ఊహూ లేదు—మద్రాసు వెళ్ళాలి.'


'మద్రాసా'

'అవును మద్రాసు వెళ్ళాలి. బోలెడు డబ్బా అవుతుంది—నీ ఇష్టం ఏమిటి అని నన్ను అడిగాడు కాబట్టి చెప్పాను — మీకు ఇష్టం లేకపోతే మానేస్తానులెండి.' అన్నాడు సుందరం చటుక్కున కలుగజేసుకుని.


'ఇష్టం లేకపోవటం ఏమిటి సుందరం— అన్నీ ఆలోచించుకోవాలికదా మరి' అంది సుభద్రమ్మగారు నచ్చచెప్తున్న ధోరణిలో, 'ఉన్నవూళ్ళో చదువులు చెప్పించటానికీ, మనం అంతా గుట్టుగా కాలక్షేపం చెయ్యటానికీ సరిపోతోంది అన్నయ్య సంపాదన పొలంమీద వచ్చేడబ్బూ కలిపితే— ఇం! అలాంటప్పుడు నిన్ను పొరుగూరిలో పెట్టి నెలనెలా డబ్బు పంపించాలంటే...'

'నేనుమాత్రం ఏమన్నానమ్మా—సరదా కొద్దీ ఏదో ఆశేశాననుకో — ఓకినివేటట్లూ, వుత్సాహం వున్నంతమాత్రాన అవకాశాలు వస్తాయా' రోషంగా అన్న సుందరం గొంతులో గాద్గద్యం ముకుందం గుర్తించగలిగాడు.

సుభద్రమ్మగారికీ కొడుకుబాధ అర్ధం అయ్యింది—కాని ఏంచెయ్యగలదు. 'అలాగే చదువుకో — అదెంత భాగ్యం.' అని చెప్పగలిగే పరిస్థితులుగావు తమవి — నిస్పృహ



మీ దగ్గర చక్కని పరిశ్రమకు యోగ్యమైన ప్లాను ఉండి, కావలసిన సాంకేతిక పరిజ్ఞానముండి, అవసరమైన సామర్థ్యము ఉంటే



మీరు లఘుపరిశ్రమ నొకటి నెలకొల్పి, నడుపుటకు మేము మూలధనము ఇస్తాము!

ఇతర వివరాలు సమీపంలో నున్న
స్టేట్ బ్యాంకు ఆఫీసులో దొరుకుతాయి.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

యంగా నిట్టూర్చి మెల్లిగా అంది. 'నువ్వీ ఆ మాత్రం అర్థం చేసుకుంటే చాలు బాబూ — సరదాలు తీర్చుకోటానికైనా అదృష్టం కలిసిరావాలికదా మరి—మీ అందరి కోరికలూ తీరే యోగమే వుంటే మీ నాన్నగారి రెక్కలే పది కాలాలపాటు చల్లగావుండేవి—అన్నయ్యకూడ పెద్ద చదువులు చదివేవాడుకదా?' కష్టం సుఖం వెళ్లబోసుకుంటున్న తల్లికి సుందరం ఏమీ సమాధానం చెప్పలేదు—ఆ తరువాత మరెవరూకూడా సంభాషణ పెంచకుండా మెదలకుండా పడుకున్నారు—కాని అందరి అంతర్యం అదే విషయం గురించి ఆలోచిస్తోందని ప్రతిఒక్కరికీ తెలుసు—

తమ్ముడిని చూస్తూంటే పుట్టెడు జాలి ముంచుకువచ్చింది ముకుందానికి—తెలివైన కుర్రాడు అవకాశంలేక అన్యాయం అయిపోతున్నాడు అన్న దిగులు బాధ కలిగాయి—తను చదువుకునేరోజుల్లో భవిష్యత్తుని గురించి ఆనాడు తను కన్న కలలు వేసుకున్న నిర్ణయాలు అన్నీ గుర్తు వచ్చాయి—ఆ రోజుల్లో సర్వ సామాన్యంగానే అవన్నీ ఆలోచించుకున్నాడేకాని తనేదో దురాశకు పోతున్నానని కాని అందని పళ్లకి అర్రులు చాస్తున్నానని కాని ఒక్కసారిఅయినా అనిపించలేదు—కాని—అదేం చిత్రమో తమన నిర్ణయాలు సంకల్పాలు ఎంత న్యాయమైనవి, సక్రమమైనవీఅయినప్పటికీ భగవంతుని దృష్టిలో అమోదయోగ్యం కాకుండానే పోతాయి ఒక్కొక్కసారి—

ఎంతో చదువుకోవాలనీ ఏదో అయిపోవాలనీ తెగ మురిసిపోయిన తను చివరికి గుమాస్తా వుద్యోగంతో తృప్తి పడవలసి వచ్చింది—గారడీలాంటిదేదో జరిగి, అనుకోని అదృష్టం ఏదో కలిసివస్తే తప్ప తనకీ వుద్యోగంనుంచి విముక్తి వుండదు—ఏడాదికి వచ్చే ఐదో పదో ఇంక్రిమెంటుతో సంతృప్తిపడుతూ జీవితం వెళ్లదీసేసుకోవాలి—గుమాస్తాగా జీవితం ప్రారంభించి గుమాస్తాగానే కన్నుమూసినవాళ్లు ఎంతోమంది వున్నారు—వాళ్లలో తనూ ఒకడు—అంతే—

తనలాగే ఏదూ ఓ డిగ్రీ సంపాదించి, ఆ తరువాత బ్రతుకుతెరువు చూసుకోవాలా—తన ఆవాయితీనే ఏడికీనా—ఉహూ వీల్లేదు. వీడ్ని పెద్ద చదువు చెప్పించి పెద్ద వుద్యోగస్థుణ్ణి చేస్తాను మరి డబ్బు—ఆనాడు అది లేకనేకదా తను చదువు మానుకున్నాడు—కావచ్చు. కాని అప్పటికీ ఇప్పటికీ తమ పరిస్థితులలో తేడా వుంది—ఆ రోజుల్లో వెయ్యి రూపాయిలపైగా వున్న అప్పు ఆస్తమానూ గుర్తు వచ్చి తన మనస్సుని గందరగోళ పెట్టేసేది—పైగా తండ్రి పోయిన కొత్త—ఏది ఆలోచించాలన్నా ముందు దుఃఖం ముంచుకు వచ్చి మనస్సు చెదిరిపోయేది—

కాని, ఇవాళ—తను కాస్త నిలదొక్కుకుని మరొకరికి కాస్త చెయ్యి ఆసరా ఇవ్వగలిగే స్థితిలో వున్నాడు— 'అవును—సుందరం నువ్వేం దిగులుపడకు—నాన్నగారు లేకపోయినా నేను వున్నాను—నిన్ను నేను చదివిస్తాను—నువ్వు కోరిన ఇంజనీరుని చేస్తాను—ఆ శేషగిరి, మురళీ వాళ్లంతా వెళుతున్నారని నువ్వేం చిన్నబుచ్చుకోనక్కర్లేదు—నేనూ నిన్ను పంపిస్తాను—'అనుకున్నాడు.

ఆ నిర్ణయానికి వచ్చాక అతని మనస్సెంతో శాంతిగానూ తృప్తిగానూ వుందనిపించింది.

చల్లటి గాలి మెల్లిగా వీస్తూంటే కమ్మగా నిద్రపట్టింది.

తెల్లవారి అతను ఆ విషయం చెప్తూంటే కాఫీ కలుపుతున్న సుభద్రమ్మగారూ ఆ ప్రక్కనే తల వంచుకుని ముభావంగా కూర్చున్న సుందరం ఒక్కసారిగా తెల్లబోయారు

'బాగా ఆలోచించు ముకుందం—పరుగెత్తి పాలు తాగేకంటే నిలబడి నీళ్లు త్రాగటం మేలు. వాడేదో సరదా పడ్డాడని నువ్వూ అదేమాటంటావేమిటి — చివరికి మనం తూగగలమా' అంటూ అనుమానం వెలిబుచ్చింది ఆవిడ.

'వద్దులే అన్నయ్యా—నేనిక్కడే ఏదో చదువుకుంటాను—నిన్న కాస్త బాధపడిన మాట నిజమే అనుకో.' అంటూ చెప్పబోయాడు సుందరం.

'నేను అన్నీ ఆలోచించాను—లెక్కలు వేశాను—ఈ రెండేళ్లూ అంటే పదిహేను వందలదాకా అప్పు తీర్చాం కనక కాస్త కట కట అనిపించింది—ఇప్పుడా బాధేమీ వుండదు—కాస్త ఇబ్బంది అయినా సర్దుకుందాం—మరేం ఫరవాలేదు—ఒరే—నువ్వు ఇవాళే ప్రాస్పెక్టస్‌కి వ్రాసి తెప్పించుకుని అప్లికేషనూ అదీ పెట్టెయి.' అన్నాడు వాళ్ల అభ్యంతరాలని కొట్టిపారేస్తూ.

సుందరం కళ్లల్లో, మొహంలో చిత్రమైన కాంతి, సంతృప్తి మెరిసిపోయాయి—ఇంక ఆ కాఫీచుక్కలు కూడ గొంతులో పోసుకోకుండా వీధిలోకి వెళ్లిపోయి స్నేహితులని కలుసుకుని ఆ శుభవార్త అందించి రావాలనిపించింది.

'సరే—మీ ఇష్టం—నాకేం తెలుస్తుంది కనక' అంటూ ఆప్యాయంగా, గర్వంగా కొడుకులవంక చూసుకుంది సుభద్రమ్మగారు.

'నువ్వు డాక్టరువి కావాలిరా' అంది శకుంతల ప్రకాశానికి కాఫీగ్లాసు అందిస్తూ.

'అవుతాడు — అక్కయ్య ఆశీర్వదించిందిగా' అన్నాడు సుందరం.

'ఆ—ఖబుర్లు చెప్పటంకాదు కాని నాకు మద్రాసునుంచి ఏం తెస్తావో చెప్పు' నిలదీసినట్లే అడిగింది చిన్నన్నగారివైపు చూపులు తిప్పి.

'మొగుడ్ని' ముకుందం సమాధానం.

అంతా ముసిముసిగా నవ్వుకుంటూంటే శకుంతల మూతి మూడువంకర్లు తిప్పుకుంది.

అందరికంటె అలక్ష్యంగాలేచి, పెరటి పిట్టగోడమీద కూర్చుని హడావిడిగా మొహం కడిగేసుకుని, అదరా బాదరా పరికిణితో ఆ తడిమొహం తుడుచుకుంటూ హడావిడిగా వస్తున్న శశి అన్నగారి సమాధానం వినిపించుకోకుండా.


'సంక్రాంతికి తీసుకురావాలిరా' అంది ముద్దుగా.

అంతా ఒక్కసారి ఫక్కుమనటంతో వాతావరణం మరీ ఉల్లాసంగా మారిపోయింది.

ఎలాగో స్నానం అవీ అయిందనిపించుకుని స్నేహితులని కలుసుకోటానికి పరుగు తీశాడు సుందరం.

ఆ తరువాత సంగతంతా విన్న విశ్వనాథంగారుకూడ మొదట కాస్త తెల్లబోయినా చివరికి మనస్ఫూర్తిగా అభినందించారు.

'అవాళ నువ్వు మీ తమ్ముడిని తీసుకొచ్చినప్పుడే ఈమాట నోటి చివరిదాకా వచ్చింది. కాని నీ సుఖపు బరువులు ఆలోచించకుండా అలాటి సలహాలివ్వటం బాగుండదని వూరుకున్నాను ...ఆ వెంకటరత్నం ఒక్కలా ఎగిరెగిరిపడుతున్నాడు. మనవూరికంతటికీ తన కొడుకు ఒక్కడే ఇంజనీరు కాబోతున్నట్లు — బ్లాకు మార్కెట్లులో వంచిని దోచుకుని బోలెడు గణించిన తను కొడుక్కి పెద్ద చదువు చెప్పించటం ఓ గొప్ప అనుకుంటున్నాడేమో— మీవాడూ వెళ్ళాడంటె విని సిగ్గు తెచ్చుకుంటాడు... పిల్లల వుత్సాహానికి మన చేతనయినంత వరకూ ప్రోత్సాహం ఇవ్వాలియ్యా—నాకు చాలా సంతోషంగా వుంది—ఎప్పుడయినా అవసరం అయితే వందా, రెండొందలు ఆఫీసులో లెఖ్క వ్రాసి తీసుకెళ్తావుండు— నువ్వు అంత బరువు నెత్తిన పెట్టుకున్నప్పుడు ఆమాత్రం చెయ్యి ఆసరా ఇవ్వటం నాకేం కష్టంకాదు...' తండ్రిలాంటి ఆయన మాటలు వింటూంటే ముకుందం కాళ్ళు సంతోషంతో భూమిమీదే నిలవలేనట్లయింది—ఫరవాలేదు నేను తీసుకున్న నిర్ణయం అందరి ఆమోదాన్ని అందుకోగలిగేదీ వదిమంది ప్రోత్సాహాన్ని పొందగలిగేదీ అని పొంగిపోయాడు—అయితే అందరి ఆలోచనలూ ఒక్కలా సాగవని అతను తెలుసుకోటానికి ఎక్కువకాలం పట్టలేదు—ఒకరిద్దరు పెద్దమనుష్యులు తమంత తాము కల్పించుకుని పలకరించి, 'తమ్ముడిని మద్రాసు పంపి చదివిస్తున్నా' అని అడిగి మరీ తెలుసుకుని ఆపైన తోచిన సలహా లివ్వటం మొదలుపెట్టారు. 'మేమిలా అంటున్నామని ఏమీ అనుకోకు—నువ్వు చిన్నవాడివి బొత్తిగా లోకానుభవం లేదుకదా అని చెప్తున్నాం—కీడెంచి మేలెంచమన్నారు. ఆ నాలుగేళ్ళ చదువు నాలుగేళ్ళలో పూర్తవుతుందన్న మాటేమిటి, మన శంకరయ్యగారి అబ్బాయి సరిగ్గా ఎనిమిదేళ్ళు చదివాడు — అహా — మీ తమ్ముడు చాలా తెలివైనవాడే అనుకో—అయినా ఇతనొక్కడే కాదుకదా, ఇంకో తమ్ముడూ చెల్లెళ్ళూ వున్నారు — కావ్యాలూ కథలూ వున్నాయి...' అంటూ ధోరణిలా సాగిపోతున్నవాళ్ళ మాటలు వింటూంటే ముకుందం మనస్సు కలుక్కుమంది. నేను తొందరపడి సాహసించాననుకుని తెలుసుకుని ఆప్పటికి మంచివి పరుగు



మన పూర్వీకుల దృష్టిని ఆకర్షించిన జంతువులలో కందిరీగ ఒకటి. అయితే వీటిలో చాలా జాతులున్నాయి. కావ్యాల్లో, పురాణాల్లో ప్రసిద్ధికెక్కింది భ్రమరం, లేక తుమ్మెద. (తేనెటీగ అనేది వేరు. అదే భ్రమరం అంటామేమో!). కందిరీగలు కుట్టడం వల్ల మనకు బాగా పరిచయం. కాని వీటి అలవాట్లు కొన్ని చాలా చిత్రమయినవి. మానవులకన్న ఎంతో ముందుగానే కాగితం తయారీని, కుండల తయారీని నేర్చుకొన్నాయి. తమ గూళ్ళను వీటి సహాయంతోనే కట్టుకొంటాయి.

అమ్మోఫీలా అనేది సన్నని పొడవైన నడుముతో ఉండే కందిరీగ. భూమిలో గోతులు త్రవ్వి గూడు కట్టుకొంటుంది. అయితే గుడ్లు పెట్టేముందు, గొంగళి పురుగుల కోసం వెతుకుతుంది. వెంట్రుకలు లేని గొంగళిపురుగును పట్టి తన కొండిలో కాటువేస్తుంది. పాపం ఆ గొంగళిపురుగు దీనికి పథ్యం కాకుండా ఉండడానికి ఎంతో అవస్థ పడుతుంది. కాని కాటుపడే వడగంతో మూర్ఛపోతుంది. అంతేకాని చావదు. అలా మూర్ఛస్థితిలో సుమారు వారం రోజులు ఉండేట్టు దానికి 'అనెస్థీషియా!' జరుగుతుంది ఆ స్థితిలో దానిని కందిరీగ గూడులోకి తీసికొనిపోయి దాస్తుంది, తనగుడ్లు పెట్టడానికి, ఈ గొంగళికి సంబంధం ?

తన రాబోయే సంతానానికి ఈ గొంగళిపురుగే ఆహారం. దానిమీదే ఒక గుడ్డు పెడుతుంది. తరవాత గొయ్యిని అతి జాగ్రత్తగా క్రమపద్ధతిలో కప్పిపోతుంది. అక్కడ ఏదో ఉన్నట్టు ఎవరికీ అనుమానం తట్టకూడదని దాని తాపత్రయం.

రెండు రోజుల్లోనే గుడ్డునుంచి పిల్ల వస్తుంది అది లార్వా. తల్లిలాగా ఉండక, పురుగులాగా ఉంటుంది. గొంగళి పురుగును తిని ఇది కందిరీగ అవుతుంది. చావకుండా తెలివితప్పి ఉంది కాబట్టి గొంగళి కుళ్ళిపోదు.

ఈ విధంగా మరోజాతి కందిరీగ కూజాలలాగా మట్టితో గూళ్ళు కడుతుంది. వీటిని మన ఇళ్ళల్లో కూడా కుర్చీలకు అలమారాలకు అంటిస్తుంది. చిన్నచిన్న గొంగళి పురుగుల్ని దీనిలో కూరి వాటిమీద గుడ్లు పెడుతుంది. అవే రాబోయే సంతానానికి ఆహారం

అందుకే మనవాళ్ళు 'భ్రమర కీటక న్యాయం' అంటారు. భ్రమరం కొన్ని కీటకాలను (గొంగళిపురుగులు) తెచ్చి, గూట్లో పెట్టి వాటిచుట్టూ ప్రదక్షిణలుచేసి, మాయచేసి వాటిని తన స్వంత పిల్లలుగా (కందిరీగలు) మార్చుకొంటుందని మనవారు భ్రమించారు !

—జమ్మి కోనేటిరావు.

ఆశలూ అనుభవాలూ

పెడుతున్నా అనిపించింది ఒక్కక్షణం— సరేకానీ, దీని అంతూ చూద్దాం అనుకున్నాడు మరుక్షణంలో—

సీటుదొరికే సుందరం ప్రయాణానికి రోజుకూడ నిర్ణయమ్మైన దగ్గిరనుంచి ఇంట్లో సందడి మరీ ఎక్కువయింది.

తమ్ముడికి రెండుజతల బట్టలు కుట్టించాడు.

'చూడు సుందరం నేను చెప్తున్నానని ఏమీ అనుకోకు ... నాకయినా పొరుగూరు వెళ్ళి చదువుకోటం హాస్టల్లో వుండటం అనుభవం లేదనుకో—అయినా చెప్తున్నాను — ఈ వయస్సు ... విద్యార్థి దశ మన జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం — కుదురుగా చదువుకుని జీవితంలో పైకి రావటానికి ఎంత అవకాశం వుందో, భవిష్యత్తు పాడుచేసుకోటానికీ అంతే అవకాశం వుంది—అయ్యో ఆనాడు కాలం వృథా చేసుకోకుండా మరి కాస్త శ్రద్ధ పెట్టి వుంటే ఎంత బాగుండేది అని ఆ తరువాత మనం ఎంతగా పశ్చాత్తాపపడినా ప్రయోజనం వుండదు...'

అతనిమాటలనే మరికొంచెం విపులంగా చెప్పింది సుభద్రమ్మగారు, డబ్బువిషయంలో కూడ కొంచెం జాగ్రత్తగా వుండు బాబూ— లేనిపోని అలవాట్లేమీ చేసుకోకు...'

'మీరింతగా చెప్పాలా నాకామాత్రం తెలియదా అమ్మ' అన్నాడు సుందరం చిన్నబుచ్చుకున్నట్టు—

'తెలియదని కాదనుకో— ఏదో మా తాపత్రయం—ఆరాటం అలా వుంటాయి ఏమీ అనుకోకు.' అని ఓరోజు వూరుకుని మళ్ళీ మర్నాడు ఏదో హఠాత్తుగా గుర్తు వచ్చినట్టు, 'ఇదుగో సినిమాలకి నాటకాలకి అతిగా వెళ్ళకు— సిగరెట్లు అవీ అలవాటు చేసుకోకు' అంది ఆవిడ.

'ఊరికే కబుర్లతో, షికార్లతోటి కాలం వృథా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకో' అన్నాడు ముకుందం మరోరోజు.

అత్తవారింటికి పంపించే ఆడపిల్లకి బోధించినట్టు ఎన్నో బుద్ధులు గరిపి మరెన్నో జాగ్రత్తలు చెప్పి నాలుగురోజుల తరువాత అతన్ని రైలు ఎక్కించారు.

(ఇంకావుంది)

వారఫలం

22-8-1969 శుక్రవారం మొదలు
28-8-1969 గురువారం వరకు

మేషం: అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: కొన్ని వ్యవహారాల్లో మీరు ప్రయోజనంలేని శ్రమకు గురికాగలరు. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

కర్కాటకం: ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

సింహం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పోటీవారితో మాట పట్టింపులు తగవు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య: ఏ వ్యవహారంలోను విశేషమైన ఫలితం లభించదు. పోటీవారిలో గౌరవం లభించగలదు. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— అధికవ్యయం జరుగుతుంది. బంధువులకు సహాయం చేయగలరు.

తుల: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. మిత్రుల సహాయం లభిస్తుంది.

స్త్రీలకు— శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అనుకూల వార్తలను వింటారు.

ధనుస్సు: వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభించగలదు. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం: లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

స్త్రీలకు— అధికవ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.


కుంభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. వారంమధ్యలో మీ శాలాకాలు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం: అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రతిష్ఠలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో ప్రయాణాలు వాయిదా పడతాయి. అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

—మహేష్





జెనటిక్స్

తాసేంద్ర ప్రసాద్

'అరేయ్, అసలు నీ జెనటిక్స్ అంటే ఏమిటిరా ? చంపుతున్నావు—నిక్షేపం లాంటి పిల్లను పెళ్లిచేసుకొంటా | నన టానికి, జెనటిక్స్ జెనటిక్స్ అంటూ'— కొంచెం విసుగ్గా అన్నాడు బాబాయ్.

బాబాయ్ నాకన్న 5 సంవత్సరాలే పెద్ద. అందుకే మామయ్య తన కూతుర్ని నా కంటగట్టటానికి బాబాయ్‌ను ప్రయోగించాడు;

'జెనటిక్స్ అంటే,—అంటేనా, మరి, తెలుగులో సరియయిన పదంబు దొరుకుట లేదు. తట్టుటలేదు. అది, జన్యుశాస్త్రము, ఊ! జీవపరంపరల శాస్త్రము—ఊహూం కాదు. వంశపారంపర్య శాస్త్రంబు, అహా, అవతిమిటంటే...'

'నీ మొఖం' బాబాయ్ విసుగు,

'ఉండు బాబాయ్, నేను ఆ పదాన్ని అనువదించలేక పోయానుగాని నిర్వచిస్తానుగా. మరి తాతయ్య వంకీలజుట్టు నీకుందిగదా, బామ్మ దొప్ప చెవులు నీకొచ్చాయిగదా, అమ్మ సొట్టబుగ్గలు సరోజ కొచ్చాయిగదా, అవ్విధంబుగా, పోలికలు, ఏవంశములో ఎలా ఉంటాయి, పూర్వపు తరాలలోని గుణాలు, ఆకార వికారాదులు ఆతరువాత తరాలకి ఎలా సంక్రమిస్తాయి, వాటి తీరుతెన్నులు,— అలాగే కొన్ని వ్యాధులు, మెల్లకన్ను లాంటి గుణాలు, మొదలగునవన్నీ నేను చదువుకున్న జెనెటిక్స్ శాస్త్రం వివరిస్తుంది. (గుక్క త్రిప్పుకోకండా గంభీరోపన్యాసంచేసి కొలర్‌గుండీని మెలివేస్తూ వించాని బాబాయిన్ని నా ఉపన్యాసం విన గలిగిన ఓపికను మెచ్చుకొంటూ, 'ఏమంటావ్' అన్నట్లు చూచాను.

'అదంతా సరేగాని జెనటిక్స్‌గారూ, మరి నీ జెనటిక్స్‌కూ, మే న రి కా ని కి సంబంధ మేమిటండీ ! వివరింపగోర్తాను.' ఎగతాళి స్పష్టంగా కనబడింది ప్రశ్నలో.

'మీరు రక్తస్పర్శ, రక్తసంబంధం లాటి మాటలను వాడతారుగదా! ఒప్పుకుంటారుగదా, మేనరికములవలన రక్తనిష్ఠరమైన గుణాలు అన్నీ బలహీనమగుతాయి. అసలు జీవపదార్థం నిర్వీర్యమగుతుంది. (బాబాయ్ మొఖంలో విసుగు నీరసం తెప్పిస్తున్నది. అయినా ఉత్సాహంగా మొదలు పెట్టాను.) కొత్త రక్తాల కలయికలవలన క్రొత్తబుద్ధులు, మేధ విస్తరించడంలాంటి ఆరోగ్యకరమైన విశేషాలు జరుగుతాయి. (బాబాయి ముసిముసినవ్వు). అసలు మన రాధాయిగాడ్ని చూడు. వాడెంతటి ఫూల్.' (బాబాయి వికటంగా నవ్వడం ప్రారంభించాడు : నాకు భావోద్రేకం వచ్చేస్తున్నదె, వచ్చేసించి. వాడి తమ్ముళ్లందరికి అన్ని రకాల రోగాలు. ఇదంతా మామయ్య మేనరికం చేసుకోవడంవల్లనేగదా (మా రెండో మామయ్య లెండి.) అసలు మనదేశం పిల్లల్ని చూడు, విదేశీయుల్ని చూడు. అ స లు ఆరోగ్యవంతమైన పిల్లలు, కావాలంటే మేనరికాలు గీనరికాలు చేసుకోగూడదు. అసలు ఆంధ్రదేశంలో......'

'అదంతా నాకు తెలవదు. ఆఖరుసారిగా అడుగుతున్నాను. సీతను చేసుకొంటావా? కోవా?' సీరియస్‌గా అడిగాడు బాబాయ్.

'నేను ఇంకా ప్రాతకాలపు ఆచారాల్ని ఆచరించను ఆదరించను' నిశ్చయంగా అన్నాను

'నీ ఖర్మ'.

'అసలు చాలవరకు మొక్కలుగూడ పరపరాగ సంపర్కాన్నే కోరుకొంటాయిగాని...'

నే చెప్పేది వినిపించుకోకుండా మేడ మీదకు నాన్నదగ్గరకు వెళ్లిపోయాడు.

నవ్వుకున్నాను. విజయగర్వంతో 'జై జెనెటిక్స్' అంటూ బజారుకు బయలుదేరాను.

దుర్గాపాన్‌షాప్‌దగ్గర రాజారావు అగుపడ్డాడు. వాడితో పార్కుకెళ్లి కూర్చున్నా. మాటలమధ్య చిన్న గా సిగ్గుపడుతున్నట్లుగా అన్నాడు. 'ఒచ్చే ఆగస్టులో నా పెళ్లిట.'

"నీకు తెలియనేమిటా కాబోయే శ్రీమతిగారి దేహాగాను కట్నంబెంత? కన్నుల వైశాల్యం ఎంత'.

'కట్నం సంగతి నాకు తెలియదుగాని, కన్నుల వైశాల్యము 2 చదరపు అంగుళములు' అన్నాడు రాజారావు. (వాడు ఇంజనీరులెండి.)

'వ్వాట్! ఆపిల్ల నీకు బాగా తెలుసా'

'ఆఁ! మేనరికం'

'ఆయ్! ప్పావ్. జెనటిక్స్ ఒప్పదు.' కొంచెం ఉద్వేగంగా అన్నాను. 'అరేయ్ ఇంజనీరూ, మా శాస్త్రం మీ పెళ్లి ఒప్పదుగదా మరి.'

నవ్వుతూ అన్నాడు వాడు. 'జెనటిక్స్ జనారణ్యం, అది చిన్నప్పట్నించీ అనుకొన్న సంబంధం; అయిన సంబంధం.'

ఇక ఆ డాములు కట్టేవాడికి, డాన్ గాడికి నవ్వుచెప్పలేనని తెలుసుకొని ఇంటికి బయలుదేర దీశాము. ఛీఛీ ఎక్కడచూసినా ఆ దురాచారమే. ఖండించవలె.

* * *

రాత్రి భోజనాలయిం తర్వాత ఆరు బయట కుర్చీల్లో కూర్చున్నాం. చుక్కలలో నాన్నతో కూర్చున్నాను. బాబాయ్ అమ్మకేదో సంజ్ఞచేయడం లీలగా కనబడింది. అమ్మ మొదలుపెట్టింది. 'శంకరం మామయ్య ఊరు ఒకసారి వెళ్లిరావాలి.'

'ఎందుకు? నేను వెళ్లను' నాగొంతు నాకే కర్కశంగా వినిపించింది.

'ఆ వింతవెట్నులు అవీ కొట్టేయించాడుట. వాటి తాలూకు డబ్బు పంపుతానన్నాడు. ఇంకా పంపలేదు. మనివెళ్లి తీసుకురా' కొంచెం ఆగి మళ్లీ అన్నది. 'మా అన్నకూతుర్ని నువ్వేం చేసుకో నవసరం లేదులే. డబ్బిప్పుడు అవసరం.'

నేను ఆలోచనలో పడ్డాను. నేనా ఊరు వెళ్లక 10 సంవత్సరాలయ్యింది. మా పొలాలు మామయ్య అజమాయిషీ చేస్తుంటాడని నాకు తెలుసు. నేను ఇంకో విషయం కూడ ఆలోచించాను. నే వెళ్లి వెక్కిర్తగా, నిర్మొహమాటంగా నా అభిప్రాయాల్ని వాళ్లతో చెబితే ఈమధ్యవర్తుల బెడద తప్పిపోతుంది. ఇవన్నీ ఆలోచించి 'ఊఁ, సరే,' దేన్నో ధ్యాన వెళతాను' అన్నాను.

ఆరోజు నవ్వు దాచుకొంది. 'వచ్చేటప్పుడు పదిన్ని, సారీ, సీతవిక్కులను తీసుకొనిరా' అంది. అది మొట్టికాయ తినక తప్పలేదు మరి.

ఆ ఊరు మా ఊరుకు 36 మైళ్ల దూరంలో ఉంది. తెల్లవారుజామున ప్యాసెంజరుట్రైల్లో రద్దీమధ్య ఒక కాలు ఒకాయన కాలు మీదపెట్టి రెండోకాలు మీద పెట్టాలో తెలియకుండా ఉన్న మది

ఇంతలో కిటికీలోంచి స్టేషనుకొచ్చిన పరోజ వెక్కిరింతమొఖం కనబడింది. రైలు దిగేద్దామనుకున్నాను. రైలు బయలుదేరింది. ఆ ముప్పైమైళ్ళు ఆతిసుతారంగా ప్రయాణంచేసి 9 గంటలప్రాంతంలో ఆ ఊరు (అది ఊరా!) చేరింది రైలు. నిశ్శబ్దంగాఉన్న ఆ స్టేషనులో నాతోపాటు మరి యిద్దరు దిగారు, బెణికినకాళ్ళను నలిగిన చేతులను సరిజేసుకొంటూ నా బాగ్ తీసుకొని బయలుదేరాను (గ్రామం స్టేషన్కు పావుమైలుదూరంలో ఉంది. ఆలోచిస్తూ ఎదురుగాఉన్న కాలిబాటమీద నడుస్తున్నాను. మామయ్యకు మొత్తం నలుగురు సంతానం. సీతగాక ఇంకో ఇద్దరాడపిల్లలు, ఆ తర్వాత శేషగిరిగాడు.

ఊరు కొద్దిగా మారింది. గుడిసెల్లో హోటళ్ళు, రెండుమూడు డాబాయిళ్ళు, దర్జీకొట్లు వెలిశాయి. నన్నందరు జూలో చూసినట్లు చూస్తున్నారు. సిగ్గేసింది. ప్రక్కనున్న కొట్లో ఏదో కొంటున్న శేషగిరిగాడు చూసి పరిగెత్తుకుంటూవచ్చి, ఏం బావా రైలిప్పుడే వచ్చిందా, పదపద అంటూ నా బాగ్ తీసుకొని పరిగెత్తుకుంటూ పోబోయి వెనక్కొచ్చి 'మవిల్లు తెలుసా' అనడిగి వెంటనే దూసుకుపోయాడు బాణంలాగ—ఇంట్లో చెప్పడానికి కాబోలు.

మరో రెండు నిముషాలకే నేను వాళ్ళయింటి ముందున్నాను. అత్తయ్యా పిల్లలూ అంతా వసారాలో ఎదురుచూస్తున్నారు. 'రా జనార్దనం రా' అంటూ ఆహ్వానించింది. గబగబా మెట్లెక్కబోతుంటే క్రిందుగాఉన్న ఆ వసారాకప్పు నా తలను

జెనటిక్స్

పరామర్శించింది. ఓ అజ్ఞాతమైన గొంతుతలూకు కిసుక్కు శబ్దం. అక్కడే ఒక మంచం వాల్చిఉంది కూర్చున్నాను. ఇంతలో ఓ పిల్ల చెంబెడునీళ్ళు తెచ్చి ప్రక్కమంచి బోలెడు సిగ్గుపడింది!

'ఏం సీతా బాగున్నావా' పరామర్శించాను.

ఆ పిల్ల సిగ్గుపడుతూనే కిసుక్కుమంది. నా ఒళ్ళు మండింది.

'నేను రాజ్యాన్ని బావా' మళ్ళీ నవ్వబోయి తల్లి బెదిరింపుతో ఆగింది. 'సీత లోపలుంది'

అయ్యో, నా తప్పు హిమాలయ పర్వతమంతటేది.

'జానులే మేమెక్కడ గుర్తున్నాము నీకు. నీవు పట్నంవాడివి మరి. అన్నట్లు హైదరాబాదులోనే గదూ నీ ఉద్యోగం' విష్కారం అతిగా ధ్వనించలేదు.

'అవును' నీర్సంగా అన్నాను.


అత్తయ్య ఇంకొన్ని కుశలప్రశ్నలు వేసిన అనంతరం 'కాఫీ తెస్తానుండు' అంటూ లోపలికి పోయింది.

'అమ్మయ్య' అనుకొన్నాను. నామటుకు పిల్లలు మూగారు. శేషగిరీ ఏం చదువుతున్నావురా'

'తొమ్మిది'

'నీవు రాజ్యం'

'పదోది' నవ్వాగేటట్లు లేదు ఆ అమ్మాయికి. నా గొట్టం ప్యాంటు కారణమైయుండనోపునా!



'సీతే?' ఆ అమ్మాయిపేరు నాకు తెలువదు నోట్లో వేలేసుకొని, పరికిణీ ఎగదోపుకుంటూ ఇంట్లోకి పారిపోయింది.

రాజ్యం పెద్దగా 'హి హి హి' అంది.

అప్రయత్నంగా ప్రక్కకు తిరిగిన నాకు కిటికీతలుపు సందునుండి ఒక కాటుకకన్ను స్పష్టంగా కనబడింది. వెంటనే అది అదృశ్యమైంది. గాభరాగా 'మెండల్'ని తలుచుకొన్నాను. (మెండల్ జెనటిక్స్శాస్త్ర మూలపురుషుడు లెండి)

ఇంతలో అత్తయ్య 'సీతా యీ కాఫీ మీ బావకివ్వు' అంది.

'డాబ్జాన్స్కీ, డాబ్జాన్స్కీ' అనుకొంటుండగా రాజ్యం గబుక్కున లోపలికిపోయి తెచ్చి యిచ్చింది. ఈ పిల్ల నవ్వకుండా ఉండలేదా అని ఆలోచిస్తూ త్రాగుతుంటే గాంద్రుమని శబ్దంవచ్చింది. ఉలిక్కిపడ్డందుకు తెల్లని ప్యాంటుకు నల్లని కాఫీమరకలు అది ఎద్దురంకే. ఈసారి పిల్లలందరూ కోరస్గా నవ్వారు. ఆ తర్వాత అజ్ఞాతవ్యక్తి తాలూకు కిసుక్కు.

ఇంతలో అత్తయ్య 'స్నానానికిరా జనార్దనం' అన్నది. నా బాగ్కోసం అటూ ఇటూ చూసి, ఇందాక కన్పించిన గదితలుపు దగ్గర దాన్ని కనుగొన్నాను. తువాళ్ళు తీసుకోగానే మళ్ళీ బాగ్కోసం చూస్తే అది అదృశ్యం. వంటయింటివైపు బయలుదేరుతుండగా ఆ తలుపు దగ్గర ఒక నీలం పరికిణీ తాలూకు జరీఅంచు గబా గబా ప్రక్కకు జరిగిపోయింది. ఇక లాభంలేదని మనిషిలోఉండే X, Y క్రోమోజోముల గురించి ఆలోచిస్తున్నట్లనుకొని దొడ్లోకి వెళ్ళాను.

స్నానంచేసి వాకిట్లోకొచ్చి బట్టలు కట్టుకుందామంటే సంచీలేదు. అత్తయ్యను పిలుద్దామనుకొంటుండగా వెనక బల్లమీద చప్పుడు. వెనక్కు తిరిగేసరికి నా ఆకుపచ్చ చేలిసంచి 'హలో' అంది'. లాల్చీ పైజమా తీసుకొని దస్తీకోసంమళ్ళీ సంచివైపు తిరిగేసరికి అదృశ్యం ఈ మధ్యనే చూసిన హీరో అదృశ్యమైపోయి గమ్మత్తులుచేసే చిత్రం గుర్తొచ్చింది.

మధ్యాహ్నమవుతుండగా మామయ్య వచ్చాడు. కుశలప్రశ్నలు. నే వచ్చిన పని గూడ చెప్పాను. మూడుగంటలకు నిద్రపట్టింది. లేచేసరికి 5 గంటలు. 'అయ్యో ఎంతసేపు నిద్రబోయాను' అనుకుంటూ లోపలికి పోబోయేసరికి చిన్నగా మాటలు

జెనటిక్స్

వినబడుతున్నాయి.

'ఆ వాకిట్లో వడుకొన్నాయన ఎవరే సీతా.'

'మాబావ' ఎంత గర్వం ధ్వనించింది.

'ఏం చేస్తాడు'

'హైద్రాబాదులో లెక్చరరుద్యోగం'

'ఈయన్నైనా నువ్వు పెళ్ళిచేసుకొనేది.

నా గుండె 'క్రోమోజోమ్స్, క్రోమోజోమ్స్' అంటూ కొట్టుకుంటున్నది.

సన్నగా వినపడింది. 'ఊ' గొంతులో కొద్దిగా తన్మయత్వం.

నేను ధర్మసందేహంలో పడ్డా. సీత నన్నారాధిస్తున్నది.

నాకో గమ్మత్తు చేద్దామనిపించింది. గబగబా లోపలికి వెళ్ళాను. నన్ను చూసి వాళ్ళిద్దరూ కంగారుగా లేచి నిలబడ్డారు. సీతను గుర్తుపట్టాను. పరికిణీలసీత ఎంత పెద్దదైంది. ఆడవాళ్ళెంత తొందరగా ఎదిగిపోతారు. అప్పుడు సీతని చూస్తే వెన్నెలరూపం ధరించిందా అనిపించింది. కాశ్మీరదేశపు సౌందర్యం కళ్ళు విప్పుతున్నట్లనిపించింది. ఇంద్రధనస్సు జ్ఞాపకం వచ్చింది. గాలికి ఊగుతున్న పచ్చని వరిచేలు గుర్తుకొచ్చాయి (సినిమాలో చూసినవే.) అపుడు 'మెండల్స్' మర్చిపోయాను. 'దాబ్జాన్స్కీ ఇప్పుడే వస్తా' అంటూ వెళ్ళిపోయాడు నా బుర్రలోంచి. ఆ వచ్చిన సీత ప్రెండు 8 వంకర్లు తిరిగి, తొమ్మిదో వంకరకు గుమ్మంచేరుకొని, 'నే వెళ్తున్నా సీతా' అంటూ వెళ్ళిపోయింది.

'అత్తయ్యా వాళ్ళేరి?' ధైర్యంచేసి ప్రశ్నించాను.

'రామనాథంగారింటికివెళ్ళింది' కంఠంలో మర్యాద ఉంది. ఆమె కాలిబొటనవేలితో లేపిన మట్టిబెడ్డ నా కాలిముందు పడింది. ఆమెను ఇబ్బందిపెట్టడం ఇష్టంలేక 'స్నానం చేస్తాను' అన్నాను.

నేను దొడ్లోకి వెళ్ళి మొఖం కడుక్కుంటుండగా సబ్బు తెచ్చింది. ఆ తర్వాత తువ్వాలందించింది. 'ప్రొద్దటి అదృశ్యవ్యక్తి నివేనా' వహీదారహ్మాన్‌లాగ సిగ్గుపడింది.

మళ్ళీ నులకమంచం. 'ఇదుగో బావా కాఫీ'. కాఫీ తియ్యగా ఉంది. కాఫీకన్నా 'బావా' అన్న పిలుపేనేమో.

'నువ్వుహెచ్‌యస్‌సి ప్యాసయ్యావుగమ్మా.'

'ఊ' నవ్వింది.

'ప్రొద్దుట్నించీ చాలా సిగ్గుపడుతున్నట్టుందే.'

ఈసారి నిజంగా సిగ్గుపడింది.

'దాబ్జాన్స్కీ చేసుకున్నావుగా'

'సారీ' నవ్వాను. 'నువ్వు చాలా మారిపోయావుగదా.'

సన్నగా నవ్వింది. డాబ్జాన్స్కీ వచ్చి' ఆమె పొట్టబుగ్గలు 'డామినెంట్ క్యారెక్టరు' అన్నాడు.

ఇంతలో అత్తయ్యావాళ్ళొచ్చారు.

ఆ ఊళ్లో నాలుగు రోజులున్నాను. మామయ్య డబ్బు తెచ్చాడు. మర్నాడు వెళ్దామనుకొంటున్నాను. ఇప్పుడు జెనటిక్స్‌ను గూర్చిన భావోద్రేకం నాలో లేదు. సీతా నేను చిక్కడపల్లిలోనో, చిలకలగూడలోనో ఉండాల్సింది లేనిది అలోచిస్తున్నాను. చిన్న మామయ్యా వాళ్ళు మెళకువగా అడిగినపుడు 'మనస్ఫూర్తిగా' ఊకొట్టాను.

సాయంత్రం అయిదు గంటలయింది. శేషగిరి పరిగెత్తుకుంటూ వచ్చి, 'నివ్వు రేపెళ్ళిపోతున్నావుగదా. మరి ప్రొగ్రాం ఊళ్ళో మల్లీశ్వరి వచ్చింది పోదామా' అన్నాడు.

సాయంత్రం బండిలో మూడుమైళ్ళున్న ఆ ఊరు బయలుదేరాము. సినిమా యిదివరకు చూడకపోవడంవల్ల అద్భుతంగా ఉంది. సినిమా చూస్తున్నంతసేపూ నా మనసులో మల్లీశ్వరి లూగాయి. కారణం సీతకూడ సినిమాకు రావడమే.

సీతకు పాటలు వచ్చునట. వచ్చేటప్పుడు పచ్చటి చేల మధ్య దారిలో పుచ్చపువ్వులాంటి వెన్నెల వెలుగులో 'ఎంత వారలైన కాంతదాసులేగదా...' పాడింది. 'కాంత దాసులేగదా' అన్నపుడు నావైపు చూచేది, నేను ముక్కళ్ళి చూచేను.

మర్నాడు రాత్రి నా ప్రయాణం రైలు వచ్చింది. స్టేషన్‌లో శేషగిరి, మామయ్యా వాళ్ళు వెనకకు పోతున్నారు సీత వాళ్ళకు టాటా చెబుతున్నది. 'మళ్ళీ తొందరగా రా సీతా' అని మామయ్య అంటున్నాడు. సీత నావైపు చూసింది.

ఆ నిశ్శబ్ద నిశీధిలో రైలుచక్రాలు 'టకటక జెనటిక్స్' టక జెనటిక్స్ జెనటిక్స్' అంటూ శబ్దంచేస్తూ హైదరాబాదువైపు ప్రయాణం చేస్తున్నాయి. ●

ఫిలింఫాన్సు అసోసియేషన్ బహుమతి ప్రదానోత్సవం

'ఫిలింఫాన్స్ అస్సోసియేషన్స్' చలనచిత్ర పరిశ్రమకీ— ప్రేక్షకులకీ మధ్య అవినాభావ సంబంధాన్ని పెంపొందింప జెయ్యడానికి బాగా తోడ్పడతాయి. ముఖ్యంగా చిత్రపరిశ్రమ అభివృద్ధికి ఇటువంటి సంఘాలు అవసరమనే అనిపిస్తున్నది. మద్రాసులో ఫిలిం ఫాన్స్ అస్సోసియేషన్ ఒక ప్రముఖ సంస్థ. ఏటేటా ఇనుమడించిన ఉత్సాహం కనపరుస్తూ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. తమిళము, తెలుగు, మలయాళం, కన్నడం చిత్ర పరిశ్రమలకు ఇతోధిక సేవ చేస్తున్న ఈ సంస్థ కార్యకర్తలు ఎంతయినా అభినందనీయులు.

ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఉత్తమ చిత్రాలకు, ఉత్తమనటులకు బహుమతుల్ని పంచిపెట్టింది, ఫిలింఫాన్స్ అసోసియేషన్., తెలుగులో ఉత్తమ బహుమతుల వివరాలు. ఉత్తమచిత్రం— మూడిగుండాలు. ప్రత్యేక బహుమతి— చిన్నారి పాపలు. ఉత్తమ కథారచయిత— లేరు (?). ఉత్తమ దర్శకుడు— ఆదుర్తి సుబ్బారావు. ప్రత్యేక బహుమతి— శ్రీమతి సావిత్రి గణేష్. ఉత్తమ సంగీత దర్శకుడు— లేరు (?) ఉత్తమనటుడు— నాగేశ్వరరావు (మూడిగుండాలు) ఉత్తమనటి— జమున (పెళ్ళిరోజు), ఉత్తమ సహాయనటుడు— నాగభూషణం (ఉండమ్మా బొట్టు పెడతా) ఉత్తమ సహాయనటి— శ్రీమతి సూర్యకాంతం (అత్తగారు కొత్తకోడలు). ఉత్తమ హాస్యనటుడు— లేరు (?) ఉత్తమ బాలనటి— బేబీరాణి (పాపకోసం) ఉత్తమ ఛాయాగ్రాహకుడు— లేరు (?) కొత్తవారిలో ఉత్తమనటీమణి—కుమారి అనిత (నిండుసంసారం) ఉత్తమ నేపథ్యగాయని శ్రీమతి పి. సుశీల. ఉత్తమ పాటల రచయిత— దేవులపల్లి కృష్ణశాస్త్రి. ఇదే విధంగా తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు బహుమతులను నిర్ణయించి వారిని సత్కరించారు.

ఈ సంవత్సరం ఉత్సవానికి 'బర్కిలీ స్టార్ నైట్' ఒక ప్రత్యేకాకర్షణ. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమాలకు మొదటి రోజు కేంద్రమంత్రి శ్రీ ఇందర్ కుమార్ గుజ్రాల్, అధ్యక్షత వహించగా శ్రీ శివాజీగణేషన్ ఆవిష్కరించారు. రెండవరోజు కార్యక్రమానికి మద్రాసు మంత్రిణి శ్రీమతి సత్యవాణిముత్తు అధ్యక్షత వహించగా శ్రీ యమ్. జి. రామచంద్రన్ ఆవిష్కరించారు. రెండు రోజులూ నటీనటులూ, సంగీత దర్శకులూ చక్కని కార్యక్రమాలను ఏర్పరచి ప్రేక్షకులను అలరించారు

నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ఈ ఉత్సవం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ముఖ్యమంత్రి క్షామనివారణ నిధికి, స్టాన్లీ హాస్పిటల్‌లో కార్డియాలజీ యూనిట్ స్థాపనకు వినియోగించనున్నట్టు సంస్థ అధ్యక్షులు జస్టిస్ గా. శ్రీ పి. ఆర్. గోకుల కృష్ణన్ చెప్పారు. కార్యదర్శి శ్రీ ఆర్. ఎన్. కన్నయ్య

[illegible]

మద్రాసు ఫిల్మ్‌ఫాన్స్ అస్సోసియేషన్ కార్యక్రమాలంటే జనానికి మంచిఉత్సాహం కనిపిస్తున్నది. జనం విపరీతంగా హాజరవుతున్నారు. రాబోవు వర్షంలో నిర్వహింపబడిన రెండు రోజుల కార్యక్రమాన్ని దృష్టిలో వుంచుకుంటే మద్రాసులో అనుకూలమైన 'ఆడిటోరియం' లేని లోటు కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

—శేఖరాజా



రోజుకి నాల్గుగాలన్లపాలని తాగే నీటిగుర్రాలు హాంబర్గ్‌లోని జంతు ప్రదర్శనశాలలోని ఈ నీటిగుర్రాలు భారతదేశానికి చెందిన నీటిగుర్రాల సంతతివి. ప్రపంచంలో ఈ సంతతికి చెందినవి 500 మాత్రమే ఉన్నాయి. నీటిగుర్రానికి పాలసీసాతో పాలిచ్చి పడుతున్న దృశ్యం. (యు. పి. ఎస్. డాడ్)

అవీ - ఇవీ...

వివాహం

వర్ధమాన తెలుగు, కన్నడ నేపథ్య గాయని వి. షా. బెంగుళూరు లతక వి. సోమశేఖర్ (ఇండియన్ ఆక్సిజన్ కంపెనీ బెంగుళూరు) కి బెంగుళూరులోని వసంత పల్లభరాయ సన్నిధిలో వైభవంగా వివాహం జరిగింది. 'సినిమా' పత్రికకు చెందిన ప్రముఖులు అనేకమంది వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

బెంగుళూరు ఆంధ్ర సారస్వత విజ్ఞాన సంఘం

13—7—69 నాడు స్థానిక పురభవనమందు ఆంధ్ర సారస్వత విజ్ఞానసంఘం ద్వితీయ వార్షికోత్సవములు జరిగినవి. ఆ శుభ సందర్భమున ప్రఖ్యాత చలనచిత్ర నటులగు పద్మశ్రీ వి. నాగయ్యగారికి సన్మానము జరిగినది.

* * *

రాంచీ ఆంధ్ర సమితి వారు ఆంధ్రప్రదేశ్ తుఫాను వరద బాధితుల సహాయార్థమై వ్యక్తుల నుంచి, కంపెనీల నుంచి విరాళములు సేకరించి నిధి మొత్తముగా, రు. 2710 ని సమకూర్చి విజయవాడలో రిలీఫ్ వర్కు చేయుచున్న రాజమహేంద్రవరము శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం వారికి పంపడమైనది.

* * *

ఆంధ్రప్రదేశ్ తుఫాను వరద బాధితుల సహాయార్థం పాట్నా ఆంధ్ర కళామండలి అధ్యక్షులు డాక్టర్ వి. డి. వి. సుబ్బారావు రూ. 1,616.16 పైసలు విరాళంగా అందజేశారు. మండలి సభ్యుల నుండి, స్థానిక దాతలనుండి యీ నిధి ప్రోగు చేయబడినది.

* * *

కలకత్తా ఆంధ్రసంఘం వారు ఇటీవల ఒక సినిమా వేయించి దాని కలెక్షన్లని ఆంధ్రవరద బాధితులకు ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోచిత్రాన్ని కూడావేసి మరొక విరాళం ఏర్పాటుచేస్తున్నారట.

* * *

ప్రముఖ జర్నలిస్టు, 'సినిమా' పత్రికా సంపాదకులు శ్రీ ఇంటూరి వెంకటేశ్వర రావుగారి షష్టిపూర్తి ఉత్సవం వైభవంగా జరిగింది. మద్రాసు కార్పొరేషన్ మేయరు శ్రీ వేలూర్ డి. నారాయణ్ రాజేశ్వహాల్‌లో జరిగిన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ యస్. వి. రామారావు ముఖ్య అతిథిగావచ్చి శ్రీ ఇంటూరికి అభినందనలు తెల్పారు. చలనచిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు శ్రీ ఇంటూరిని అభినందించారు. అంతక్రితం మద్రాసులోని ఉగాది కల్చరల్ అకాడెమీ శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుగారిని [illegible]



'నాటకాలరాయుడు'లో పండరీబాయి, నాగయ్య, నాగభూషణం, అనిత,

సత్యనారాయణ.

నాటకాలరాయుడు

చలనచిత్ర పరిశ్రమలో అనుభవం గడించుకున్న నటుల్ని దర్శకులుగానూ, నిర్మాతలుగాను చాలమందిని చూశారు ప్రజలు. ఒక నటుడిమీద జనానికి ఒక రకమైన అభిప్రాయం ఏర్పడిపోయి వుంటుంది. నటుగా తరవున వచ్చిన చిత్రంలో ప్రత్యేకించి ఆ నటుడి మీద ప్రేక్షకులకు ప్రత్యేకమైన ఆశ వుంటుంది. వారు ఆశించిన మేరకు పాత్ర లేనిదైతే పోతే అందుకు చాలా నిరుత్సాహపడి పోతారు ప్రేక్షకులు. నటులు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నప్పుడు ఈ జాగ్రత్తలు తీసుకోవడం చిత్రాలకి మంచిది!

హరిహరఫిలింస్ వారి 'నాటకాలరాయుడు' చిత్రానికి ఒక హిందిచిత్రం మాతృక కథగా తీసుకున్నారంటే, విశిష్టమైన పాత్రలు కథని నిలబెట్టాయి అంటే బాగా వుంటుంది

బుచ్చిబాబుకు నాటకాలంటే పిచ్చి. ఆ పిచ్చే అతన్ని ఇంటికి దూరం చేస్తుంది. అతనికి ఒక నాటకాలనటితో పరిచయమేర్పడుతుంది. బుచ్చిబాబుని ఆమె గొప్ప నటుడ్నిగా తయారుచేస్తూ — తన హృదయాన్ని యిచ్చేస్తుంది. కథ పొడిగించడానికో నాటకాల విలన్, మరో ముచ్చటైన చెల్లెలుపాత్ర పొయ్యపడతాయి.

రెండు ప్రబోధాత్మక నృత్య నాటికలు చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ! అందులో నిర్మాతలు చెప్పాలనుకున్నది ముక్కుకు సూటిగా చెప్పి ఒక చక్కని సందేశాన్ని అందించారు. ఇది హర్షించదగిన విషయం.

కథానాయకుడు బుచ్చిబాబుగా నాగభూషణం దర్శనమిస్తారు. నాగభూషణం నటనకి ఆంధ్రదేశంలో మంచి గుర్తింపు వుంది. ఈ చిత్రం—నాగభూషణం కథానాయకుడుగా జనాన్ని బాగా ఆకర్షిస్తుంది. బుచ్చిబాబుని నటుడుగా చెయ్యడానికి, ప్రేమికుడుగా, చేసుకోడానికి అవసరపడ్డ కథానాయకినా కాంచన నటన మనోహరంగ వుంది. పద్మనాభం పాత్ర చిన్నదయినా ఈ చిత్రంలో అతనినటన మరువలేనిదిగా జ్ఞాపకానికి రప్పించి మరీ మరీ నవ్విస్తుంది. కొత్తనటి అనిత నటన చెల్లెలు పాత్రని సజీవం చెయ్యగలిగింది రూపలావణ్యాలూ, మంచి వాచికమూ వున్న ఈ నటికి ఉజ్వలభవిష్యత్తు కనిపిస్తున్నది. నాగయ్య, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, త్యాగరాజు మొదలైనవారు ముఖ్యపాత్రలని పోషించి చిత్రాన్ని రక్తికట్టించారు

చిత్రాన్ని చూస్తున్నప్పుడు ప్రస్ఫుటంగా కనిపించే విషయమొకటున్నది. ప్రతి నటుడూ సుశిక్షితుడుగాను, చక్కని శిక్షణలోనూ అగపడ్డారు. అది వి. కోటేశ్వర కట్టుదిట్టమైన దర్శకత్వానికి ఒక ఉదాహరణ.


వేగంగా, సాగిపోయే కథా గమనానికి డ్యాన్సులు కొంచెం ఎబ్బెట్టుగానే కనిపిస్తాయి. అలాగే ఆరంభంలో జానపద దృశ్యం కాకుండా జనం మళ్ళామళ్ళా చూడ్డానికి ఎగబడుతున్న పాత నాటకాల్లో సీను ఏదయినా కొంత రిలీఫ్ కలిగించి వుండేది. క్లైమాక్సులో ప్రేమకుమార్ బుచ్చిబాబుల యుద్ధం అసహజంగా వున్నా బాక్సాఫీసు దృష్ట్యా అవసరమైనదే!

గొల్లపూడి మారుతిరావు సంభాషణలు చిత్రాన్ని వినోదభరితం చెయ్యడానికి బాగా తోడ్పడ్డాయి. జి. కె. వెంకటేష్ సంగీత సారధ్యంలో పాటలన్నీ వినసొంపుగాను జనాన్ని ఆకట్టుకునేవిగానూ వున్నాయి. పాటలు ఆత్రేయ, వడ్డాది రాశారు. కమల్ ఘోష్ కెమెరా నడిపిన 'నాటకాలరాయుడు' చిత్రనిర్మాత దిడ్డి శ్రీహరిరావు.

ఆదర్శ పెళ్ళిళ్ళు

కదిలో పటుత్వమున్న చిత్రం శ్రీనివాస ఫిలింస్‌వారి 'ఆదర్శ పెళ్ళిళ్ళు' తమిళంలో విజయవంతంగా నడిచిన 'వ్రాట్టి పురై పురవు' చిత్రానికి తెలుగుసేత ఇది.

ఒక పెద్ద సంపన్నుడు వుంటాడు. అతనికో కొడుకు సుఖసంసారం. 'అకస్మాత్తుగా ఒకరోజు ... సీమానుగుంటూ



'ఆదర్శ పెళ్ళిళ్ళు'లో కె. ఆర్. విజయ



'తాళిబొట్టు' చిత్రంలో విజయలలిత

చిత్రసమీక్ష

ఆ నేరవమ్మని యింటికి వస్తుంది. ఆమె విషయం ముందుగానే కథానాయకుడికి తెలుసు. నిర్బంధించి అడగ్గా నిజం చెప్పేస్తుందామె. ఆమె ఎవరైనా— తన తండ్రికీ అక్రమ సంబంధం వుందనీ, ఆ సంబంధంద్వారా ఒకమ్మాయి వుందనీ అర్థమవుతుంది. చెల్లెలుగా వచ్చిన ఆమెని ప్రేమించి అసలు చెల్లెలి ఆచూకీ తెలుసుకుంటాడు. తండ్రిమాత్రం క్షయమయ్యేవరకు చాలా ఇబ్బంది పడిపోతాడు.

చిక్కనైన ఈ కథలో శివాజీగణేశన్, నాగేష్, ముత్తురామన్, కె. ఆర్. విజయ, యల్. విజయలక్ష్మి ముఖ్యపాత్రలని పోషించారు. మధురమైన పాటలతో, చూడ చక్కని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఈ చిత్రానికి అనిసెట్టి రచన చేశారు. దర్శకత్వం శ్రీధర్. ఏ. వి. రాజ్ సంగీత దర్శకత్వం నిర్వహించిన 'ఆదర్శపెళ్లిళ్ళు' చిత్రానికి నిర్మాత బి. క్రిష్ణయ్య.

— సికరాజు

సినిమా

'మంగమ్మ శపథం', 'గండికోట రహస్యం' వంటి విజయవంతమయిన చిత్రాలను



'ఉక్కుపిడుగు'లో విజయశ్రీ

మీ కందించి, మీ అభిమానాన్ని సంపాదించిన నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు విదేశపర్యటన చెయ్యనున్నారని తెలిసింది. మరి వారు ఎప్పుడు, ఎక్కడికి, ఏ సందర్భాన వెళ్తున్నారో తెలుసుకుందామని బజుల్లారోడ్డులోని వారి ఆఫీసుకు వెళ్ళాము. వెళ్ళి 'కంగ్రాచులేషన్స్‌సార్' అన్నాను. 'థ్యాంక్యూ, మీకప్పుడే తెలిసిందన్నమాట' అన్నారు. 'మీరు ఎప్పుడు యిక్కడ్నుంచి బయల్దేరుతున్నారు?' అన్నాను. 'ఓహో! ఆగస్టు 27 న బయల్దేరవచ్చు [illegible] జెకోస్లొవేకియా, ఇంగ్లాండు, ఇటలీ, తూర్పు, పశ్చిమజర్మనీలు, స్విజర్లాండ్ దేశాలను పర్యటిస్తాను' అన్నారు. 'మీరు స్వంతపనిమీద వెళ్తున్నారా? లేక యెవరయినా ఆహ్వానించారా?' అనడిగాను. 'అవునండీ తూర్పు జర్మనీ ఆర్ట్ ఫిలింకంపెనీ వాళ్ళు నన్ను అతిథిగా ఆహ్వానించారు' అన్నారు శ్రీ రాజు. 'మీ ట్రిప్ ఎన్నిరోజులుండగలదో చెప్పగలరా?' 'ఒక నెల రోజులు వుంటుంది' అన్నారు. 'క్షేమంగా వెళ్ళి లాభంగా రండి; మీరు పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత కలుస్తాము' అని లేవబోతూ 'అన్నట్టు రాజ్యాధికారం తర్వాత పిక్చరు ఎప్పుడు మొదలెడతారు?' అని ప్రశ్నించాను. 'స్వారికోం

చెతుకుతున్నానేరండీ. ఒక సింఫీకాన్ని; ఒక జానపదాన్ని నిర్మించాలి' అన్నారాయన. 'మీరు కన్నడ చిత్రం నిర్మిస్తారని విన్నాను, నిజమేనా?' అడిగాను. 'అవును, శ్రీ పేకేటి దర్శకత్వంలో ఒక కన్నడ చిత్రాన్ని ప్రారంభించవచ్చు' అన్నారు.

* * *

నటి కుమారి కాంచన చెల్లెలే కుమారి శశిరేఖ; ఈమె శ్రీ ఎన్. టి. రామారావుతో నాయికగా, నటించే అవకాశాన్ని శ్రీ పుండరీకాక్షయ్య 'భలేతమ్ముడు' చిత్రంలో యిచ్చి ప్రోత్సహించారు; ఇప్పుడామె తన పేరును 'విజయగిరిజ' అని మార్చుకుంది.

* * *

ప్రముఖ దర్శక నిర్మాత శ్రీ విఠలాచార్య సహాయం చెయ్యడంలో ముందంజ వేస్తున్నారు. పరిశ్రమలోని వారికేగాక, యితరులకి కూడా సహాయం చేస్తుంటారు. ఇటీవల వరకువాకంలోని వారి స్వగ్రామానికి వెళ్లాను అప్పుడే శ్రీ ఆచార్య



'నిండుహృదయాలు'లో రామారావు

పేదవిద్యార్థుల కట్టలను (చాలావున్నాయి) ఒక వృద్ధునికి యిచ్చారు. ఆయన ఎందుకిస్తున్నారో తెలుసుకుందామనుకున్నాను. బెంగుళూరు — పూనా మధ్యన వెలసిన వున్న 'హసికర్'లోని దేవస్థానంలో సత్రం నిర్మిస్తున్నారని; అందులోని ఒక బ్లాకు తన సోదరుడు కీ. శే. గోపాలరావు పేరిట నిర్మించడానికై డబ్బు యిచ్చినట్టు వెల్లడించారు.

* * *

శ్రీ విఠలాచార్య కోడంబాకంలో స్టుడియో కట్టనున్నారని మీకిదివరలో తెలియచేసాను. ఆగస్టు 16న రిజిస్ట్రేషన్ జరుగుతుందని చెప్పారు. రేలంగి గార్డెన్సును స్టుడియోగా మార్చడానికి సుమారు పది పన్నెండు లక్షలు కావచ్చునని చెప్పారు. ఈ స్టుడియోలో రెండు ఫ్లోర్లు వుంటాయట; 130 × 75 అడుగుల వైశాల్యంలో ఆ రెండు ఫ్లోర్లు వుండగలవని చెప్పారు.

* *



[illegible] కె. ఆర్. విజయ

సినిమా

"భలేతమ్ముడు" చిత్రంలోని "నేనే — ఇంకా నేనే; ఎవరికందని వాడ్నే" పాట గ్రామఫోను రికార్డులు ప్రతి సెంటరులో పెద్ద పెట్టున అమ్ముడయినట్టు తెలుస్తోంది; అలాగే ప్రముఖగాయకశిఖామణి శ్రీ మన్నాడేర్ పాడిన కవాలిపాటను కూడా ప్రజలు మెచ్చుకుంటున్నట్టు తెలుస్తోంది.

* * *

శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీమతి కె. ఆర్. విజయను, కుమారి విజయ గిరిజను వెంటబెట్టుకు పోయారని తెలిసింది. మరలా ఏ ఛాయా ప్రదేశానికి సహాయం చెయ్యడానికి వెళ్ళారని ప్రశ్నించుకున్నాను, నా సందేహాన్ని తీర్చుకోవాలని తారకరామా ఆఫీసుకు ఫోను చేసాను 'హైదరాబాదుకు వెళ్ళారండి అవుట్ డోర్‌లో ఒకపాట చిత్రీకరణలో పాల్గొనడానికై వెళ్ళారు' అని తారక రామా ప్రొడక్షన్ మేనేజరు శ్రీ జనార్దనరావు చెప్పారు.

* * *

'బాలనాగమ్మ' చిత్ర నిర్మాతల్లో ఒకరయిన శ్రీ డి. ఎస్. రాజా అతిత్వరలో ఒక పౌరాణిక చిత్రాన్ని నిర్మిస్తారు శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు కథానాయకుని స్థానాన్ని పోషించగలరని తెలుస్తోంది. ఆషాఢం వెళ్ళిన తర్వాత 'బ్యానర్ రిజిష్టరు' చేస్తాము' అన్నారు శ్రీ డి. ఎస్. రాజా.

* * *

శ్రీ ఎన్. టి. రామారావుగారు అంగీకరించేంతవరకు చిత్ర నిర్మాణానికి పూనుకోను అని వెల్లడించిన శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఆశయం నెరవేరింది. ఈ వారం ప్రారంభంలో శ్రీ ఎన్. టి రామారావును కౌముది అధినేత శ్రీ రెడ్డి కలిసారు 'తప్పకుండా చేస్తానండీ. మంచి స్క్రిప్టు తీయండి' అని హీరో రామారావుగారు చెప్పారట. 'శ్రీ ఎన్ టి. రామారావుగారిచ్చే కాల్‌షీట్లనుబట్టి నిర్మాణం ప్రారంభమవుతుంది. నా చిత్రంలో నటించడానికి సంతోషంగా అంగీకరించిన శ్రీ రామారావుకు నా ధన్యవాదాలు' అని చెప్పారు వీరు నిర్మించేది శ్రీ సింగళి రచన చేసిన జానపదమని మీకిదివరలోనే తెలిపియున్నాను.

* * *

ప్రముఖనటిగా విరాజిల్లవలసిన కుమారి వాసంతిని అరుణమ్మాల్‌వీధిలోని వారి యింట్లో కలిసాను 'కులాసాగా వున్నారా? మీరు పూర్తిగా నటించడం మానేసారా?' అని ప్రశ్నించాను 'ఆఫ్‌కోర్స్'' నాకు నిర్మాణంమీద ఆసక్తి ఎక్కువైంది. ఇది నాకు లాభదాయకంగా వుంది. మొన్నటిదాకా



'మేమే మొనగాళ్ళ'లో జయలలిత

డబ్బింగు చిత్రాలను నిర్మించేదాన్ని ఇప్పుడు తెలుగులో 'కన్నెసాక్షి' చిత్రాన్ని నిర్మిస్తున్నాను. శ్రీ ఆరుద్ర రచన సాగిస్తున్నారు.' అన్నారు కుమారి వాసంతి. 'మీరు నాయిక పాత్రను ధరిస్తారా' అన్నాను 'నో, వాట్ ఎబౌట్' శ్రీమతి కె. ఆర్. విజయ అంగీకరిస్తే, ఆమె చెయ్యొచ్చు;' అన్నారు కుమారి వాసంతి. 'దర్శకుడు శ్రీ మాధవన్ గారేనా?' అనడిగాను. 'ఆయన చాలా బిజీగా వున్నారు. మన తెలుగు డైరెక్టర్నే పెట్టదలిచాను. కథలో మన తెలుగు ప్రేక్షకులకు వచ్చే కొన్ని కొత్త అంశాలను చేర్చాలనుకుంటున్నాను. మరో పదిరోజుల్లో అన్ని వివరాలు చెప్తాను' అని చెప్పారు.

* * *

రాజాబాదర్‌వీధిలో యిద్దరు స్నేహితులున్నారు; వాళ్ళిద్దరూ యెప్పుడూ సంతోషంగా వుంటారు; వారిరువురూ కలిసి 'టైగర్ ప్రొడక్షన్స్'ను స్థాపించారు. దేహాలు వేరయినా, వారిద్దరి ఉద్దేశ్యాలు

సినిమా డైరీ

● విఠల్ కంబైన్స్ "అగ్నివీరుడు" షూటింగు జూలై 28 నుండి ఆగస్టు నాలుగు వరకు వాహినిలో జరిగింది. శ్రీ బి. వి. శ్రీనివాస్ దర్శకత్వంలో ముఖ్యనటీనటులందరూ పాల్గొన్నారు.

● ఎస్. వి. ఎస్. పిక్చర్స్ "నిండు హృదయాలు" అవుట్‌డోర్ షూటింగు "ఉడ్‌ల్యాండ్స్ గార్డెన్స్"లో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగింది. శ్రీ కె. విశ్వనాథ్ దర్శకత్వంలో శ్రీయుతులు ఎన్. టి. రామారావు, వాణిశ్రీ నటించారు.

● సురేష్ మూవీస్ "సిపాయి చిన్నయ్య" షూటింగు ఆగస్టు 6 వ విజయాగార్డెన్స్‌లో జరిగింది. శ్రీ జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వంలో కుమారి భారతిపై ఒకపాట చిత్రీకరణ జరిగింది.


● తారకరామా పిక్చర్స్ "భలేతమ్ముడు" అవుట్‌డోర్ హైదరాబాదులో జరిగింది. శ్రీ ఎన్. టి. రామారావు, కె. ఆర్. విజయ, విజయ గిరిజలకు సంబంధించిన పాటను శ్రీ బి. ఎ. సుబ్బారావు చిత్రీకరించారు.

● విజయాశంట్ ప్రొడక్షన్స్ వారి "భలేరంగడు" ఆగస్టు 14 న విడుదలవుతుంది. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకత్వం వహించారు.


ముఖ్య అభిమాన వస్తువు


మర్ఫీ


ముసాఫిర్




ఇతర మర్ఫీ అభిమాన వస్తువులు









మర్ఫీ





"బంగారు కుటుంబం"లో రాజబాబు, విజయలలిత

ఒకటిగా వుంటాయి. సెప్టెంబరు 1 న. "అఖండుడు" చిత్రాన్ని ప్రారంభిస్తున్నారున్నారు. పాములకు సంబంధించిన ఈ కథను ప్రముఖ దర్శకులు శ్రీ సి. ఎస్.

సినిమా

రావు ప్రాసారు; శ్రీ టి. వి. సారథి మాటలను వ్రాసారు; శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి విరచితంబయిన పాటకు శ్రీ



ఓక్ హూల్ డోమాలి' చిత్రంలో శోభనా

మీకు తెలుసా?

ప్రముఖనటి శ్రీమతి సావిత్రికి హాలివుడ్ నటి శ్రీమతి 'సుసాన్ హావర్డు' చిత్రాలంటే చాలా యిష్టమట.

జోక్స్ వినరడంలో మాష్టర్ బిరుదాన్ని సంపాదించిన ఘనత, అమెరికా నటుడు, (హాస్యనటుడు) శ్రీ బాబ్ హోప్‌కే దక్కింది.

ప్రపంచ నటుల్లో ఎక్కువ డబ్బును (చిత్రంలో నటించటానికి) తీసుకునే వ్యక్తి హాలివుడ్ నటుడయిన శ్రీ సిడ్నీపోయిటర్ అట.

ఘంటసాల? చలపతిరావు అమృతపు చినుకులను తన సంగీతం ద్వారా కురిపించారు ముఖ్య పాత్రలను శ్రీయుతులు కృష్ణ, కృష్ణంరాజు, రాజబాబు, ముక్కామల, అల్లు రామలింగయ్య, వెల్లూరు కాంతారావు భారతి, విస్వరలక్ష్మి, విజయలలిత రమాప్రభ, ఛాయాదేవి పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి కెమెరాను, రాజేంద్రకుమార్ కళను, ఎస్. ఎస్. ప్రకాశం కూర్పును నిర్వహిస్తారు. శ్రీ ఎ. రామచంద్రరావు దర్శకుడు. ఆప్తమిత్రులిద్దరు శ్రీయుతులు పహిల్వాన్ కాంతారావు, హాస్పెన్లు.

* * *

శ్రీయుతులు అల్లు రామలింగయ్య రాజబాబులు గురుశిష్యులు; రామలింగయ్య గారి భార్య శ్రీమతి రాధాకుమారి; వాళ్ళ అమ్మాయిని పెళ్ళి చేసుకుందామని వేళంగి కుమారుడు కొంటె కోణంగి గుంటూరు వెంకటేష్ పెళ్ళి చూపులకు వచ్చాడు; శ్రీ అల్లు రామలింగయ్య తనకు కాబోయే అల్లుణ్ణి శ్రీ రాజబాబుకు పరిచయం చేస్తాడు.

రాజబాబు: ఏం నాయనా? నువ్వేం చేస్తుంటావు?

వెంకటేష్: నేనా? నేను...పీచు మిఠాయి తింటాను

రాజబాబు: ఉదయంలేచి పీచుమిఠాయి తింటావా? మరి పళ్ళు గిళ్ళు తోమడం అంటూ లేదా?

వెంకటేష్: ఆతల్కాల సౌశీల్యుతు

నొక్కుంటాడు.

రాజబాబు : అయితే మరేమిటో తెలుసా ఒక్క ఉద్యోగి (అంటూ వేసాకట్టి చూపిస్తాడు)

వేళంగి : అరేయ్, అయినా ఏమంటున్నావురా?

వెంకటేష్ : అదా...అది. అదేం లేదు చిన్నా మేమిద్దరం (పేమించుకుంటున్నాం.

(ఏమండీ, మిమ్మల్నే అని యింటిలోపలించి, శ్రీమతి రాధాకృష్ణమూర్తి పిలుస్తుంది.)

వెంకటేష్: ఏం పిల్లా, ఇదిగో, వస్తున్నా అంటూ ఎగిరి గంతేసుకుపోతాడు. రాజబాబు నెత్తి కొట్టుకుంటాడు.

రాజబాబు: పిచ్చా పిచ్చి ముదుర్చా పిల్లా అంటున్నాడు.

అల్లు రామలింగయ్య: మా ఆవిడ కూడా వదులుగానే ఉంటుందోయ్

'ఇదిగో వస్తున్నా' అంటూ యింటిలోపలికి... 'కట్' అన్నారు దర్శకుడు టి. యస్. నారాయణ. కడుపుబ్బ నవ్వించే ఈ హాస్య సన్నివేశం మహాలక్ష్మి స్టూడియో ఫ్లోర్‌లో [illegible]. ఈ చిత్రంలో కె. ఆర్. విజయ, హరనాథ్ నాయకీ నాయకులుగా నటిస్తున్నారు. ఈ సన్నివేశం శారదా స్టూడియోలో చిత్రీకరించబడింది.

* * *

శారదానుండి వాహినీ స్టూడియోకు వెళ్ళాను.


రంభా ఊర్వశుల అందం నాముందు ఓడిపోతుందనే రీతిలో కుమారి రాజశ్రీ శృంగారంగా నిల్చొని ఎవరి రాకనో ఎదురుచూస్తున్నట్లు ఊహించాను. నేను ఊహించినట్లే క్షణమయిందో లేదో మీసాల మొనగాడివలె శ్రీ కాంతారావు వచ్చాడు. రాజశ్రీ అందానికి దాసోహమై, ఆమెను అమాంతంగా ఆలింగనం చేసుకోవాలనుకున్నాడు.

శ్రీ కాంతారావును కుమారి రాజశ్రీ పరిశీలనగా చూస్తుండిపోయింది.

రాజశ్రీ : ఊ...వచ్చారే... రా రే మీ కోసమే కాచుకున్నా?

కాంతారావు: నిన్ను చూడకుండా ఒక్క క్షణం ఉండగలనా?

రాజశ్రీ : అందుకే వాపోయాను... యింత కాలమా? ఎంతసేపయింది మీకోసం ఎదురు



"విందు హృదయాలు"లో రామారావు, సావిత్రి

చూస్తున్నానో తెలుసా?

కాంతారావు: దేవిగారికి యింత ఆగ్రహం ఎందుకు కలిగిందో?

రాజశ్రీ : ఆగ్రహం కాదు — [illegible] !

కాంతారావు : ఏం యివ్వగలవు?

రాజశ్రీ: మీరు కోరుకొన్నదిస్తాను— వరిస్తా?

కాంతారావు : ప్రతిఫలమా? ప్రణయ దేవతగా నీవు సాక్షాత్కరించావు—అంటూ ఆమెను లాక్కోబోతాడు.


రాజశ్రీ: ఆ అప్పుడే అంత తొందరా?

కాంతారావు: నా వలపుల రాణీ, హృదయేశ్వరి—

(రాజశ్రీని తన దివి కౌగిలిలో బంధిస్తాడు శ్రీ కాంతారావు)—'కట్' అన్నారు దర్శకుడు శ్రీ జి. విశ్వనాథం. యువ హృదయాలను గిలిగింతలు పెట్టే యీ శృంగార దృశ్యం టి. వి. ఎస్. పిక్చర్స్ 'జన్మభూమి'లో అగుపిస్తుంది ఈ చిత్రా



"ప్రేమకానుక"లో విజయనిర్మల, హరనాథ్



"జన్మభూమి" లో ఒక దృశ్యం

స్రు శ్రీ టి. వి. సుబ్బన్న గారి పెద్దచిన్ని నిర్మిస్తున్నారు.

*　　*　　*

వాహినీలో జరిగిన మరొక సంఘటన!! శ్రీ నేతా కెమెరాను సెట్ చేసుకోవడం, దర్శకుడు శ్రీ విశాలాచార్య 'రెడీ' అనడం, ఒక బెయ్యాటిపాట వినిపించడం; ఆ పాటను పూర్తిగా విందామనుకునే లోపలే 'రెడీయా? మేడమ్' అన్న శ్రీ విశాలాచార్య పిలుపుతో పొంగుపొంగున ఒక వందపాళ్ళ పాటకు తగ్గట్టు అభినయించడం—యుద్ధంలా మారుతున్న (దూరం నుంచి) నాకు 'రండి', అన్న శ్రీ ఆచార్య పిలుపు క్షణకాలంలో దగ్గరికి చేర్పించింది. ఇప్పుడు మాడండి అంటూ—శ్రీ విశాలాచార్య 'ఎస్, లెట్ అజ్ గోఫర్ టేక్' అనడంతో ఆటపాటలు ప్రారంభమయ్యాయి.

'వలాకయిన చిన్నది
కాలిబలే గున్నది
కన్నుసైగ చేస్తోంది
చిన్నె కోరుకున్నది
చిన్నే...చిన్నే...చిన్నే...' యిదేపాట.

మరి యీ పాటకు గజ్జకట్టినది ఆ వలాకయిన చిన్నది, ఎవరన్నది మీకు తెలియాలిగా.—ఆమె కుమారి జయలలిత! ఆమె మనస్సును మారగొన్న వన్నెకాడు, ఆమె అందాన్ని దోచుకున్న దొర—ఎవరా మొనగాడు? ఆయన మీ అభిమాన ధనాన్ని అత్యధికంగా మారగొంటున్న అందాల నటుడయిన శ్రీ నందమూరి తారకరాముడే; ఈ దృశ్యం గౌతమి పిక్చర్స్ 'అలీబాబా 40 దొంగలు' చిత్రంలో కనిపిస్తుంది. శ్రీ రామబ్రహ్మం నిర్మిస్తున్న యీ చిత్రానికి శ్రీ బి. వి. పదనరావు కలం కదిలిస్తూ, సంభాషణలు వినిపిస్తున్నారు; శ్రీ

సినిమా

నాగభూషణం విశాలాచార్యగారి వద్ద నటిస్తున్న మొదటి చిత్రం కూడా యిదే.

*　　*　　*

వాహినినుండి సారథీకు వెళ్ళాను. అది అలంకరణ గది; గదిలో శ్రీమతి మాలతి విజయను జడవేస్తూ వుంది; ఆమె ఎందుకు అలంకరిస్తున్నదో, పాపం ఆ అమ్మాయికి తెలియరాలేదు.

విజయ : వదినా, నన్నెందుకు అలంకరిస్తున్నావ్ ?

మాలతి : నా స్నేహం కోసం. నువ్వే తెలుసుకుంటావులే.

విజయ : ఎందుకో చెపితేనే, పూలూ బొట్టు పెట్టుకుంటాను.

మాలతి : ఏమి టమ్మా యిది ? తప్పమ్మా!



'అలీబాబా' ఒక చిత్రంలో జయలలిత

కూడమ్మా! ఆడవారి జీవితంలో పెళ్ళి దినం, పుణ్యదినం, వసంతదినం ఒకేసారి వస్తుంది; ఎంతోకాలంగా మేము ఎదురు చూస్తున్నది, యీ శుభదినం కోసమేనమ్మా. మీ అన్నయ్య ఒక చక్కటి సంబంధం తీసుకొచ్చారు. అవతల పెళ్ళికుమారుడు, పెద్దలు వున్నారు. అందుకే నీకీ ముస్తాబంతా అర్థమయిందా ?

విజయ: 'వదినా' అంటూ కప్పిడు కొన్నది.

మాలతి : ఏమిటమ్మా ... పెద్ద కన్నీరు ?

విజయ : మీరు కష్టమిస్తానంటే ; తానూ.

మాలతి: అలాగే.

విజయ : నేను... నేను—కట్ అన్నారు దర్శకుడు శ్రీ కె. రాఘవేంద్ర; స్వాదయ విధారక మయినా సన్నివేశం 'స్వదేశం' చిత్రంలో మాదిరిదన్నారు పేరు ఆ అలంకారం నామధేయాని చూపిస్తుంది. ఈ చిత్రంలో శ్రీయుతులు హరనాథ్ 'సత్యకావు' లావణి, కాంచన, వత్సల యూహా, ధూళిపాళ, ముక్కామల. - శ్రీ రాజా, అల్లు రామలింగయ్య, విజయలక్ష్మి ముఖ్య పాత్రధారులు; దర్శకుడే కథ. స్క్రీన్‌ప్లే మూల ప్రూవ విర్వహిస్తున్నారు; శ్రీ ఎ. మాధవరావు నిర్మిస్తున్న యీ చిత్రం దేశభక్తి ప్రబోధక మయిన కథాంశం గల్గివున్నదని తెలుస్తోంది. ఈ చిత్రానికి శ్రీ ఎస్. పి. కోటేశ్వరరావు సంగీతాన్ని సమకూరుస్తున్నారు, శ్రీ నవార రావు కెమెరాను కదిలిస్తున్నారు; మాటలు, అను శ్రీ కె. వసంతరావు వ్రాసారు.

—శ్రీనివాస్

18—7—69 ఆంధ్ర వారపత్రికలో శ్రీ చంద్రయ్యగారు, (రూర్‌కేలా) 'తెలంగాణా మేధావులకు మనవి' అను శీర్షికకు జవాబుగా మా అభిప్రాయాలను వివరిస్తున్నాము. వారు ఆంధ్ర రాష్ట్రము నుండి విడిపోయి ఎన్ని రోజులయినాదో తెలియదు కాని, వారికి ఇచ్చటి పరిస్థితులు క్షుణ్ణంగా తెలియవని మాత్రం తెలియుచున్నది.

'తెలంగాణాకు 13 సంవత్సరములనుండి అన్యాయము జరుగుచుండగా, డా: చెన్నారెడ్డి మరియు తెలంగాణా నాయకులు చూస్తూ ఊరుకున్నారెందు కని అడిగారు. డా: చెన్నారెడ్డిగారు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కావాలని మరియు ముల్కీల గూర్చిగాను పోరాడిన వారిలో పేరు ముఖ్యులు. 1956 లో వీరి పోరాట ఫలితమే ముల్కీలు లభ్యమైన సంగతి వారికి తెలియకుంట. ఇన్ని రోజుల నుండి తెలంగాణా వారు ఎందుకు ఊరుకున్నారన్న వారి ప్రశ్నకు ఉదాహరణ.

1857 లో సిపాయిల తిరుగుబాటు జరిగింది. దానికి కారణం అప్పు క్రొవ్వుతో కప్పబడిన తూటాలను నోటితో తియ్య నిరాకరించినందులకే తిరుగుబాటుకు నాంది. ఇంగ్లీషు వారు పెట్టిన బాధలు ఎన్నో సంవత్సరముల నుండి కష్టపడి రగిలింది. అంతేకాని రోజులనుండి ఊరుకొని అప్పుడే తిరుగబడుట అని యుడుగుతే ఎంత అగ్రహోతముగా గుయుంటుందో, వారి ప్రశ్న కూడా అందుకు అనుమానం లేకపోదు.

'ఆంధ్ర గో బ్యాక్' అనుట తెలంగాణా వారికి తెలియకనే వారు ఆంధ్రులు కారని అది తెలుగువారికే స్థిరపడి యున్నదని వారు వ్రాశారు. కాని వారు 'జై తెలంగాణా' అంటె తెలుగు జాతిని గ్రహించలేకున్నారు. తెలుగువారు అంటె ఆంధ్రులు యని కాదు కాబోయి వారి ఉద్దేశ్యం. ఈ ఏండ్ల నుండి కూడా 'సర్కారు' జిల్లాలను ఆంధ్ర జిల్లాలని యన్నారు. సర్కారు జిల్లాలోని వారే ఆంధ్రులని యర్థమా? రాష్ట్రంలో వారికి పేరు స్థిరపడినది కాబట్టి ఆ నినాదం బయలుదేరినది. 'ఆంధ్ర గో బ్యాక్' అను నినాదంతో పాటు 'జై తెలంగాణా' యని అంటున్నారని గుర్తింపకోరుతున్నాము.

చంద్రయ్య గారు ఒకే దృష్టితో ఆలోచించువారుగా కనపడుతున్నారు. తెలంగాణాలో ఉన్న ఇతర రాష్ట్రీయులను వెళ్లగొట్టక కేవలం ఆంధ్రులనే తరమివేయుట, ఇందుకు ఆంధ్రునగాత్మ స్థాపిగుటయే సరియా? అని వారు వ్రాశారు. భారత దేశములోని వారంత ఒకటే యని భావించిన ఈ తెలంగాణావాసులు, ఇతర రాష్ట్రముల వారికి స్థానమిచ్చి వీరికి స్థానమివ్వక పోటున్నారంటే, వారు తెలంగాణా ప్రజలకు జరిపిన అన్యాయాలు, అక్రమాలు, పక్షపాతం చూపుటచే కారణమని వారు గుర్తింప కోరుచున్నాము. 'ఆంధ్రులను కొట్టి, సజీవ దహనాలు చేసి, ఆస్తులు దోచి, బుర్రలు గొరిగి వెళ్లగొట్టవలసిన అవసరము లేదని' వ్రాశారు. అయితే వారు ఊహించుకున్నారో లేక కల్పించారని

ఉత్తరాలు

(4-వ పేజీ తరువాయి)

కల్పించారో తెలియకున్నది. ఆలోచిస్తే అన్నిరంగాలలో పెద్ద పెద్ద ఉద్యోగాలు వారివే. రాజకీయ రంగములో ప్రముఖస్థానాలు వారివే. తెలంగాణాను 'పోలీసు రాజ్యం'గా మార్చి, సైనికులతోనేమిగాని, పోలీసులతోనేమి గాని ఇచ్చటి ప్రజలను హింసించిరి. వారి తుపాకి గుండ్లకు ఎందరో అమాయకప్రాణాలు బలి యయ్యాయి. తిరిగి వారి కపట తెలివితో తెలంగాణా వారిపై నింద మోపిరి. అధికారం చేతిలో ఉన్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, 'దొంగకు తాళం చేయి ఇచ్చినట్లు' గుండాలకు తుపాకులిచ్చి తెలంగాణా వారి మానప్రాణాలు దోచుకున్నారు.

తెలంగాణా బడ్జెట్ విషయం. తెలంగాణా ప్రముఖ స్థానమైన మరియు ఆంధ్ర రాజధాని హైదరాబాదులో 'హౌసింగ్ బోర్డు' కట్టి ఆ ఇండ్లను సర్కారు జిల్లావారికి ఇచ్చారు. మరియు నాగార్జునసాగర్ డ్యాం తెలంగాణా బడ్జెటులో కట్టి పోద్యం ఆంధ్ర జిల్లాలో. తెలంగాణాలో ఫ్యాక్టరీలు, దవఖానాలు కట్టి అందులో ఉద్యోగాలు ఆంధ్రవారికే. ఇక్కడ చదివినవారు, మరియు అర్హతలు గలవారున్నా ఇవ్వకపోవడం వారి పక్షపాత బుద్ధి తెలియుచున్నది. తెలంగాణాలో ఖర్చు చూపడం 'ఆంధ్ర'కు లాభం చేకూర్చుటలో ఆంధ్రవారి గేద భావాలు స్పష్టమగుచున్నవి. పోచంపాడు పెద్ద ప్రాజెక్టు చెయ్యాలని ఎవ్వరు అడుగలేదు. ఎప్పిమోషను ప్రకారమే నిర్మించకోరుచున్నారు. దానికి డబ్బు ఇవ్వకపోవటంచే పని నడుపనందుకుగాను అడుగడం జరిగినది. వారు దూరముగా నుండుట వలన పరిస్థితులు అర్థంగాకున్నవి. వారికి తెలియక తోచిన విధముగనే వ్రాశారు. ఇది మాకు చాలా గమ్మత్తుగా అనిపించినాది.

పాడి సురేష్ రెడ్డి,
గూడూరు రాజేందర్,
(వలుపూరు).

* * *

25—7—69 పత్రికలో గరిగిపాటి సత్యానిరాజు, బి. ఎస్. శాస్త్రిగారు తెలంగాణా ప్రజలు చేస్తున్న చేతలపై రాసిన ఉత్తరాన్ని చదివి ఈ ఉత్తరాన్ని రాయబూనినందుకు మన్నించాలి. కొల్లగొట్టడం, తగులబెట్టడం జరగలేదనటం లేదు నేను. అవి నిజముగా జరిగినాయి. దానికి చాలా విచారిస్తున్నాను. ఎవరో ఏదో అసభ్యపు మాటలు రాసిన దానికి తెలంగాణా ప్రజలందరూ దానికి బాధ్యులేనా? ప్రత్యేక తెలంగాణా ఉద్యమము వల్ల ఆంధ్రులకే కాదు అమాయకులైన తెలంగాణా ప్రజలకు సహితం తీరని నష్టము వాటిల్లినది. ఈ చేతలన్నీ విద్రోహక శక్తులే చేశాయని నా నమ్మకము. చూస్తూ, చూస్తూ పాటి సోదరుని తగులబెట్టే సాహసము ఏ ఒక్క తెలంగాణా వాడికీ లేదు. ఈ ఉద్యమాన్ని ఆధారముగా తీసుకొని దొంగలు, గుండాలు లాభాలు పొందుతున్నారు. తెలంగాణా ప్రజలు అపకీర్తి పాలైపోతున్నారు.

తెలంగాణాలో మద్యపానముల పైననే 43 కోట్లు సంవత్సరానికి వస్తాయి. అదే ఆంధ్రలో 48 కోట్లు వచ్చేది. వాళ్ల మూర్ఖత్వమువల్ల ఆ 48 కోట్లను మద్యపాన నిషేధమును అమలు జరిపి చేతులారా పోగొట్టుకున్నారు. ఇతర వస్తువులపై 28 కోట్లు ఆంధ్రకురాగా 16 కోట్లు మాత్రమే తెలంగాణాకు వస్తాయి. అనగా తెలంగాణాకు మొత్తము సంవత్సరానికి 59 కోట్లు రాగా ఆంధ్రకు 23 కోట్లు మాత్రమే వస్తాయి. మీరు మాతో సరిసమానముగా పైకి రాకటానికి కారణము మా డబ్బే. మా డబ్బు ఎంత వాడుకున్నారో ఈ 12 సంవత్సరాలలో. మాకు రావలసిన పైకాన్ని మీరు మద్యము పైని నిషేధాన్ని తొలగించినా ఇంక ఏమిచేసినా తొందరలో తీర్చలేరు. తల్లక్రిందులుగా తపస్సు చేసినా ఇంకా 20 సంవత్సరాలలో తీర్చలేరు. ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఆ దేవుడికే ఎరుక. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత 12 సంవత్సరములలో రాజకీయ, పారిశ్రామిక, విద్యా రంగాలలో జరిగిన అభివృద్ధి ఏమిటి? ఇదివరకు తెలంగాణా ఎలా ఉన్నదో ఇప్పుడూ ఇంచుమించు తెలంగాణా అదే పరిస్థితులలో ఉన్నది. తినటం మరిగిన మీ ఆంధ్రులకు సంపాదించటము తెలిసిన మా తెలంగాణా ప్రజలకు పోలికా?

ఒక వేళ ఆంధ్రనే తెలంగాణాతో తెగతెంపులు చేసుకుందము అందాము, 23 కోట్లతో తెలంగాణా కంటె పెద్దదైన ఆంధ్రప్రాంతాన్ని నెట్టుకుంటున్నప్పుడు మా తెలంగాణా ప్రజలకు 59 కోట్లతో అతి సులభముగా వారి అవసరాలను తీర్చగలము.

మా ప్రజలందరూ కోరుకునేది తిండి, బట్ట, ఉద్యోగము. ఇది ప్రతి తెలంగాణా వాడికి లభ్యమైనప్పుడు అతడు చాలా అదృష్టవంతుడు. ఇప్పుడు ఏ ప్రభుత్వ ఆఫీసులో చూచినా ఆంధ్రులే ఎక్కువ శాతములో ఉన్నారు.

తెలంగాణా ప్రజలు వుండాల్సిన చోట మీరు వుంటూ, తెలంగాణా ప్రజలకు రావలసిన వుద్యోగాలు మీరు తీసుకుంటూ, వారిపైనే అధికారము చలాయించటము చాలా శోచనీయము. వారి సొమ్ము తింటూ వారిని చాలా హీనముగా చూడటము చాలా విచారకరమైన విషయము. ఇప్పటికైనా ఈ విషయాన్ని ఆంధ్రులు తెలుసుకుంటె చాలా బాగుంటుంది.

ఏ. నాగేంద్రకుమార్, (హైదరాబాదు).

* * *

18—7—69 సంచికలోని చంద్రయ్య, (రూర్కెలా) గారి వ్యాసం బాగానే ఉంది. కానీ ఒక ప్రాంతంలోని వ్యక్తి దేశంలోమరి యే ఇతర ప్రాంతంలోనైనా ఉద్యోగం చేసుకో వచ్చునని కోర్టు తీర్పు సంగతేమిటి?

పసుపులేటి రామారావు, (ఉండ్రాజవరం)

* * *

ఉత్తరాలు

16—5—69, 23—5—69 సంచికలో తెలంగాణాపై మీరు వ్రాస్తున్న వ్యాసములు చదివాను. మీ అభిప్రాయములతో నూటికి నూరుపాళ్ళు ఏకీభవిస్తున్నా!! తెలంగాణా కేదో అన్యాయం జరిగిందని ఆంధ్రులపై విరుచుకు పడితే లాభంలేదు! యావత్తు (తెలంగాణా) నైజాం రాష్ట్రములో రెవిన్యూ అంతా వెచ్చించి కట్టినది హైదరాబాదు! చేయవలసినదంతా నైజాం చేసెడు. ఆంధ్రులు అభివృద్ధి పరచారు కాని హాని చేయలేదు. తెలంగాణా నుంచి విడిపోతే ఆంధ్రులకేమీ నష్టం లేదు— ఆంధ్ర రెవిన్యూపై ఆధారపడిన తెలంగాణా ఆంధ్రులకు, ఆంధ్రప్రాంతం పైన ఖర్చు పెట్టారని (తెలంగాణా ధనం) తెలంగాణా నాయకులు అనడం హాస్యాస్పదం!

కోస్తా ఆంధ్రకు రాజకీయ నాయకులు అన్యాయం చేస్తూనే వచ్చారు ఆంధ్రప్రదేశ్ అవతరణ నుంచి! విశాఖలో తప్ప ఒక్క పరిశ్రమ లేదు. విశాఖ ఉక్కు ఉద్యమం స్వలాభానికి వాడుకున్నారు. కొందరు ఉద్యమం విచ్ఛిన్నానికి తోడ్పడ్డారు. ఏ పార్టీకి చెందిన నాయకులైనా మళ్ళా తెలంగాణా జనవరి 19 ఒప్పందంపై, ఆంధ్ర భవిష్యత్తు చూడక సంతకాలు చేశారు!! రాజ్యాంగ విరుద్ధమైన ఒప్పందంపై సంతకాలు చేశారు గుడ్డిగా! రాజకీయ నాయకులకు స్వార్థం ఉండవచ్చు! కాని శృతి మించకూడదు. మద్రాసు, ఎం. పి., యు. పి., మహారాష్ట్ర, ఒరిస్సా, బెంగాలు మొ॥ రాష్ట్రాలతో పోల్చిచూస్తే అసలు మనకు చెప్పుకో దగ్గ పరిశ్రమలేమైనా ఉన్నాయా? ఉత్తరాది వారు, దక్షిణాది పేరు చెప్తే మద్రాసువారు అను కుంటున్నారు!!

ఆంధ్ర విడిపోయినా సరే! లేకపోతే ప్రాంతీయ సంఘం తెలంగాణా ప్రాంతీయ సంఘంతో సమాన మయినది ఆంధ్రకు కావాలి! నిస్వార్థపరులయిన శాసనసభ్యులను, రాజకీయ నాయకులను ఏ పార్టీకి చెందిన వారినయినను ఆంధ్రులు ఎన్నుకోవాలి! ఆంధ్రలో విరివిగా పరిశ్రమలు స్థాపించాలి!

నా అభినందనలు. — ఒక పాఠకుడు.

* * *

శ్రీ. యాదగిరిగారు 'తెలుగు సమైక్యతా ద్రోహంలో తోడేళ్ళ గుంపు' వ్యాసం చదివాను. యదార్థాన్ని ఉన్నదున్నట్లుగా విపులీకరించిన వారి యుక్తికి నా ధన్యవాదాలు. తమ తల్లి సింహాన్ని ముక్కలుగా చీల్చుతున్న ఈ తోడేళ్లను తెలుగు సోదరు లంతా ఏకమై తరిమి కొట్టే తరుణం త్వరలోనే రాగలదు. యువహృదయాల్లో ఉన్మాదాన్ని (యిక్కడ జరిగే దాన్ని 'ఉద్యమం' అంటే నిజమైన ఉద్యమాన్ని కించ పరచటమే అవుతుంది.) త్వరలో విరమించి, ప్రతి తెలుగువాడు ఆత్మశోధన చేసుకోవలసిన సమయం ఆసన్నమయింది. నూటికి తొంభైమంది పసివాళ్ళ (12 సంవత్సరాల లోపువాళ్ళ) చేత విధ్వంసకాండ జరిపించటమే దేశానికేకాదు, నాయకులకుదేశానికీ క్షేమంకాదు.

శ్రీ చెన్నారెడ్డిగారు 'విశాలాంధ్రలో' కలపటానికి తెలంగాణావారు మొదటినుంచి వ్యతిరేకించే వారే! 'పెద్దమనుషుల ఒప్పందం పేరుతో నాయకులను లోబరుచుకొని ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పరిచారు' అంటూ తమ బాధను వెలిబుచ్చారు. పదవుల ఆశతో పడి నాయకులనేవారు నిజంగా ప్రజల్ని మోసగించి నట్లయితే మరి శ్రీ చెన్నారెడ్డిగారిలాంటి 'పెద్ద' లంతా ఈ పదమూడేళ్ళ మౌనం వహించటానికి కారణం....? మళ్ళీ ఆ నాయకులె కోర్టులచేత అవినీతిపరులని నిరూపించబడి, పదవులు పోగొట్టుకొని "ఆంధ్రులు మనందరికీ అన్యాయం చేస్తున్నారు!" అని చెప్పేదాకా శ్రీ చెన్నారెడ్డి గారిలా పెద్దలంతా నిద్రపోతున్నారా?....

ఇక శ్రీ రామచందర్ (తెకులపల్లి) యస్. వెంకట రంగారెడ్డి (కొల్లాపూర్) గార్లు పదేపదే శ్రీ 'రాశి' గారిని 'ఆంధ్రుడా?....అంధుడా?' అంటూ చిన్నబుచ్చటం ఏమీ బాగులేదు. నిజమైన అంధుడెవరో కనబడుతూనే వుందిగా!.... ఒక్కటే మాత్రం నిజం. చెమటోడ్చి భాగ్యనగరాన్ని 'బంగారు నగరం'గా తీర్చిదిద్దిన ఆంధ్రప్రాంతపు తెలుగువారికి తమ స్వంత రాజధాని నగరంలో రక్షణలేదు. ఏమైతే నేం తెలుగు వాళ్లంతా దేశంలో తలెత్తుకు తిరగ లేని స్థితికి దిగజార్చిందీ ఉద్యమం. ఈ పనికిరాని గొడవల్లో పీకలదాకా మునిగివున్న మనం, మనకు రావలసిన 5వ ఉక్కు ఫ్యాక్టరీ చేయిజారిపోతున్నా కిమ్మనటంలేదు. అదీ మన గొప్పతనం. మన గొప్ప తనానికి తెలుగుమాత నిజంగా గర్వపడుతోంది. మనవంటి నిష్ప్రయోజకమైన ప్రజలు మరెక్కడా వుండరు. అది మాత్రం ఖాయం.

మించిపోయిందిలేదు. కేరళీయుడైన మన ఎస్. జి. పీ.ల నాయకుడి నిజస్వరూపం బయటపడ్డ తర్వాత నయినా మన అన్నదమ్ములు కళ్ళు తెరచుకొని, ఈ తోడేళ్ల గుంపును పొలిమేరలదాకా తరిమి తెలుగు ప్రజల సమైక్యతను కాపాడగలరని మనవి.

శ్రీ అమాన్, శ్రీ లస్కరీ, శ్రీ భూపాల్, శ్రీసక్సేనా, శ్రీ జ్ఞానస్వామి, శ్రీ గోవిందసింగ్, శ్రీ రైస్, శ్రీ పద్మనాభన్, శ్రీ మల్లికార్జున్, శ్రీ మహేశ్వర్, శ్రీ బద్రీవిశాల్‌పిట్టీ, శ్రీమతి కుముదినాయక్ లాంటి తెలుగేతరుల చేతుల్లో తెలుగుతల్లి అవమానాల పాలవుతున్నది. ఈ సమయంలో తల్లిని రక్షించటం తనయులుగా మనందరి కనీసధర్మం. యికనైన తెలుగు ప్రజలు మేల్కొండి. "జై తెలుగు మాతా! జై విశాలాంధ్ర!! తెలుగువారి సమైక్యత వర్ధిల్లాలి!!!" అంటూ చేయెత్తి జై కొట్టండి.

"ఒక తెలుగువాడు" (హైదరాబాదు)

* * *

4—7—1969 మీ వారపత్రికలో "తెలుగు సంరక్షణ లేకపోతే రాజీ.." వ్యాసము చదివాను. నాకు ఇది వ్రాయాలని అనిపించింది, మీరు తప్పక ప్రచురిస్తారని నా నమ్మకము. మీ విలేఖరి శ్రీ రాశి గారు నిష్పక్షపాతముగా వ్రాస్తానంటారు, కాని ఆయన అన్నమాటను తెలంగాణాను గాలికి వదిలేసి, ఆంధ్రవాళ్ళనే సమర్థిస్తున్నా రనటానికి నేను జంకను. ఆంధ్రమంత్రులు డబ్బు విషయము లో అన్యాయము చేయలేదంటారు, ఆం కుటుంబాలు హింసాకాండకు గురి అవుత యుంటారు, కాని ఈ వీర ఉద్యమములో ఏడువం పై చిలుకు తెలంగాణా విద్యార్థులు, పోలీసులు ఆం కాల్పులకు గురి అయినారు కదా..! కనీసము సా నుభూతి అయిన తెలిపారా! చనిపోయిన వాళ్ళలో మంది అమాయక ప్రజలు కూడ ఉన్నారు. నెలలో పోలీసు తీసుకొని ఆంధ్ర అధికార ప్రజల ఇండ్లలో దూరి ఎవరు వచ్చిన ఆడ లేదా లేకుండా వృద్ధులు పైతము తమ లతో, కనికొట్టి అమానుషముగా కొట్టిం ఇది అన్యాయమని... ప్రజలు ఎవరితో విన్న కొనవలయును..! ఎవరు వినేవారు..! అంతా సామ్రాజ్యములా తయారైంది. బ్రిటిష్ కాలములో కూడా ప్రజలు ఇంత కటువుగ సింపబడలేదు. ఇది మా జన్మభూమి, దయ కొంచెము చోటిచ్చినచో మీరు మాకె ఎసరు దరా..! ఇక మేము మీ అన్యాయాలను సహించ మీరు మీ దేశానికి వెళ్ళండి.. లేకుంటే తప్పేము ఆస్తి విషయములో తగాదా వచ్చినప్పుడు స అన్నదమ్ములే విడిపోలేదా కదా..! ఇక దేశ సమ్మె దెప్పుడెరుగు..! ప్రజల ఇష్టాలను కాలదన్ని ముతో డెమాక్రసీ ఎక్కడిది?

జి. గురునాథ్ (దేవరకొ

* * *

ఆంధ్రావాళ్ళు తెలంగాణావాళ్ళకు అన్యాయ చేసినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజ తెలంగాణా (హైదరాబాద్)లో ఉండేది కాదు.

ఆంధ్రావాళ్ళు తెలంగాణావాళ్ళకు అన్యాయ చేసినట్లయితే, రాష్ట్ర మంత్రివర్గంలో సగ పైగా తెలంగాణా మంత్రులు ఉండేవారు కా

ఆంధ్రావాళ్ళు తెలంగాణావాళ్ళకు అన్యాయ చేసినట్లయితే రాష్ట్రంలోని భారీ పరిశ్రమ (హెవీ ఎలక్ట్రికల్స్, ఎచ్. ఎం. టి., హిందుస్థా ఏరోనాటిక్స్, సంథెటిక్ డ్రగ్స్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ మొదలైనవి) తెలంగాణా (హైదరా బాద్ జిల్లా)లో నిర్మింపబడేవి కావు.

ఆంధ్రావాళ్ళు తెలంగాణావాళ్ళకు అన్యాయ చేసినట్లయితే మొత్తం రాష్ట్రంలో పెద్దదై ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్ తెలంగాణా (కొత్తగూడె లో నిర్మింప బడేది కాదు.

ఆంధ్రావాళ్ళు తెలంగాణా వాళ్ళకు అన్యాయం చేసినట్లయితే తెలంగాణాలో ఎక్కడ చూసినా చక్కటి సిమెంట్ రోడ్లూ, తారురోడ్లు, ఆఫీసు భవనాలూ, స్కూలు భవనాలూ నిర్మింపబడేవి కావు.

ఆంధ్రావాళ్ళు తెలంగాణా వాళ్ళకు అన్యాయం చేసినట్లయితే ప్రపంచంలో పెద్దదైన నాగార్జునసాగర్ డాం తెలంగాణా (నల్గొండజిల్లా) లో నిర్మింపబడేది కాదు.

జ్ఞాని, (గ్యాలిపూడి.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.